మానవసేవా సమితి
మహేంద్ర హిల్స్
ప్రెసిడెంట్ జి.అవతార్ సింగ్ సెల్ : 9848538389
జనరల్ సెక్రటరీ డా.బి.బి. రెడ్డి ఎండీ.జనరల్ ఉస్మానియా సెల్ : 9989927278
ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కుటుంబ రావు సెల్ : 9440944565

సమాజ హితం - మా అభిమతం
www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. TEL TEL/2023/89778

AV NEWS
www.anudinavaartha.com
విలేకరులు కావలెను
# Plot No. 267, Beside Community Hall, Huda Sai Nagar Colony, Vanasthalipuram, Hyderabad. 500 070
Cell : 9000 238 999, 9154328769,9177777226
Email : avnewsts@gmail.com, avnewsap@gmail.com, www.anudinavaartha.com

రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 57 , పేజీలు : 12, వెల రూ. 5/- సోమవారం - 28 - ఏప్రిల్- 2025

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA

GK OVERSEAS EDUCATION
GK EDUCATION OVERSEAS
US UK CANADA AUSTRALIA & EUROPE
Gautham Reddy @ 9573418035 Kapil Reddy @ 90008 83379
Hyderabad - Kamareddy - Armoor
email ID : documents@gkoverseaseducation.in
- Simplify Your Study Abroad Journey With GK Group Overseas Education
- Expert Guidance for Study Abroad Choices
- Personalized Course and University Selection Assistance
- Smooth Application and Admission Process
- Hassle-Free Visa Application and Pre-Departure Assistance

## తెలంగాణకు నెంబర్ వన్

# విలన్ కాంగ్రెస్




- కాంగ్రెస్ సర్కార్‌కు కేసీఆర్ వార్నింగ్
- డ్యాన్స్‌లు చేసి హామీలు ఇచ్చారు..
- ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు..
- ఇక నుంచి నేను కూడా ఊరుకోను..
- ఆపరేషన్ కగార్ వెంటనే ఆపేయాలి..

వరంగల్: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిల్ అయ్యిందని.. ఏడాదిన్నర పాలనలో ఏం చేశారంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నిలదీశారు. సంచులు నింపుడు.. మోయడంలోనే కాంగ్రెస్ పాస్ అయ్యిందంటూ మండిపడ్డారు. వరంగల్ శివారులోని ఎల్కతుర్తిలో 'రజతోత్సవ సభ'పేరిట నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఒక్కడిగా బయల్దేరి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టానని.. 25 ఏళ్లనాడు గులాబీ జెండా ఎగరేశాం.. ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం.. అందరూ అశ్చరపోయేలా పదేళ్లపాటు తెలంగాణను పాలించామని కేసీఆర్ అన్నారు.

తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే

"తెలంగాణ ఉద్యమం నుంచి వెనక్కిపోతే నన్ను రాళ్లతో కొట్టి చంపమని చెప్పా. ఆనాడు పదవుల కోసం టీడీపీ, కాంగ్రెస్ వాళ్లు.. పెదవులు మూశారు. బీఆర్ఎస్ నేతలు పదవులను త్యాగం చేశారు. ఆనాడైనా ఈనాడైనా తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే. ప్రజలు ప్రాణం పోసి ఊపిరి ఊదితే అద్భుతమైన ఉద్యమాన్ని నిర్మించాం. బలవంతంగా ఆనాడు తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేసింది కాంగ్రెస్సే. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్నాం. నేను ఆమరణ దీక్షకు దిగితే కాంగ్రెస్ దిగవచ్చి తెలంగాణపై ప్రకటన చేసింది" అని కేసీఆర్ గుర్తు చేశారు. మిగతా.. 2లో

## సింధూ ఒప్పందం నిలిపివేత సాధ్యమే..

### ఆర్టికల్ 62 ఏం చెబుతుంది..?

- ఐసీజే తలుపు తట్టినా పాక్‌కు షాక్ తప్పదా..!
- సింధూ జలాల ఒప్పందంలో సస్పెన్షన్ కు సంబంధించి స్పష్టమైన నిబంధనలు ఏమీ లేవు
- ఆర్టికల్ 12 ప్రకారం.. ఒప్పందానికి సవరణలు, ఇరుదేశాల ఆమోదంతో పూర్తిగా రద్దు మాత్రమే సాధ్యం
- సింధూ బేసిన్‌కు సంబంధించి భారత్, పాక్ నడుమ పలు అంతర్జాతీయ వేదికలపై న్యాయపోరాటం సాగుతోంది



ఢిల్లీ: జమ్మూకశ్మీర్ పహల్గాం ప్రాంతంలో ఉగ్రదాడిలో 26 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనను భారత ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. మిగతా.. 2లో

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో

## తమిళనాడు నేత రాధాకృష్ణన్ భేటీ

### ..'కరుంగాలి కంబు' బహుకరణ

**పవన్ కల్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తమిళనాడు నేత రాధాకృష్ణన్**

**పర్యావరణ పరిరక్షణ పోరాటాలను పవన్‌తో పంచుకున్న రాధాకృష్ణన్**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రచయిత, పర్యావరణ పోరాట నేత కె.ఎస్. రాధాకృష్ణన్ శనివారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్తమాన తమిళనాడు రాజకీయాలు, భాషా సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలపై చర్చించారు. పర్యావరణ పరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై మిగతా.. 2లో







## భారత్, హిందువులపై మరోసారి విషం చిమ్మిన పాక్ ఆర్మీ చీఫ్

- దాయాది దేశంపై చర్యలకు ఉపక్రమించిన భారత్
- భారత్‌పై విషం చిమ్ముతున్న పాక్ నేతలు
- మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన పాక్ ఆర్మీ చీఫ్ అసిం మునీర్



## బీఆర్ఎస్ ఏకైక ఎజెండా తెలంగాణే.. 25 ఏళ్ల ప్రస్థానంలో ఇదే మా నిబద్ధత: కేటీఆర్

- పార్టీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణ
- అమరవీరులు, ఉద్యమ నేతలకు నివాళులు
- ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని వెల్లడి

# విశాఖపట్నం ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది

- రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో విశాఖపట్నంలో గణనీయమైన మార్పులు
- రాష్ట్రం స్వర్ణాంధ్ర 2047 విజన్ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది
- నగరం ఇప్పటికే ఆర్థిక రాజధానిగా, జ్ఞాన కేంద్రంగా రూపాంతరం చెందింది
- "విశాఖపట్నం ఒక ముఖ్యమైన నగరం. దీనికి ముందు ముందు ఉజ్వల భవిష్యత్తు ఉంది"



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక తలసరి ఆదాయం కలిగిన నగరంగా గుర్తింపు పొందిన విశాఖపట్నం, రాష్ట్రం స్వర్ణాంధ్ర 2047 విజన్ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంచనా వేశారు. ఆంధ్రా మెడికల్ కాలేజీ శతాబ్ది భవనాన్ని ప్రారంభిస్తూ, వైజాగ్ నగరానికి తన వద్ద ఉన్న ప్రతిష్ఠాత్మక అభివృద్ధి ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. నగరం ఇప్పటికే ఆర్థిక రాజధానిగా, జ్ఞాన కేంద్రంగా రూపాంతరం చెందిందని ఆయన హైలెట్ చేశారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో.. భోగాపురం విమానాశ్రయం దాదాపుగా పూర్తవుతుండటం, మెట్రో రైలు ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కావడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను హైలైట్ చేశారు. ఇవి షెడ్యూల్ ప్రకారం మిగతా.. 2లో

## ఆ వరుసలో టీడీపీ, బీఆర్ఎస్ ముందుంటాయి

### రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీలు ఎన్నో పుట్టాయి..

### కానీ.. కాలగర్భంలో కలిసిపోయాయి..

**ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను బలోపేతం చేసిన సభలు**

అమరావతి/హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు వారి ఆత్మగౌరవం నినాదంతో ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే.. టీడీపీ ప్రభంజనం సృష్టించింది. తెలంగాణ ఆత్మగౌరవం , ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షతో పార్టీని స్థాపించి చరిత్ర సృష్టించింది బీఆర్ఎస్. గులాబీ పార్టీదీ తిరుగులేని చరిత్రే. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో ఈ రెండు పార్టీలూ సుదీర్ఘకాలం మనుగడలో ఉన్నాయి. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని నమ్మే కేసీఆర్.. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో



ప్రాంతీయ పార్టీలు ఎన్నో పుట్టాయి. కానీ.. కాలగర్భంలో కలిసిపోయాయి. సుదీర్ఘకాలంపాటు ఒక ప్రాంతీయ పార్టీ జయాపజయాల్ని తట్టుకుని నిలబడింది అంటే.. ఆ వరుసలో టీడీపీ, బీఆర్ఎస్ ముందుంటాయి. తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో 1982 మార్చి 29న టీడీపీని మిగతా.. 2లో

## భారతీయుడి రక్తం మరిగిపోతుంది..

### వారికి ఊహించని శిక్ష ఖాయం

- కశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఉగ్రవాద సూత్రదారులు దాడులు
- 'కశ్మీర్‌ను నాశనం చేసేందుకే ఉగ్రవాదుల దాడి
- ప్రపంచం మొత్తం 140 కోట్ల భారతీయులతో కలిసి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మా పోరాటానికి మద్దతుగా ఉంది




ఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లో పహల్గాం దాడి ఘటన తర్వాత ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ దాడి సూత్రధారులకు కఠినమైన.. వారు ఊహించని శిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే, మిగతా.. 2లో

## నిజాయితీ, నైపుణ్యం, నిబద్ధత ఇవే మన విజయం




అవినీతి రహిత రాజకీయాలే మా బలం

గతంలో పలువురు నేతలు ప్రజలను అబద్ధాలతో మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకున్నారు

అలాంటి మోసాలను తట్టుకోము. ప్రజల నమ్మకాన్ని ద్రోహించబోము'

SANGHI SMART CITY
TS RERA
RERA: P02400007647
AMBHUJA BY MAYTRI
Prestige Villas
200 – 800 sqyds Luxurious Villas
90,000 sqft Clubhouse
55+ Acres Gated Community

ambhuja BY MAYTRI CONSTRUCTIONS
96666 85222
ambhuja@maytrigroup.in

# తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్



డైరీల్లో రాసుకోండి.. జరిగేది ఇదే..!



డ్యాన్సులు చేసి హామీలు ఇచ్చారు..

"పదేళ్ల పాలనలో తెలంగాణను అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపాం. తెలంగాణ అంటే ఒక్కప్పుడు వెనకబడిన ప్రాంతం. మన పాలనలో రూ.90 వేలు ఉన్న తలసరి ఆదాయం మూడున్నర లక్షలకు పెంచుకున్నాం. మూడేళ్లలో కాళేశ్వరం కట్టుకున్నాం. పడావు భూములను పంటపొలాలుగా మార్చుకున్నాం. పంజాబ్‌ను తలదన్నే పంటలను పండించుకున్నాం. రైతాంగాన్ని కడుపులో పెట్టి చూసుకున్నాం. గోల్‌మాల్ చేయడంలో అబద్ధాలను చెప్పడంలో కాంగ్రెస్‌ను మించినవారు లేరు. మాట్లాడితే కేసీఆర్‌పై నిందులు వేస్తున్నారు. ఇక్కడ ఉన్నవాళ్లు చాలరని.. ఢిల్లీ నుంచి గాంధీలు వచ్చి డ్యాన్సులు చేసి హామీలు ఇచ్చారు" అంటూ కేసీఆర్ మండిపడ్డారు.

ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు..

"కల్యాణ లక్ష్మికి కేసీఆర్ లక్ష రూపాయలే ఇస్తున్నారు.. మేము వస్తే తులం బంగారం కూడా ఇస్తామన్నారు. పెన్షన్లు పెంచుతామన్నారు.. స్కూటీలు కొనిస్తామన్నారు.. జాబ్ కార్డులు ఇస్తామన్నారు.. ఇచ్చారా?. ఇప్పుడు ఆర్థిక మంత్రిగా ఉన్న ఆయన.. ఎన్ని హామీలైనా అమలు చేసి చూపిస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న దేవుళ్ల అందరిపైనా ఒట్లు వేశారు. మహిళలే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వద్దని అంటున్నారు. ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుట్టడం లేదని.. ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు.. పరిపాలన చేయడం రాక రాష్ట్రాన్ని ఆగమాగం చేశారు. తెలంగాణను నంబర్‌వన్ స్థానంలో నిలబెడితే.. ఇప్పుడు 14వ స్థానానికి తీసుకెళ్లిపోయారు. హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూలగొడుతున్నారు" అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేవారు.

ఇక నుంచి నేను కూడా ఊరుకోను..

యూనివర్శిటీ భూములను ఎవరైనా అమ్ముతారా?. కేసీఆర్ కిట్స్‌ను ఎందుకు బంద్ చేశారు? ఎవరైనా వాటిని ఆపుతారా?. ఇవాళ హైదరాబాద్ యూనివర్శిటీ రేపు ఉస్మానియా యూనివర్శిటీ అమ్మేస్తారు. వైఎస్సార్ తెచ్చిన ఆరోగ్యశ్రీని కొనసాగించాలని చెప్పాను. ఆరోగ్యశ్రీ పథకం మంచిది.. కొనసాగించాలని నేను సీఎం అయ్యాక చెప్పాను. ఇప్పుడున్న సీఎం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఇక నుంచి నేను కూడా ఊరుకోను. ఎక్కడ ఎవరు బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టినా న్యాయస్థానాల్లో పోరాడదాం. కమీషన్లు అడుతున్నారని కాంట్రాక్టర్లు అంటున్నారు. ఈ సోది కబుర్లు వినడానికి నేను అసెంబ్లీకి రావాలా?" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

ఆపరేషన్ కగార్ వెంటనే ఆపేయాలి..

ఆపరేషన్ కగార్ వెంటనే ఆపేయాలి. మావోయిస్టులతో చర్చలు జరపాలి. మావోయిస్టులను ఏరిపారేస్తామనడం సరికాదు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదు. బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా ఉండాలి. తెలంగాణను మళ్లీ అద్భుతంగా చేసుకుందాం. ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన మాకు లేదు. కాంగ్రెస్ సంగతేంటో ప్రజలే తేలుస్తారు. పోలీసులు ఎందుకు అత్యుత్సాహం చేస్తున్నారు. పోలీసులు డైరీల్లో రాసుకోండి. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. బీఆర్ఎస్ రాకుండా ఎవరు కూడా ఆపలేరు. పోలీసులకు రాజకీయాలు ఎందుకు?. మీ డ్యూటీ మీరు చేయండి" అంటూ కేసీఆర్ హెచ్చరించారు.

# ఆ వరుసలో టీడీపీ, బీఆర్ఎస్ ముందుంటాయి

మొదటి పేజి తరువాయి



తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో 1982 మార్చి 29న టీడీపీని స్థాపించారు.ఎన్టీఆర్. 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టిస్తూ సక్సెస్ అయ్యారు. ఇప్పుడు 43 ఏళ్లు పూర్తి చేసుకున్న టీడీపీ.. ప్రస్తుతం ఏపీలో అధికారపార్టీగా ముందుకు సాగుతోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో పురుడుపోసుకున్న బీఆర్ఎస్ ఇప్పుడు పాతికేళ్ల ప్రస్థానంలో అడుగు పెట్టింది. రెండు సార్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ది కొత్త రాష్ట్రంలో సరికొత్త రికార్డే. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా ఉన్నా.. మళ్లీ అధికారం తమదేనన్న ధీమాతో ఉంది బీఆర్ఎస్. నీళ్లు, నిధులు, నియామకాలకోసం తెలంగాణ పోరాటం సాగితే.. ఆ ఉద్యమంలో కేసీఆర్ తనకంటూ ప్రత్యేక పేజీల్ని కేటాయించుకోగలిగారు. బీఆర్ఎస్‌కు ముందు కూడా ఎన్నో పార్టీలు పుట్టాయి. ఉద్యమించాయి. కానీ.. కేసీఆర్ అనుసరించిన పంథా, రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలు, అన్నీ తెలంగాణ చరిత్రలో నిలిచిపోతాయి. విద్యుత్ సంస్కరణల పేరుతో నాడు టీడీపీ తీసుకొచ్చిన సంస్కరణలు తెలంగాణ పోరాటానికి బీజం వేశాయి.

ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను బలోపేతం చేసిన సభలు

ఈ నేపథ్యంలోనే 1997 మార్చిలో భువనగిరి సభ, 1997 ఆగస్టులో సూర్యాపేట మహాసభ, 1997 డిసెంబరులో వరంగల్ సభ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను బలోపేతం చేశాయి. అదే సమయంలో టీడీపీలోనే ఉన్న కేసీఆర్.. పార్టీ నుంచి బయటకొచ్చి తెలంగాణ ఉద్యమ నాయకుడిగా అవతరించారు. దీంతో తెలంగాణలో అప్పటివరకు ఉన్న ఓ పొలిటికల్ వ్యాక్యూమ్‌ను కేసీఆర్ ఫిల్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ కోదండరాం, పలువురు మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇలా అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీరోల్ పోషిస్తూ సక్సెస్ అయ్యారు. గ్రామ, మండల, జిల్లాల స్థాయిలో బీఆర్ఎస్ జెండా ఎగిరిందండే.. దానికి కేసీఆర్ అనుసరించిన వ్యూహాలే కారణం. కాంగ్రెస్‌తో ఓసారి, టీడీపీతో మరోసారి పొత్తులు పెట్టుకున్నా.. బీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ సమాజం మద్దతు పలికింది. 2009 కేసీఆర్ నిరాహార దీక్షతో ఉద్యమ స్వరూపం మారిపోయింది.

చివరికి ఇలా..

విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, సకల జనులను .. కలిసొచ్చే రాజకీయ పార్టీలను లీడ్ చేస్తూ ఉద్యమానికి ఊపిరులూది ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలు సాకారం చేయడంలో బీఆర్ఎస్ కీలక పాత్రే పోషించింది. అధికారంలో ఉన్నప్పుడు వినూత్న సంస్కరణలు, కొత్త స్కీమ్‌లతో పదేళ్లు సీఎంగా కేసీఆర్ వేసిన అడుగులు ఆ పార్టీ తెలంగాణలో బలోపేతం కావడానికి కారణమయ్యాయి. 2023 ఎన్నికల్లో ప్రతిపక్షానికి పరిమితమైంది. కారు సింబల్ పై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమయ్యారన్న విమర్శలు పెరిగాయి. ఇది బీఆర్ఎస్ నేతల డైలమాకు ప్రధాన కారణం. అయినా.. అధికార పక్షాన్ని నిలదీయడంలో, ప్రజల పక్షాన పోరాడటంలో బీఆర్ఎస్ తనకంటూ ప్రత్యేక పంథానే అవలంబిస్తోంది. పాతికేళ్ల ఈ గులాబీ మరోసారి గుబాళిస్తుందని ఆ పార్టీ శ్రేణులు మాత్రం చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ముందు ముందు కేసీఆర్ వ్యూహాలు మరింత పదునుతేలుతాయంటున్నారు. చూడాలి విపక్ష నేతగా కేసీఆర్ ఎలాంటి పాత్ర పోషిస్తూ బీఆర్ఎస్‌ను ముందుకు తీసుకెళ్తారో..

# నిజాయితీ, నైపుణ్యం, నిబద్ధత ఇవే మన విజయం

తమిళనాడు: తమిళనాడులో వెట్రి కళగం పార్టీ నిర్వహించిన బూత్ స్థాయి సమావేశం ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత, ప్రముఖ నటుడు దళపతి విజయ్ ప్రసంగిస్తూ, అవినీతి రహిత రాజకీయాలే తమ బలం అని గర్వంగా ప్రకటించారు. గతంలో పలువురు నేతలు ప్రజలను అబద్ధాలతో మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకున్నారని విజయ్ విమర్శించారు. 'ఇకపై అలాంటి మోసాలను తట్టుకోము. ప్రజల నమ్మకాన్ని ద్రోహించబోము' అని ఆయన ధైర్యంగా వెల్లడించారు.

క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి

విజయ్ స్పష్టం చేసిన మరో కీలక అంశం ఎలక్షన్ ఫీల్డ్ వర్క్ ప్రాముఖ్యత. 'ప్రజల నమ్మకాన్ని గెలవాలంటే మాటలు చాలవు, మనం నడచుకునే తీరే మాకు బలంగా ఉండాలి' అని విజయ్ చెప్పారు. ప్రజలతో ప్రత్యక్షంగా కలసి వారి సమస్యలను తెలుసుకొని, వాటికి పరిష్కార మార్గాలు చూపడమే నిజమైన నాయకత్వం అని వివరించారు. అవినీతి లేని నిస్సహాయ రాజకీయాలు తమ లక్ష్యమని, ప్రజల అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

నిజాయితీ, నైపుణ్యం, నిబద్ధత ఇవే మన విజయం

ప్రజల మనసుల్లో విశ్వాసం పొందేందుకు ఒక పార్టీ దగ్గర అవసరమైన మూడు ముఖ్యమైన అంశాలు – నిజాయితీ, నైపుణ్యం, నిబద్ధత అని విజయ్ స్పష్టం చేశారు. 'ఈ మూడు గుణాల వల్లే మన విజయాన్ని ఏదీ ఆపలేను. మన దారిలో ఎలాంటి అడ్డంకులు వచ్చినా అధిగమించగలం' అని ఆయన ధీమాగా పేర్కొన్నారు. ఈ మాటలు కార్యకర్తల మధ్య కొత్త ఉత్సాహాన్ని నింపాయి. చివరగా విజయ్, ప్రజల కోసం అవినీతి రహిత, పారదర్శక పాలన అందించాలన్న సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

## ముందస్తు షరతులు లేకుండా ఉక్రెయిన్ తో చర్చలకు సిద్ధమన్న రష్యా అధ్యక్షుడు పుతిన్

ఢిల్లీ: ఉక్రెయిన్‌తో ముందస్తు షరతులు లేకుండా చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కఫ్‌తో ఈ విషయాన్ని తెలిపినట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌తో చర్చలకు సంబంధించిన విషయాన్ని పుతిన్ అనేకమార్లు స్పష్టం చేశారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్ర పెస్కోవ్ తెలిపారు. యుద్ధం ముగించేందుకు చర్చల కోసం ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడటంపై డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఉక్రెయిన్‌లోని నివాస ప్రాంతాలపై రష్యా సైన్యం దాడులు చేస్తుండటం చూస్తుంటే పుతిన్ యుద్ధం ఆపడానికి సిద్ధంగా లేరని అనిపిస్తోందన్నారు. అనేకమంది ప్రజలు చనిపోతున్నారని, మాస్కోపై మరిన్ని ఆంక్షలపై ఆలోచించక తప్పదని అన్నారు. రోమ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో భేటీ తర్వాత సొంత సోషల్ మీడియా వేదికపై ట్రంప్ ఈ విధంగా స్పందించారు.భీకర దాడులను ఆపాలని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం చేసుకోవాలని పుతిన్‌కు ట్రంప్ సూచించిన నేపథ్యంలో కొద్దిగంటల్లోనే మాస్కో నుంచి సానుకూల స్పందన రావడం విశేషం.

## భారత్, హిందువులపై మరోసారి విషం చిమ్మిన పాక్ ఆర్మీ చీఫ్

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ దాయాది దేశంపై చర్యలకు ఉపక్రమించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పాక్ నేతలు భారత్‌పై విషం చిమ్ముతూనే ఉన్నారు. తాజాగా పాక్ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ భారత్‌పై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. రెండు దేశాల మధ్య సిద్ధాంత ప్రస్తావనను తీసుకువస్తూ.. అన్ని అంశాల్లో హిందూ, ముస్లింలు వేర్వేరని వ్యాఖ్యానించారు. మతం, ఆచారాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షల్లో హిందూ, ముస్లింలు వేర్వేరని పేర్కొన్న అసిం మునీర్.. వాటి ఆధారంగానే రెండు దేశాలు ఉండాలనే భావన ఏర్పడిందన్నారు. పాకిస్థాన్ ఏర్పాటుకు పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేశారని, వాటిని ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసునని ఆయన అన్నారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీ పాసింగ్ ఔట్ పరేడ్‌లో అసిం మునీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు ప్రవాస పాకిస్థానీల తొలి సదస్సులో కూడా మునీర్ ఇదే తరహాలో వ్యాఖ్యలు చేశారు. మనది ఒక దేశం కాదని, రెండు దేశాలు అని అన్నారు. కశ్మీర్ తమ జీవనాడి లాంటిదని ఆయన వ్యాఖ్యానించారు. ఇలా ఆయన వ్యాఖ్యానించిన కొన్ని రోజుల్లోనే పహల్గామ్‌లో ఉగ్రదాడి జరగడం గమనార్హం.

# కర్రెగుట్టల్లో భారీ సొరంగం.. జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

చర్ల: ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టారు. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు సమాచారం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించారు. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రుద్రారం వరకు 90 కి.మీ. పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా విస్తృత ప్రచారం సాగినప్పటికీ అధికారులు నిర్ధరించలేదు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో తమిళనాడు నేత రాధాకృష్ణన్ భేటీ

మొదటి పేజి తరువాయి



రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై కేరళ ప్రభుత్వంతో సాగిన న్యాయ పోరాటంలో తన పాత్రను రాధాకృష్ణన్ పవన్‌కు తెలియజేశారు. పశ్చిమ కనుమలలో పర్యావరణ పరిరక్షణకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో చేసిన పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాజకీయంగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత కరుణానిధి, నెడుమారన్, ఈవీకే సంపత్ లాంటి నాయకులతో ఉన్న అనుబంధాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌ను సత్కరించి 'కరుంగాలి కంబు'ను రాధాకృష్ణన్ బహుకరించారు. కరుంగాలి కంబుకి ఇరువైపులా పవిత్రమైన పంచలోహాలతో కూడిన క్యాప్స్ ఉంటాయని ఆయన తెలిపారు. కాగా, ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# విశాఖపట్నం ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది

మొదటి పేజి తరువాయి



కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను హైలైట్ చేశారు. ఇవి షెడ్యూల్ ప్రకారం పూర్తవుతాయని ఆయన హామీ ఇచ్చారు. గూగుల్, టాటా వంటి ప్రపంచ దిగ్గజాలతో సాంకేతిక పురోగతులు, వ్యూహాత్మక సహకారాల ద్వారా రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో విశాఖపట్నంలో గణనీయమైన మార్పులను ఆయన అంచనా వేశారు. కింగ్ జార్జ్ హాస్పిటల్ (కెజిహెచ్) ను ఎయిమ్స్ ప్రమాణాలకు పెంచాలని, రూ.60 కోట్ల పెట్టుబడితో లెవల్–2 క్యాన్సర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అనకాపల్లిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) ప్రారంభించబడుతుందని తెలిపారు. "విశాఖపట్నం ఒక ముఖ్యమైన నగరం. దీనికి ముందు ముందు ఉజ్వల భవిష్యత్తు ఉంది" అని ఆయన ప్రకటించారు, ప్రశాంతతకు ప్రసిద్ధి చెందిన ఈ నగరంలో ప్రతి ఒక్కరూ నివసించాలని కోరుకుంటారని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం, ఎన్టీఆర్ వంటి వ్యక్తుల దార్శనిక నాయకత్వం నుండి ప్రేరణ పొంది, పి–4 విధానం, స్వర్ణాంధ్ర 2047 వేదిక ద్వారా రాష్ట్ర పురోగతికి తన నిబద్ధతను సీఎం పునరుద్ఘాటించారు. కొత్తగా నిర్మించిన సెంటీనరీ భవన సముదాయాన్ని చంద్రబాబు నాయుడు పరిశీలించారు. భారతదేశంలోని పురాతన సంస్థలలో ఒకటైన ఆంధ్రా మెడికల్ కాలేజీకి అత్యాధునిక సౌకర్యాన్ని సృష్టించడంలో దాతలు, పూర్వ విద్యార్థుల సమిష్టి కృషిని ఆయన ప్రశంసించారు.

# దక్షిణాదిలో కూడా బీజేపీ జెండా ఎగరేస్తాం!

హైదరాబాద్: దక్షిణాది ప్రజలకు మేలు చేస్తాం అని, ప్రజల హృదయాలలో చోటు సంపాదించి ఇక్కడ కూడా జెండా ఎగరేస్తాం అని కేంద్రమంత్రి కమ్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో అధికారంలోకి వస్తామన్నారు. దక్షిణ భారతదేశానికి ప్రధాని మోడీ నేతృత్వంలో ఎలాంటి అన్యాయం జరగదన్నారు. ప్రధాని మోడీ పేద కుటుంబం నుంచి వచ్చారని.. పేద ప్రజల గుండె చప్పుడు ఆయనకు తెలుస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మన్ కీ బాత్ పూర్తయిన అనంతరం మేధావుల సదస్సు ప్రారభమైంది. ఈ సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. మేధావుల సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'రాజ్యాగ రూపశిల్పిగా ఉన్నా సంతోషం లేదని డా.బీఆర్ అంబేద్కర్ అన్నారు. దేశం కులం, మతం పేరిట విడిపోవాలని అంబేద్కర్ కోరుకోలేదు. ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ప్రయత్నించారు. 2014లో నరేంద్ర మోడీ ప్రధాని అయినపుడు పార్లమెంటు గడపకు శిరసు వంచి నమస్కరించారు, అంబేద్కర్‌ను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే బీజేపీ ప్రభుత్వం పాలన చేస్తోంది. ముంబైలో అతిపెద్ద విగ్రహం బీజేపీ నిర్మించబోతోంది. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం పెట్టారు మోడీ. బ్రతికున్న వాళ్ళందరికీ భారతరత్న ఇచ్చింది కాంగ్రెస్. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం మాత్రమే' అని అన్నారు. 'భారతదేశం అనగానే మోడీ కంట్రీ అని అన్ని దేశాలూ అంటున్నాయి. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో అధికారంలోకి వస్తాం. దక్షిణ భారతదేశానికి మోడీ నేతృత్వంలో ఎలాంటి అన్యాయం జరగదు. దక్షిణాది ప్రజలకు మేలు చేస్తాం.. ప్రజల హృదయాలలో చోటు సంపాదించి ఇక్కడ కూడా జెండా ఎగరేస్తాం. అంబేద్కర్ స్మారక కేంద్రం ఏర్పాటు చేసింది బీజేపీ. 12 కోట్ల టాయిలెట్లు పేద ప్రజల కోసం నిర్మాణం చేశారు మోడీ. ఆయుష్మాన్ భారత్ పేరిట ఒక రక్షణ కల్పించారు మోడీ. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే రిలయన్స్, అదానీ, టాటా వచ్చారు. ఆ ముగ్గురి చేతిలో దేశ సంపద ఉందంటాడు రాహుల్ గాంధీ. 75 సంవత్సరాలు దాటిన పెద్దలకు ఉచితంగా ఆయుష్మాన్ భారత్ ఇచ్చారు మోడీ. పేద ప్రజల గుండె చప్పుడు నరేంద్ర మోడీకి తెలుస్తుంది. మోడీ పేద కుటుంబం నుంచీ వచ్చారు.. ఆయన తాతా, నానమ్మ రాజకీయ నాయకులు కాదు. మోడీ గుజరాత్ సీఎం అయ్యాక అభివృద్ధి గురించి మిగతా సీఎంలు తెలుసుకున్నారు. మొదటిసారి మోడీ ప్రధాని అయ్యాక రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీ వచ్చింది. కాంగ్రెస్, కమ్యూనిస్టులు బీజేపీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. భారతదేశాన్ని విశ్వగురుగా తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు మోడీ' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## బీఆర్ఎస్ ఏకైక ఎజెండా తెలంగాణే.. 25 ఏళ్ల ప్రస్థానంలో ఇదే మా నిబద్ధత: కేటీఆర్

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్రమేనని, పార్టీ 25 ఏళ్ల ప్రస్థానంలో ఇదే నిబద్ధతతో పనిచేసిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సభకు బయలుదేరే ముందు కేటీఆర్ హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "25 ఏళ్ల క్రితం పార్టీ ప్రస్థానం మొదలైనప్పుడు తెలంగాణ సాధనే ఏకైక ఎజెండాగా పెట్టుకున్నాం. నేటికీ మా ఎజెండా తెలంగాణే. రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేసింది" అని తెలిపారు. అంతకుముందు కేటీఆర్, ఇతర పార్టీ నాయకులు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి, పార్టీ ప్రస్థానానికి స్ఫూర్తి ప్రదాతలని కేటీఆర్ కొనియాడారు. వారి స్ఫూర్తితో పాటు కేసీఆర్ నాయకత్వంలో పార్టీ 25 ఏళ్ల ప్రస్థానంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన కేటీఆర్, ఇదే ప్రాంతంలోని జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పురుడు పోసుకుందని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని పునరుద్ధరించేందుకు కేసీఆర్ 2001లో టీఆర్ఎస్‌ను స్థాపించగా, 2022లో పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన సంగతి తెలిసిందే. కేవలం ఒక వ్యక్తితో ప్రారంభమైన పార్టీ ప్రస్థానం, లక్షలాది మంది ప్రజల మద్దతుతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుందని కేటీఆర్ అన్నారు. అమరవీరుల ఆశీస్సులు, పెద్దల దీవెనలతో బీఆర్ఎస్ మరో 25 ఏళ్లు తెలంగాణ సమాజానికి సేవ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ పార్టీగా పుట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, అధికార పార్టీగా ఉజ్వల తెలంగాణను ఆవిష్కరించామని, ఇప్పుడు ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. తెలంగాణ సమాజం అప్పగించిన ప్రతి బాధ్యతను పవిత్ర కర్తవ్యంగా భావించి, నిబద్ధతతో నెరవేర్చామని తెలిపారు. ఇన్నేళ్లుగా కేసీఆర్ నాయకత్వంలో పార్టీతో పాటు నడిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ జెండాను ఎప్పుడూ ఎత్తులో ఉంచుతామని ప్రతిన పూనారు.

# భారతీయుడి రక్తం మరిగిపోతుంది..

మొదటి పేజి తరువాయి

వారు ఊహించని శిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే, కశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఉగ్రవాద సూత్రదారులు దాడులు చేశారని మోదీ ఆరోపించారు. ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో మాట్లాడుతూ..'కశ్మీర్‌ను నాశనం చేసేందుకే ఉగ్రవాదుల దాడి జరిగింది. కశ్మీర్‌లో అభివృద్ధి వేగం పెరిగింది, టూరిస్టులు సంఖ్య పెరిగి ఆదాయం వృద్ధి చెందింది. దీన్ని ఓర్వలేక దాడులు చేస్తున్నారు. ఈ దాడి ఘటన తర్వాత ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది. ప్రపంచం భారతదేశం పక్షాన నిలుస్తోంది. ప్రపంచం మొత్తం 140 కోట్ల భారతీయులతో కలిసి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మా పోరాటానికి మద్దతుగా ఉంది. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నాను. ఈ దాడి సూత్రధారులకు కఠినమైన, వారు ఊహించని శిక్ష పడుతుంది. భారత్‌లోని ప్రజల ఆగ్రహం ప్రపంచం మొత్తంలో ప్రతిఫలిస్తోంది. ప్రపంచ నాయకులు ఫోన్ చేసి, లేఖలు రాసి, సందేశాలు పంపి తమ సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని గట్టిగా ఖండించారు. మనం సంకల్పాన్ని బలపర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మన సంకల్పాన్ని బలోపేతం చేయాలి. దేశం ఇప్పుడు ఏకతాటిపై మాట్లాడుతోంది. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఏకతా శక్తి అవసరం. ఉగ్రవాదానికి ప్రోత్సాహం ఇస్తున్న శక్తులు కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనుకుంటున్నాయి. దేశం ఐకమత్యమే మన విజయానికి ఆధారం. పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల మూర?త్వాన్ని, నిస్సహాయతను చూపిస్తుంది. 22 ఏప్రిల్ పహల్గాం ఉగ్రదాడి ప్రతీ భారతీయుడి మనసును కలచివేసింది. ప్రతీ రాష్ట్రం, ప్రతీ భాషకు చెందిన వారు బాధిత కుటుంబాల కష్టాన్ని తలచుకుంటున్నారు. ప్రతీ భారతీయుడి గుండె ఉగ్ర దాడి దృశ్యాలను చూసి రగులుతోంది అంటూ చెప్పుకొచ్చారు.

# సింధూ ఒప్పందం నిలిపివేత సాధ్యమే..

మొదటి పేజి తరువాయి



ఈ ఘటనను భారత ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని భావించిన ప్రభుత్వం.. ఆ దేశానికి బుద్ధిచెప్పేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో సింధూ ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేసింది. దీంతో పాకిస్థాన్ కు బిగ్ షాక్ తగిలినట్లయింది. ఎందుకంటే.. ఆ దేశంలో 80శాతం వ్యవసాయం సింధూ పరివాహక నీటి వనరులపైనే ఆధారపడి ఉంటుంది. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించగానే అమెరికా గగ్గోలు పెడుతోంది. ఏకపక్షంగా అలా చేసే అధికారం భారతదేశానికి లేదంటూ పేర్కొంటుంది. పాకిస్థాన్ కు చెందిన కొందరు నేతలు సింధూ నది పాకిస్థాన్ దేశానిది.. అందులో నీళ్లు పారకపోతే రక్తం ప్రవహిస్తుందంటూ భారత్ కు హెచ్చరికలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ చెబుతున్నట్లు సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా సస్పెండ్ చేసేందుకు వీలు లేదా..?

ఆర్టికల్ 62 ఏం చెబుతోందనే వివరాలను పరిశీలిస్తే.. సింధూ జలాల ఒప్పందంలో సస్పెన్షన్ కు సంబంధించి స్పష్టమైన నిబంధనలు ఏమీ లేవు. పైగా అందులోని ఆర్టికల్ 12 ప్రకారం.. ఒప్పందానికి సవరణలు, ఇరుదేశాల ఆమోదంతో పూర్తిగా రద్దు మాత్రమే సాధ్యం అని పేర్కొంది. అలాంటప్పుడు భారత్ నిర్ణయం చెల్లుబాటు అవుతుందా అంటే.. అవుతుందనే వాదన కూడా ఉంది. 1969 వియన్నా కన్వెన్షన్, ఇతర అంతర్జాతీయ న్యాయ ఒప్పందాల ప్రకారం అలా చేసేందుకు వీలుందని తెలుస్తోంది. పరిస్థితుల్లో మౌలిక మార్పులు చోటు చేసుకున్న సందర్భాల్లో వియన్నా కన్వెన్షన్ లోని ఆర్టికల్ 62 ప్రకారం ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరించడం కూడా సాధ్యమేనని మాజీ సింధూ జల కమిషనర్ పీకే సక్సేనా చెప్పినట్లు పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కనుక ఈ విషయంలో పాక్ చేసేదేమీ ఉండబోదని, చివరికి అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) తలుపుతట్టినా లాభం ఉండదని చెప్పారు. సింధూ బేసిన్‌కు సంబంధించి భారత్, పాక్ నడుమ పలు అంతర్జాతీయ వేదికలపై న్యాయపోరాటం సాగుతోంది. జీలం ఉపనది కిషన్‌గంగపై నిర్మిస్తున్న జల విద్యుత్కేంద్రం వంటివి వీటిలో ఉన్నాయి. ఆ వివాదాలన్నింటి నుంచీ ఇప్పుడు భారత్ ఏకపక్షంగా వైదొలగవచ్చు కూడా. అంతేకాదు.. వేసవి దృష్ట్యా సింధూ బేసిన్ లోని నదీ ప్రవాహాలను భారత్ ఇప్పుడు ఏమాత్రం నియంత్రించినా తాగు, సాగునీరుతో పాటు జల విద్యుత్ తదితరాల కోసం పాకిస్తాన్ అల్లాడిపోవటం ఖాయమని చెప్పొచ్చు.

www.arunaprabha.com
అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# సుప్రీంకోర్టు సమ న్యాయాన్ని అందించలేకపోతుందా?

## (విశ్లేషణ)

దేశంలో ఉత్పన్నమవుతున్న ప్రాధాన్య విషయాలపై సమన్యాయాన్ని అందించి సర్వో న్నత న్యాయస్థానంగా గౌరవాన్ని పొందాల్సిన సుప్రీంకోర్టు సామాన్యులు సైతం వేలెత్తి చూపేలా వివాదాస్పదం అవుతోంది.కారణం.. కొన్ని విష యాల్లో పక్షపాతంగాను, మరికొన్ని సందర్భా లలో పరిధిని మించి తీర్పులు, వ్యాఖ్యానాలు చేస్తుందనే విమర్శలొస్తున్నాయి. ముఖ్యంగా ఇటీవల తమిళనాడు ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు తీవ్ర వివాదాస్పదమైంది.ఇండియా కూటమి ఆధ్వర్యంలోని డీఎంకే ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై ఇంత తీవ్రంగా స్పందించి రాష్ట్రపతిని కూడా ఆదేశించిన సుప్రీంకోర్టు, మరి పశ్చిమ బెంగాల్ కేబినెట్ తీసుకున్న ఒక నిర్ణయంపై మాత్రం సమీక్షించలేమనడం ఎంతవరకు సమంజసం? అంతేకాదు బీజేపీ పాలనలో ఉన్న మణిపూర్‌లో జరిగిన అల్లర్లపై తీవ్రంగా స్పందించి తీవ్ర చర్యలకు ఆదేశించిన ఇదే సుప్రీంకోర్టు టీఎంసీ పాలనలో ఉన్న పశ్చిమ బెంగాల్లో శాంతిభద్రతలు అదుపుతప్పి హిందువులు ఊచకోతకు గురవుతుంటే స్పందించకపోవడం గమనార్హం.

వీరు చట్టానికి అతీతులా..?

దేశంలో మతపరమైన అలజడులకు సుప్రీంకోర్టే కారణమని బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబే విమర్శించారు. ఆయన చేసిన ఆరోపణల్లో నిజమున్నట్లుగానే సుప్రీం తీర్పులు రుజువు చేస్తున్నాయని నెటిజన్లు కూడా ఆయన వ్యాఖ్యలకు మద్దతిస్తున్నారు. ఇటీవల హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు గుట్టలుగా బయటపడడం చూస్తే న్యాయమూర్తులలో కూడా అవినీతిపరులున్నారనే విషయం ధృవీకరిస్తోంది. ఈ విషయంపైనే ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఈ ఘటన జరిగి నెల కావస్తున్నా.. ఇంతవరకు ఎఫ్.ఐ.ఆర్. నమోదు కాలేదని, పైగా నిందితుడైన న్యాయమూర్తిని వేరే చోటికి బదిలీ చేయడం కరెక్టేనా అంటూ సుప్రీంకోర్టు సచ్ఛీలతను ప్రశ్నించారు. 'భారత రాజ్యాంగం గౌరవనీయ రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే న్యాయ విచారణ నుండి మినహాయింపు ఇచ్చింది'. కాని చట్టానికి అతీతంగా న్యాయవ్యవస్థ ఈ మినహాయింపును ఎలా పొందింది? దీనిపై ప్రతీ భారతీయుడు ఆందోళనలో ఉన్నారు. ఎందుకంటే ఇదే సంఘటన సాధారణ పౌరుడి ఇంట్లో జరిగి ఉంటే, చట్టం వేగం 'ఎలక్ట్రానిక్ రాకెట్‌లా ఉండేది. ఈ అలహాబాద్ న్యాయమూర్తి విషయంలో అది ఎద్దుల బండి వేగంతో కూడా లేదని ఆయన విమర్శించారు.

ఈ లాజిక్ మరిచి విమర్శలు..

ఎప్పుడో త్రేతా యుగంలో జన్మించిన రాముడు అయోధ్యలోనే పుట్టాడనడానికి సాక్ష్యాలు ఏవి? అని సుప్రీంకోర్టు గతంలో ప్రశ్నించింది. తాజాగా వక్ఫ్ ఆస్తుల సాక్ష్యాల పత్రాలు ఎక్కడుంటాయని ఇదే సుప్రీంకోర్టు ప్రశ్నించడం హిందువుల హృదయాలని కలచి వేసింది. నిజానికి వక్ఫ్ బోర్డు అనేది ప్రార్థన మందిరం కాదు. అది పూర్తిగా భూములు, ఆస్తులకు సంబంధించిన సంస్థ. దీంతో నిరుపేద ముస్లింలకు ఒక్కపైసా లాభం జరుగలేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలతో ఆ బోర్డుకు విస్తృతాధికారాలిచ్చింది. ఆ బోర్డ్ ఏదైనా భూమిని వక్ఫ్‌గా గుర్తిస్తే వందల ఏళ్లుగా తన భూమిగా భావిస్తున్న యజమాని సైతం అమ్మడానికి వీలులేదు. అది తన భూమే అని నిరూపించాల్సిన బాధ్యత కూడా ఆయనదే. కోర్టులు కూడా జోక్యం చేసుకునే వీలులేదు. ఇలాంటి లోపాలను సవరిస్తూ బోర్డులో ముస్లిమేతరులకు చోటు కల్పిస్తూ పార్లమెంట్ సవరణ చట్టం చేస్తే సుప్రీంకోర్టు హిందూ బోర్డుల్లో కూడా అన్య మతస్థులకు చోటు కల్పిస్తారా? అనడం ఎంతవరకు సమంజసం. హిందూ దేవాలయాలు, వాటి ఆస్తులు అన్ని ప్రభుత్వాల ఆధ్వర్యంలోని దేవాదాయ, ధర్మ ఆదాయ శాఖ పరిధిలో ఉండగా, వక్ఫ్ బోర్డు, మసీదులు, చర్చిలు వాటి ఆస్తులు, పర్యవేక్షణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో లేవనే చిన్న లాజిక్‌ను కూడా సర్వోన్నత న్యాయస్థానం విస్మరిస్తే ఎలా?

సమ న్యాయం అందించాలని..

తిరువనంతపురంలోని పద్మనాభ స్వామి దేవాలయం నేలమాళిగలోని సంపత్తిని లెక్కించాల్సిందే అని తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు, వక్ఫ్ బోర్డు ఆస్తుల లెక్కలు తేల్చాలని, వాటితో నిరుపేద ముస్లింలకు, ముస్లిం మహిళలకు న్యాయం జరిగేలా కొన్ని సవరణలతో చట్టం చేస్తే కేంద్రాన్ని వివరణ కోరడాన్ని జనం ప్రశ్నిస్తున్నారు. అలాగే దేశంలోని ఒకటి, రెండు హిందూ దేవాలయాల్లోకి మహిళలకు ప్రవేశం లేకపోతే తప్పని చెప్పిన అదే సుప్రీంకోర్టు, దేశంలోని ఏ ఒక్క మసీదులోకి ముస్లిం మహిళలకు ప్రవేశం లేదనే విషయంలో మాత్రం మతపరమైన విషయాల్లో జోక్యం చేసుకోలేమని తిరస్కరించడం ఎంతవరకు సమంజసం? హిందువులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు వ్యవహరిస్తుందని, అవినీతిపరులను, హిందూ వ్యతిరేకులను కొలీజియం వ్యవస్థ న్యాయమూర్తులుగా అందలం ఎక్కిస్తోందని, అందుకే ఈ వ్యవస్థను రద్దు చేయాలనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కాబట్టి దేశ ప్రజలందరికీ శిరోధార్యమైన సర్వోన్నత న్యాయ స్థానం అన్ని వర్గాలు, పార్టీలు, మతాల విషయాల్లోనూ, సమ న్యాయాన్ని అందిస్తూ ఆదర్శంగా, నిష్పక్షపాతంగా ఉండాలనీ, ఉంటుందనీ ఆశిద్దాం.

# భారత్-పాక్ మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటి?

పహల్గామ్ ఉగ్రవాద సంఘటన తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య సంబంధాలు గణనీయంగా క్షీణించాయి. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. సింధు జల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేస్తే, భారత విమానాలకు గగనతలం ఇవ్వకూడదని పాకిస్తాన్ నిర్ణయించింది. రెండు దేశాలు సరిహద్దులో తమ బలగాలను పెద్ద ఎత్తున మోహరించాయి. సరిహద్దు అవతల నుండి వస్తున్న స్వరాలు.. పాకిస్తాన్‌కు చైనా పూర్తి మద్దతు ఉన్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తటస్థ కార్డు ఆడుతూ, భారత్-పాక్ రెండూ అమెరికాకు దగ్గరగా ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటి? అమెరికా సుంకాల భయం మొత్తం ప్రపంచాన్ని, ముఖ్యంగా చైనాను వెంటాడుతున్న తరుణంలో ఈ ప్రశ్న మరింత చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, చైనా %-% అమెరికా రెండింటికీ భారత మార్కెట్ అవసరం. రెండు దేశాలతో భారతదేశం ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. భారతదేశం చైనాతో వాణిజ్య లోటులో ఉంది. అమెరికాతో వాణిజ్య మిగులు ఉంది. అటువంటి పరిస్థితిలో, రెండు దేశాలకు భారతదేశం అవసరం. అటువంటి పరిస్థితిలో, ఇండో-పాక్ యుద్ధ సమయంలో, చైనా %-% అమెరికా, భారతదేశంతో తమ సంబంధాలను చెడగొట్టుకునే తప్పు చేయవంటున్నారు నిపుణులు. అది కూడా రెండు దేశాలు భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించాలనుకున్నప్పుడు. భారతదేశం, అమెరికా, చైనా మధ్య ఎలాంటి వాణిజ్యం కొనసాగుతుందో తెలుసుకుందాం.



డ్రాగన్ రిస్క్ తీసుకుంటుందా..?

భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య వివాదంలో డ్రాగన్ ఎప్పటికీ బహిరంగంగా బయటపడదు. అలాగే, భారతదేశానికి హాని కలిగించే విధంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వదు. దీనికి ఒక ప్రధాన కారణం ఉంది. అది భారత్ %-% చైనా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉండటం. మనం గణాంకాలను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం US$ 127.7 బిలియన్లుగా ఉంది. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో, ఈ వాణిజ్యం US$ 118.4 బిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం నుండి చైనాకు ఎగుమతులు 14.5 శాతం తగ్గి 14.25 బిలియన్ US$ లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 16.66 బిలియన్ US$ డాలర్లుగా ఉంది. అయితే, దిగుమతులు 2023-24లో 101.73 బిలియన్ డాలర్ల నుండి 2024-25లో 11.52 శాతం పెరిగి 113.45 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. 2023-24లో 85.07 బిలియన్ డాలర్లుగా ఉన్న చైనాతో వాణిజ్య లోటు గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 17 శాతం పెరిగి, 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం, చైనా భారతదేశానికి రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి.

భారత్‌లో వాణిజ్యం విస్తరించాలనుకుంటున్న చైనా

మరోవైపు, గల్వాన్ ఎన్‌కౌంటర్ తర్వాత రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగినప్పటికీ, చైనా పెట్టుబడులలో భారీ తగ్గుదల కనిపించింది. అది దాదాపుగా అతితక్కువగా మారిందని చెప్పవచ్చు. అమెరికా సుంకాలు అమలు చేసినప్పటి నుండి, చైనా పరిస్థితి గణనీయంగా దిగజారింది. అమెరికా చైనాపై భారీ సుంకాలను విధించింది. అటువంటి పరిస్థితిలో, చైనా కళ్ళు మరోసారి భారత మార్కెట్‌పై పడ్డాయి. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి భారతదేశం విధించే ప్రతి షరతును అంగీకరించడానికి చైనా ఇప్పుడు సిద్ధంగా ఉంది. భారతదేశంలో చైనా కంపెనీలు చేసే ఏదైనా జాయింట్ వెంచర్‌లో, ఆ చైనా సంస్థకు మైనారిటీ వాటా ఉంటుందని భారతదేశం స్పష్టంగా చెబుతోంది. దీనిని చైనా కంపెనీలు అంగీకరించాయి. భారతదేశం కూడా అనేక ఇతర షరతులు విధించింది. అటువంటి పరిస్థితిలో, భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య జరుగుతున్న దౌత్య యుద్ధంలో చైనా జోక్యం చేసుకోకపోవచ్చంటున్నారు నిపుణులు.

భారతదేశం %-% అమెరికా మధ్య వాణిజ్యం

మరోవైపు, భారతదేశం %-% అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్యం చిన్నదేం కాదు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం %-% అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం US$131.84 బిలియన్లు. దీని అర్థం అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటం ఇది వరుసగా నాలుగో సంవత్సరం. గత ఆర్థిక సంవత్సరంలో, అమెరికాకు భారతదేశం ఎగుమతులు 11.6 శాతం పెరిగి 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 77.52 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023-24లో 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు 2024-25లో 7.44 శాతం పెరిగి 45.33 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో అమెరికాతో వాణిజ్య మిగులు 35.32 బిలియన్ డాలర్ల నుంచి 2023-24 నాటికి 41.18 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల తర్వాత, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. సుంకాల తర్వాత అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రపంచంలోనే మొదటి దేశం భారతదేశం కావచ్చు. రెండు దేశాలు తమ వాణిజ్యాన్ని US$<500 బిలియన్లకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాయి. అటువంటి పరిస్థితిలో, అమెరికా భారతదేశానికి వ్యతిరేకంగా వెళ్లి పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే మూర?త్వానికి పాల్పడదంటున్నా ఆర్థిక నిపుణులు.

చైనా, అమెరికాలతో పాకిస్తాన్ వాణిజ్యం

పాకిస్తాన్ %-% చైనా మధ్య వాణిజ్యం గురించి మాట్లాడుకుంటే, భారతదేశంతో పోలిస్తే ఇది చాలా తక్కువ. 2024లో, చైనా, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం US$ 23.1 బిలియన్లు, పాకిస్తాన్‌కు చైనా ఎగుమతులు %ఖావి%20.2 బిలియన్లు, పాకిస్తాన్ నుండి దిగుమతులు US$ 2.8 బిలియన్లు. పాకిస్తానా న్‌కు చైఎగుమతులు ముఖ్యంగా బలంగా ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే 17 శాతం పెరుగుతున్నాయి.

ఈ వాణిజ్య వృద్ధిని సులభతరం చేయడంలో చైనా-పాకిస్తాన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం , చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ కీలక పాత్ర పోషించాయి. మరోవైపు, 2024లో, పాకిస్తాన్ అమెరికాతో మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం %వి%7.3 బిలియన్లు, దీనిలో అమెరికా పాకిస్తాన్ నుండి US$ 5.1 బిలియన్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. US$ 2.1 బిలియన్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది. 2024లో అమెరికాకు పాకిస్తాన్‌తో 3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యధిక వాణిజ్యం కలిగిన భారత్‌ను కాదని చైనా, అమెరికా దేశాలు పాకిస్థాన్ వైపు వెళ్తాయనుకోవడం పొరపాటు అవుతుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## పేల్చేస్తే పోలా..! ఆర్మీనా మజాకా.. టెర్రరిస్టులు, వారి సహాయకుల ఇళ్లను ఏం చేస్తున్నారంటే..

జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రదాడులపై ఇండియన్ ఆర్మీ కన్నెర్ర చేస్తోంది. కఠిన చర్యలతో ఉక్కుపాదం మోపుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత టెర్రరిస్టులు, వారి సహాయకులపై స్పెషల్ ఫోకస్ పెట్టిన భద్రతా బలగాలు.. తగ్గేదేలే అన్నట్లు దూసుకెళ్తున్నాయి. ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసేలా చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలోనే.. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు, వారికి సహకరించేవారి ఇళ్లను నేలమట్టం చేసే ప్రక్రియను నాన్‌స్టాప్‌గా కొనసాగిస్తున్నాయి. ఇప్పటికే పలువురు ఉగ్రవాదుల ఇళ్లను ధ్వంసం చేసిన భారత ఆర్మీ దళాలు.. లేటెస్ట్‌గా కుప్వారాలో ఫరూఖ్ తీద్వా, బందిపోరాలో జమీల్ గోగ్జరీ ఇళ్లను.. బాంబులతో పేల్చివేశారు. లష్కర్ -ఏ- తోయిబా సంస్థలో యాక్టివ్‌గా ఉన్న ఫరూఖ్ తీద్వా.. ప్రస్తుతం పాకిస్తాన్‌లో తలదాచుకున్నాడు. జమ్మూకశ్మీర్ షోపియాన్ జిల్లా చోటిపోరాకు చెందిన ఫరూఖ్ తీద్వా.. అలియాస్ షాహిద్ అహ్మద్ గత మూడు, నాలుగేళ్లుగా ఉగ్రవాద కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్నాడు. పాక్ ఆర్మీతో కలిసి అమాయకుల ప్రాణాలు తీస్తున్నట్లు అధికారులు గుర్తించారు.



11 మంది ఉగ్రవాదుల ఇళ్లు నేలమట్టం.. ఈ నెల 23 నుంచి ఉగ్రవాదుల కోసం జల్లెడ

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉగ్రవేటను భద్రతా దళాలు ముమ్మరం చేశాయి. ఉగ్రదాడి తర్వాత రోజు నుంచే రంగంలోకి దిగిన ఆర్మీ%ా% ఉగ్రవాదుల ఇళ్లను ఒక్కొక్కటిగా బాంబులు పెట్టి లేపేస్తోంది. మొన్న 24న ఆసిఫ్ ఇంటిని కూడా ఇదే రేంజ్‌లో పేల్చేశాయి. ఇలా ఇప్పటికే 11 మంది ఉగ్రవాదుల ఇళ్లను నేలమట్టం చేశాయి. భారీ బాంబులు, జేసీబీలతో లేపేసింది. ఇప్పటివరకు 11 మంది ఉగ్రవాదుల ఇళ్లను నేలమట్టం చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిల్ అహ్మద్ థోకర్, అహ్సాన్ ఉల్ హక్ షేక్, ఆసిఫ్ అహ్మద్ షేక్, షాహిద్ అహ్మద్ కుట్టే, జాహిద్ అహ్మద్ గనీ, ఫరూఖ్ అహ్మద్ తెద్వా, అద్నాన్ షఫీ దార్, అమీర్ అహ్మద్ దార్, జమీల్ అహ్మద్ షేర్ గోజ్రీ, అమీర్ నజీర్, జమెల్ గోగ్జ్రీ ఇళ్లు ఉన్నాయి. ఈ నెల 22న పహల్గామ్‌లో ఉగ్రదాడి జరగ్గా.. 23 నుంచి ఉగ్రవాదుల కోసం జల్లెడ మొదలైంది. ఆ మర్నాడు నుంచి దొరికినవాళ్ల ఇళ్లు దొరికినట్లు ఇండియన్ ఆర్మీ పేల్చేస్తోంది. షోపియాన్‌లోని చోటిపొరా గ్రామంలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మద్ నివాసాన్ని భద్రతా దళాలు కూల్చేశాయి. అలాగే.. కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో టెర్రరిస్ట్ జాకీద్ అహ్మద్ ఇంటిని ధ్వంసం చేశాయి. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్ షేక్ నివాసాన్ని పేల్చేశాయి. కుల్గాంలోని ముర్రాన్ ప్రాంతంలో అహ్సాన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో నేలమట్టం చేసిపడేశాయి. పుల్వామాలోని కాచిపొరాలో హరీస్ అహ్మద్ అనే టెర్రరిస్ట్ అలాగే.. బందిపొరాలో జమీల్ గోగ్జరీ ఇంటిని భద్రతా బలగాలు బాంబులతో కూలగొట్టాయి. మొత్తంగా.. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు, వారి కుటుంబాలకు.. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారిని నిరోధించేందుకు హెచ్చరికగా ఇండియన్ ఆర్మీ కఠిన చర్యలు చేపట్టింది. దీని ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నాశనం చేయడంతో పాటు, భవిష్యత్తులోనూ ఇలాంటి ఉగ్ర దాడులు జరగకుండా ఉక్కుపాదం మోపుతోంది.

# పహల్గామ్ ఉగ్రదాడి ఘటన.. బాబా వాంగ జోస్యం నిజమవుతోందా..? వామ్మో అదే జరిగితే..

బాబా వాంగ బల్గేరియా దేశానికి చెందిన ఒక ప్రపంచ ప్రసిద్ధ కాలజ్ఞాని.. బాబా వంగ జోస్యం చాలా సందర్భాలలో నిజమైనది.. అయితే.. బాబా వాంగ బతికున్నప్పుడు ఆమె చెప్పిన మాటలు నిజమవుతుండడంతో ఆమె చెప్పిన విషయాలు.. సందర్భానుగుణంగా వార్తల్లో నిలుస్తుంటాయి.. అందుకే.. బల్గేరియన్ సైకిక్ బాబా వంగా, తరచుగా 'నోస్ట్రాడమస్ ఆఫ్ ది బాల్కన్స్' అని పిలుస్తారు.. ఆమె ప్రవచనాలకు ప్రసిద్ధి చెందడం.. అవే నిజమవుతుండటం.. డిజిటల్ ప్రపంచంలో, వార్తా మాధ్యమాలలో విస్తృత చర్చకు దారితీసింది. అయితే.. పహల్గామ్ దాడి తర్వాత బాబా వాంగ జోస్యం మరోసారి చర్చనీయాంశంగా మారింది.. అందమైన కశ్మీరంలో అమాయకుల ప్రాణాలే టార్గెట్‌గా రెచ్చిపోయిన ముష్కరులు అత్యంత హేయంగా 28 మంది పొట్టనబెట్టుకున్నారు.. చాలా మంది తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. వెతికి మరీ, గుర్తు పట్టి మరీ కాల్పులు జరిపిన హేయమైన చర్య.. దేశంతోపాటు.. ప్రపంచాన్ని షాక్‌కు గురిచేశాయి.. ఈ ఘటనపై యావత్ దేశం ఆగ్రహం వ్యక్తంచేస్తోంది.. భారత్ కూడా పాకిస్తాన్ పై ఆంక్షలు విధించింది.. ఉగ్రవాదుల ఏరివేతతోపాటు.. పలు కీలక ఆదేశాలు జారీచేసింది. అయితే.. పహల్గామ్‌లో జరిగిన విధ్వంసకర ఉగ్రవాద దాడితో బాబా వంగా ప్రవచనాలు మరోసారి తెరపైకి వచ్చాయి.. పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన ఈ క్రూరమైన చర్య.. 1996లో మరణించిన బల్గేరియన్ ఆధ్యాత్మికవేత్త అంచనాలను, ప్రవచనాలను చాలా మంది తిరిగి గుర్తుచేసుకునేలా చేసింది..





బాబా వంగ అంచనాలివే..

బాబా వంగా అంచనాలు, వివిధ వివరణల ప్రకారం.. బాబా వంగా 2043 నాటికి ప్రపంచ ఇస్లామిక్ ఆధిపత్యాన్ని అంచనా వేశారు. 2043 నాటికి ముస్లిం సమాజం యూరప్‌లో గొప్ప రాజకీయ శక్తిగా రూపాంతరం చెందుతుందని పేర్కొంది. 2025 నుంచి ఒక పెద్ద సంఘర్షణ ప్రారంభమవుతుందని.. అది వినాశనానికి దారితీస్తుందని ఆమె అంచనా వేశారు. అయితే.. పహల్గామ్ మారణహోమం దృష్ట్యా, పెరుగుతున్న ఇస్లామిక్ ఉగ్రవాదం గురించి ఆమె ముందే హెచ్చరించడం.. అలాగే.. ప్రస్తుత పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద గ్రూపులతో సంబంధం ఉన్న పహల్గామ్ సంఘటన తీరును.. ఉదహరిస్తున్నారు. 2025లో ప్రపంచ వ్యాప్తంగా అశాంతి తలెత్తే అవకాశం ఉందని, అందులో యూరప్‌లో పెద్ద ఘర్షణలు కూడా ఉంటాయని ఆమె ముందే ఊహించినట్లు తెలుస్తోంది. దక్షిణాసియాతో సహా వివిధ ప్రాంతాలలో విస్తృత అస్థిరత తలెత్తే అవకాశం ఉందని ఆమె భావించారని పేర్కొంటున్నారు. అయితే.. ప్రపంచంలోని చాలామంది వంగాను ఇలాంటి సంఘటనలను ముందుగానే ఊహించిన పవర్‌ఫుల్ మహిళగా భావిస్తారు.. ఎందుకంటే.. ఆమె అంచనా వేసిన దాని ప్రకారం.. 9/11 దాడులు, యువరాణి డయానా మరణం, చైనా ఒక సూపర్ పవర్ గా ఎదుగుదల.. ఇలాంటివి చాలా ఉన్నాయి.. అయితే, ఆమె ప్రవచనాలు చాలా ప్రసిద్ధి చెందడంతోపాటు.. వివాదాస్పదంగా మారాయి.. అస్పష్టమైన భాష.. పునరాలోచన వివరణ తరచుగా ఆమె అంచనాల చుట్టూ ఉన్న కథనాలను రూపొందిస్తాయని సంశయవాదులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఉగ్రవాదం వంటి సున్నితమైన సందర్భాలలో, అటువంటి అంచనాలను రాజకీయం చేయడం లేదా సంచలనాత్మకంగా మార్చకుండా పండితులు హెచ్చరిస్తున్నారు.

భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతలు: మరో దార్శనికత?

పహల్గామ్ దాడి తరువాత, భారతదేశం పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటుందని బాబా వంగా చెప్పిన అంచనాను కూడా విశ్వాసులు ఉదహరిస్తున్నారు. ఇది సైనిక ప్రతీకార చర్యను సూచిస్తుందా, దౌత్యపరమైన ఒంటరితనాన్ని సూచిస్తుందా లేదా విస్తృత భౌగోళిక రాజకీయ మార్పులను సూచిస్తుందా అనేది అస్పష్టంగానే ఉంది.. కానీ ఈ సంభాషణ ప్రజా చర్చలో నిస్సందేహంగా వెలుగు చూసింది.

భిన్నాభిప్రాయాలు

బాబా వంగా మాటలను కొందరు ప్రవచనాత్మక హెచ్చరికగా భావిస్తుండగా, మరికొందరు వాటిని సంక్షోభ సమయాల్లో తీసిన యాదృచ్ఛిక.. అతిశయోక్తి సంబంధాలుగా తోసిపుచ్చారు. ఏదేమైనా, ఆమె 2025 అంచనాలను తిరిగి తెరపైకి తీసుకురావడం %-% ముఖ్యంగా ఇప్పటికే పెరుగుతున్న ప్రపంచ ఉద్రిక్తతలు.. అస్థిర పరిస్థితికి ఒక భయంకరమైన సందర్భానికి ఉదాహరణగా మారింది..

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా
## "జై బాబు - జై భీమ్ - జై సమ్మిదాన్" కార్యక్రమం ప్రారంభం
### కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దునుల సంజీవరెడ్డి







కుత్బుల్లాపూర్ (**అరుణ ప్రభ న్యూస్** ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, 125వ డివిజన్ గాజులరామారం ప్రాంతంలోని కైసర్ నగర్‌లో "జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్" కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభించి ఇప్పటికే 11వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సిద్ధునుల సంజీవరెడ్డి, 125వ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి లయాక్, శ్రీనివాసరావు, గఫార్, షఫీ, అఫ్జల్ షేక్, అజయ్, రెహానా బేగం, ఫరీన్ ఖాన్, కాజా, ఆజం, అజీమ్, ఆసిఫ్, మహేందర్, గంగాధర్, అలీమ్, కామార బీ, రైసా, షబానా, ఫర్హానా తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డా.బీఆర్.అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు విశేష స్పందన ఆదరణ లభించింది

## కూకట్పల్లిలో రూ.7.20 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్







కూకట్పల్లి (**అరుణ ప్రభ న్యూస్** ) : కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఫ్%) కింద మొత్తం రూ.7 లక్షల 20 వేల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. ఆదివారం భాగ్యనగర్ కాలనీలోని గొట్టుముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు. అలాగే డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గోవింద్ గౌడ్, ఆర్.వాసు, మల్లేశ్ యాదవ్, రాజు యాదవ్, రమణ, నరేందర్, బండి సుధ, జ్యోతి తదితర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన రాందేవ్ ఆసుపత్రి - సేవా దృక్పథానికి ప్రశంసలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





కూకట్పల్లి, (**అరుణ ప్రభ న్యూస్** ) : ప్రస్తుత కాలంలో వైద్యం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిన నేపథ్యంలో, అతి తక్కువ ఖర్చుతో లేదా ఉచితంగా సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన రాందేవ్ ఆసుపత్రి సేవా దృక్పథం అభినందనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ కొనియాడారు. సామాజిక సేవలో భాగంగా, ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కూకట్పల్లి రాందేవ్ ఆసుపత్రిలో జిహెచ్ఎంసి వర్కర్స్, శానిటేషన్ సిబ్బంది, ఆశ వర్కర్స్ కోసం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని బండి రమేష్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ క్యాంపులో సుమారు 2 వేల మంది శానిటరీ వర్కర్లు, 400 మంది ఆశ వర్కర్లు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి సుమారు రూ.35 వేల విలువైన వివిధ రకాల పరీక్షలు నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రేఖీ థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ శాంపిల్ కలెక్షన్ రూమ్‌ను ప్రారంభించగా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు డాక్టర్ కన్సల్టేషన్ విభాగాన్ని ప్రారంభించారు. ల్యాబొరేటరీ విభాగాన్ని కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ (ఐఏఎస్) ప్రారంభించారు. %దీవీణ% విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజ్‌మెంట్ ప్రతినిధులు విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు మాట్లాడుతూ, నాణ్యమైన వైద్య సేవలను సమాజంలోని అన్ని వర్గాలకు అందించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఈ క్యాంపును ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ %ణతీ. ఖ% కమలాకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించగా, %జజుూ ణతీ. చీ% యోబు గారు క్యాంపులో పాల్గొన్న వారిని అభినందించారు. క్యాంపులో మేకల రమేష్, ప్రవీణ్, గోవింద్, రమణ, జ్యోతి, బండి సుధ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి నరేందర్ ఆత్మాహుతి ఘటన పై ఎల్లారెడ్డి పేటలో డి ఎస్ పి విచారణ



ఎల్లారెడ్డి పేట (**అరుణ ప్రభ న్యూస్** ) : తనను వివాహిత మహిళ మోసం చేసిందన్న బాధతో ఎల్లారెడ్డి పేటలో బొప్పాపూర్ గ్రామానికి చెందిన గడ్డి నరేందర్ అనే యువకుడు ఒంటి పై పెట్రోల్ పోసుకొని ఆత్మాహుతి చేసుకున్న సంఘటన సంచలనం కాగా తన మరణానికి కారకులు గా మహిళా పేరు, మరో యువకుడి పేరు, తనను జైలుకు పంపిన వారే కారకులు అంటూ కాలిన గాయాల బాధ తో సెల్ ఫోన్ వీడియో లో తెలిపి మరణించిన నరేందర్ మృతి ఘటనపై సిరిసిల్ల డి ఎస్ పి చంద్రశేఖర్ రెడ్డి ఎల్లారెడ్డి పేటలో విచారణ చేపట్టారు. తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు అయిన బొప్పాపూర్ గ్రామానికి చెందిన గడ్డి నర్సయ్య చిన్న కుమారుడు అయిన నరేందర్ ఎల్లారెడ్డి పేటలోని మహిళా ఇంటి ముందు తనను మోసం చేసిందని పేర్కొంటూపెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు.ఏడాది కాలంగా తనతోసంబంధం పెట్టుకొని మోసం చేసిందని ,తనను జైలుకు కూడా పంపారని అందులో ఓ యువకుడి పేరుతో పాటు జైలుకు పంపించిన కొందరుతన చావుకు కారణం అంటూ పేర్కొన్నాడు. నరేందర్ ఆత్మాహుతి కి కొద్ది రోజుల క్రితమే అతని తండ్రి గడ్డి నర్సయ్య అనారోగ్యం తో మరణించాడు.అంతరం నరేందర్ పెట్రోలు మంటలకు ఆహుతి అయ్యాడు. కొడుకు నర్సయ్య, మనుమడు నరేందర్ మరణాలను తట్టుకోలేక వృద్ధురాలు అయిన నర్సయ్య తల్లి ఎల్లవ్వ మరణించింది. ముగ్గురి వరుస మరణాలు మండలంలో తీవ్ర చర్చిని అంశం కాగా దీని కంతటికీ కారణం ఎవరు,ఏమిటి అన్న కోణంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.ముందుగా తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు గడ్డి నర్సయ్య ఇంటికి వెళ్ళి వివరాలు తెలుసుకున్నట్లు,అనంతరం ఎల్లారెడి పేట గడ్డి నరేందర్ ఆత్మాహుతి కి పాల్పడ్డ మహిళా వుంటున్న ఇంటి వద్ద పలువురిని విచారించినట్లు తెలిసింది.

# వరంగల్ బిఆర్ఎస్ సభ కు వేలాదిగాతరలిన బి ఆర్ ఎస్ శ్రేణులు

### కేసీఆర్ ప్రసంగం పై ఆసక్తి.
### గ్రామాల్లో ముస్తాబైన బి ఆర్ ఎస్ జెండా గద్దెలు.
### ఊరూరా ఆవిష్కరింపబడిన గులాబీ జెండాలు.
### ప్రత్యేక బస్సుల్లో సభకు తరలి వెళ్ళిన యువకులు,వృద్ధులు,మహిళలు.





ఎల్లారెడ్డి పేట (**అరుణ ప్రభ న్యూస్** ) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్లపాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఇటీవల పేరు మారిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల నుండి వేలాది బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళుతున్నారు. అధికారం కోల్పోయాక బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహిస్తున్న అతిపెద్ద సభ ఇదేనని చెప్పవచ్చు. సాయంత్రం జరుగనున్న ఈ సభనుండి బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ ఏమి చెప్పనున్నారు,ఏమి మాట్లాడతారు అన్న ఆసక్తి బి ఆర్ ఎస్ శ్రేణులతో పాటు అన్ని పార్టీల నేతలలోఅన్ని వర్గాల ప్రజలలోఆసక్తి






నెలకొంది. పది లక్షల మంది ఈ సభకు రానున్నారని ప్రకటించిన బి ఆర్ ఎస్ పార్టీ అగ్రనేతలు సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామాలకు చేరుకున్న ప్రత్యేక బస్ లలో మహిళలు,యువకులు,వృద్ధులు హుషారుగా వరంగల్ సభకు తరలి వెళ్ళారు.బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా గద్దెలు గద్దెలు రంగులు వేసుకొని అందంగా మారాయి. సభకు తరలి వెళ్ళే ముందు ఆయా గ్రామాల అధ్యక్షులు ,ముఖ్య నేతలు బిఆర్ఎస్ పార్టీ గులాబీ రంగు జెండాలు ఎగుర వేశారు. సభకు తరలి వెళ్ళే కార్యకర్తలకు ప్రజలకు ఆహారానికి ఇబ్బంది లేకుండా గ్రామాల్లో వంటలు చేసుకొని బస్ లలో తీసుకు వెళ్ళారు.మార్గ మధ్యలో బి ఆర్ ఎస్ శ్రేణులు మధ్యాహ్న భోజనం చేసి సభలో పాల్గొనేలా గ్రామాల్లోని బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఏర్పాట్లు చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లానుండి అనేకంగా వరంగల్ సభకు హాజరయ్యే లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట అగయ్య,జిల్లా ప్రముఖ నేతలు,శక్తి వంచన లేకుండా కృషి చేసి వరంగల్ సభ విజయ వంతం అయ్యేలా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలను తీసుకు రావాలని పిలుపు నిచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజక వర్గం అయిన సిరిసిల్ల నియోజక వర్గం నుండి అధికంగా పార్టీ శ్రేణులు వరంగల్ సభకు తరలి వెళ్ళారు.ఆ సభా ప్రాంగణానికి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట అగయ్య తో పాటు సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు,గూడూరు ప్రవీణ్ తో పాటు పలువురు ప్రముఖులు వరంగల్ సభా ప్రాంగణానికి చేసుకున్నారు.

## రెండు గ్రామాల్లో పాదయాత్ర చేసిన కేకే మహేందర్ రెడ్డి




ఎల్లారెడ్డి పేట (**అరుణ ప్రభ న్యూస్** ) : కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్నరాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో సిరిసిల్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పేట మండలం లోని బొప్పాపూర్ గొల్లపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేకే మహేందర్ రెడ్డి రెండు గ్రామా ల లో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు రెండు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిర రహదారిపైఘోర రోడ్డు ప్రమాదం
### ఇద్దరి యువకుల దుర్మరణం .
### మృతులిద్దరూ ఆంధ్రకు చెందిన వారు.







ఎల్లారెడ్డి పేట (**అరుణ ప్రభ న్యూస్** ) : బైక్ పై వెళుతున్న ఇద్దరు యువకులు ఎదురుగా వస్తున్న కారు ను ఢీకొట్టి అక్కడి కక్కడే దుర్మరణం చెందిన విషాద సంఘటన ఎల్లారెడ్డి పేట మండలంలోని పదిర గ్రామ రైస్ మిల్ వద్ద సిరిసిల్ల ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పై జరిగింది. ఎల్లారెడ్డి పేటకు చెందిన శివ అనే ఆంధ్రా మేస్త్రి కుమారుడు మరో యువకుడు కలిసి బైక్ పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టి అక్కడికక్కడే దుర్మరణం చెందారు.తలలకు హెల్మెట్ లేక పోవడంతోనే ఇద్దరు దుర్మరణం చెందారు అని స్థానికులు అంటున్నారు. ప్రమాదసమాచారం తెలుసుకున్న ఆంధ్ర మేస్త్రీలు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం గురించిన సమాచారం పోలీసులకు అందించారు.ఇద్దరు యువకుల మృత దేహాలను సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు. మృతులు ఇద్దరి పేర్లు తెలియ రాలేదు. ప్రమాదంలో మృతి చెందిన యువకుడి తండ్రిశివ ఆంధ్రాకు వెళ్లాడనీ ప్రమాదంలో కుమారుడు దుర్మరణం చెందినట్లు సమాచారం అందడంతో కన్నీటి పర్యంతం అయి వెంటనే ఎల్లారెడ్డి పేటకు వస్తున్నట్లు తెలిసింది.

ప్రమాదానికి చెందిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ




(**అరుణ ప్రభ న్యూస్** ) : కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈ రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ లో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమానికి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ మన దేశంలో ఉగ్రవాదానికి స్థానం లేదు, మానవాళికి వ్యతిరేకంగా జరిగే ఇటువంటి అనాగరిక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా నిలబడదాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రెడ్డి, పాశం విఠల్ రెడ్డి,చిగురింత సికిందర్ రెడ్డి, బకారం నర్సింహా రెడ్డి,కల్లాల అరవింద రెడ్డి, మరికంటి శ్రీనివాస్ రెడ్డి, కల్లు విష్ణు వర్ధన్ రెడ్డి, గోలి ప్రభాకర్ రెడ్డి, గుజ్జా సురేందర్ రెడ్డి, కొప్పుల జంగయ్య గౌడ్, సత్తు వెంకట్ రమణ రెడ్డి, నందికొండ వెంకట్ రెడ్డి, వేదిరే శ్రీనివాస్ రెడ్డి, మెందు పురుషోత్తం రెడ్డి, త్యాల్లపల్లి నరేందర్,కల్లు శ్రీనివాస్ రెడ్డి,కంది నర్సిహ రెడ్డి,మాదిరెడ్డి సత్తి రెడ్డి, మరియు పార్టీ డివిజన్ బీజేవైఎం సెక్రటరీ సురేష్ కుమార్ మరియు శ్రీపురం కాలనీ ఫేస్ -1, ఫేస్ -2, సాగర్ కాంప్లెక్స్ ఫ్లేస్ 1, ఫ్లేస్ 2 కాలనీవాసులు తదితరులు ఉన్నారు

## విద్యార్థి లక్ష్య సాధన లో ఏకాగ్రత్త అనివార్యం : ముచ్చ రాజిరెడ్డి
### ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీనివాస రామానుజన్ పూర్వ విద్యార్థుల ప్రభంజనం





హన్మకొండ (**అరుణ ప్రభ న్యూస్** ) : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు ఏకాగ్రతతో శ్రమించాలని అపుడే సాధన సుసాధ్యం అని లయన్స్ ఇంటర్నేశనల్ పూర్వ జిల్లా గవర్నర్, ఎస్ ఆర్ సి స్కూల్ డైరెక్టర్ డా. ముచ్చ రాజిరెడ్డి అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన శ్రీనివాస రామానూజన్ కాన్సెప్ట్ స్కూల్ పూర్వ విద్యార్థుల అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంటర్ ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు సూరం నవనీత్ బై పిసి లో 440 కి గాను 436 మార్కులు పొంది రాష్ట్ర స్థాయిలో తృతీయ ర్యాంకు సాధించారు. రెండవ సంవత్సరం ఫలితాల్లో ఏ. వైష్ణవి 990, టి. మనస్విని 980, టి. విజయ 977, ఆర్. వసంత రెడ్డి 974 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాల కరస్పండెంట్ ముచ్చ అరుణ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగిన అభినందన కార్యక్రమం లో విద్యార్థులకు జ్ఞాపికలు బహుకరించి సన్మానించారు. స్పందించిన విద్యార్థులు మాట్లాడుతూ మా విజయానికి స్ఫూర్తి మాకు బోదించిన ఉపాధ్యాయులు, పాఠశాల మేనేజ్మెంట్ ప్రణాళికబద్ధమైన నిర్వహణ సామర్థ్యం మాకు మాకు నిర్దేశం అయ్యాయాని కొనియాడారు. కార్యక్రమం లో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించి తమకు సంతృప్తిని కలిగిస్తూ, పాఠశాల మేనేజ్మెంట్ అబిమానం చూరగొన్న విద్యార్థులను అభినందించారు.

## "పోకల పలుకులు" పుస్తకం జె. డి. లక్ష్మీనారాయణచే ఆవిష్కరణ



హైదరాబాద్ (**అరుణ ప్రభ న్యూస్** ) : కీ. శే. లయను పూర్వ గవర్నర్ పోకల చందర్ రచించిన ' పోకల పలుకులు ' పుస్తక ఆవిష్కరణ సభ ఏప్రిల్ 26 శనివారం ఉదయం 10 గంటలకు రవీంద్ర భారతి సమావేశ మందిరంలో ఆత్మీయులు బంధుమిత్రులు శ్రేయోభిలాషుల సమక్షం లో ఘనంగా జరిగింది. ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు దుతూ కొన్ని ఏళ్ల క్రితం తనకు నల్లగొండలో ఒక సమావేశంలో వక్తల రూపంలో చందర్ పరిచయం అయ్యారని గుర్తుచేశారు. ఆరోజునుండి మా అనుబంధం కోనసాగుతూ సాహిత్య పరంగా ఒకరికొకరం అభినందించుకునే వారమని గుర్తు చేశారు. మానవ దృక్పథం గల స్నేహశీలి అన్నారు తోలుత సభాధ్యక్షుడు పొట్లపల్లి మాట్లాడుతు పోకల చందర్ ఉండి ఉంటే ఈ సభలో జె డి ని ఎలా సభకు పరిచయం చేసె వారో ఆ మాటలు పలికే వరకు సభలో అందరూ గోళ్లున నవ్వారు. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకునే విధంగా కొన్ని నీతి వాక్యాలను తనదైన భాషతో ప్రతి ఉదయం గుడ్ మార్నింగ్ మెసేజ్లతో అందరినీ పలకరించేవారని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ చందర్ స్నేహ సౌభరాతృత్వ గుణగనాలను గుర్తుచేశారు. గౌరవ అతిథి ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆవోపా సంస్థకు చెందర్ చేసిన సేవలు మరువలేమని అన్నారు. నెల్లుట్ల రమాదేవి పుస్తక పరిచయం చేస్తూ వారిలో ఉన్న, సేవా తత్వం, నిండుతనం, రచయిత, ఉద్యోగి గునాలను విశ్లేశించారు. ఈ సభకు వ్యాఖ్యాతగా సీనియర్ జర్నలిస్టు పెండెం వేణుమాధవ రావు వ్యవాహరించారు. తెలంగాణ రాష్ట్ర అవోపా, అవోపా హైదరాబాదు సభ్యులు కీ.శే. పోకల చందర్ కుటుంబ సభ్యులు సంయుక్తంగా నిర్వహించిన ఈ సమావేశములో చందర్ కుటుంబ సభ్యులు నీల్ పోకల, రమ్య, దేవి, జి. మేఘణేశ్వర్, ఆర్. నమశ్శివాయ, పోలా శ్రీ ధర, కందికొండ శ్రీనివాస్, కట్ట రవి కుమార్, ఎన్. వెంకటేశ్వర రావు, చందర్ సహచర పూర్వ జిల్లా గవర్నర్ కె. గోవింద్ రాజ్, తమ్మీర లక్ష్మి నరసింహ రావు, కన్న పరశురాములు, హన్మకొండ లయన్స్ క్లబ్ సభ్యులు ఎస్. ఎం. రెడ్డి, ఆర్. రమణా రెడ్డి, కె. రమణయ్య, సత్యనారాయణ, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల తనిఖీలు



ఎల్లారెడ్డి పేట (**అరుణ ప్రభ న్యూస్** ) : ఎల్లారెడ్డిపేట మండలం లోని రాజన్నపేట గ్రామానికి వెళ్ళే రహదారిలో నిర్మించిన రాజరాజేశ్వర ఇండస్ట్రియల్ పారాబైల్డ్ రైస్ మిల్ ద్వారా కలుషిత నీరు,వ్యర్థాలు తమ పంట పొలాలకు వచ్చి పంటలకు నష్టం వస్తుందని గొల్లపల్లి గ్రామ రైతులు ఇచ్చిన ఫిర్యాదుతో రామగుండం కాలుష్య నియంత్రణా బోర్డు అధికారులు రైస్ మిల్లు పరిసరాలలో తనిఖీల చేశారు. రైస్ మిల్ నుండి వెలువడుతున్న నీటిని,వ్యర్థాలను సేకరించి పరీక్షలకు తీసుకు వెళ్ళినట్లు రైతులు తెలిపారు. ఈ తనిఖీలు,పరిశీలనలో రామగుండం పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ జ్యోతి తో పాటు స్థానిక రైతులు తిరుపతి, శ్రీనివాసు,శ్రీశైలం, రైస్ మిల్ యజమాన్యం పాల్గొన్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
సోమవారం - 28 - ఏప్రిల్ - 2025

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి (అరుణ ప్రభ న్యూస్ ) :గచ్చిబౌలి డివిజన్ గౌలీ దొడ్డిలో రాహుల్ నేమిల్ వారి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. నిరుపేదలు మెరుగైన వైద్యం చేయించుకోవాలంటే కార్పొరేట్ ఆసుపత్రులలో డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకునే స్థితిలో లేక చాలామంది పేదవారు ప్రాణాలు కోల్పోతున్నారని తెలుపుతూ. ఇలాంటి హాస్పిటల్ లు ముందుకు వచ్చి ఉచిత టెస్టులు, ఉచితంగా మందులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందిస్తున్న రాహుల్ ఆస్పత్రి యజమాన్యాన్ని అభినందిస్తూ ఈ ఉచిత వైద్య క్యాంపులో బీపీ, షుగర్, లివర్ టెస్ట్ కిడ్నీ టెస్ట్, కొలెస్ట్రాల్, ఐరన్ టెస్ట్ లాంటి ఉచితంగా టెస్టులు చేసి వాటికి అనుగుణంగా మందులు అందిస్తున్నారు కావున స్థానిక పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్పటల్ చైర్మన్ రాహుల్ గారిని వారి యొక్క సతీమణి నీలిమ, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ రాజు ని అభినందిస్తూ ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీతారామరాజు, కృష్ణరాజు , రమా, శోభ, వినయ్ ,శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ వైపే జనం చూపు

**చలో వరంగల్ రజోత్సవాలు సభ విజయవంతం**

**వరంగల్ సభకు శివంపేట్ లో ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**





శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : భారీ బహిరంగ సభ చలో వరంగల్ రజోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఉద్దేశంతో ఈనెల 27న శనివారం నాడు బి ఆర్ ఎస్ పార్టీ వాహనాల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించిన నరసాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మండల కేంద్రమైన శివంపేట్ లో గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించడం జరిగిందని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఆమె విమర్శించారు జనాలు రైతులు ప్రజలు టిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని ఆమె పేర్కొన్నారు మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ ఆధ్వర్యంలో భారీగా వివిధ వాహనాలలో ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు చలో వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు. కెసిఆర్ ప్రభుత్వం రైతులకు పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. చలో వరంగల్ సభ విజయవంతం అయిందని ఆమె చెప్పారు తరలివచ్చిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు శివంపేట మండలంలోని ఆయా గ్రామాల్లోనూ టీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేసి వివిధ వాహనాల్లో బహిరంగ సభకు తరలి వెళ్లారు ఆయా గ్రామాల్లోనూ పార్టీ జెండాలను ఆవిష్కరించిన వారిలో ఏదోలాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు మండల కో హెచ్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ కల్లూరు హనుమంతరావు . మేకల యాదిరెడ్డి. శభాష్ పల్లి లో మాజీ సర్పంచ్ రంగంపల్లి పార్వతి సత్యం. నాయకులు సత్యం. చెన్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రామచంద్ర గౌడ్ బోలా ఆంజనేయులు బిక్షపతి. ఎస్ ప్రభాకర్ రెడ్డి. మగ్దంపూర్ మాజీ సర్పంచ్ సోమా అశోక్. శివంపేట్ లో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. లక్ష్మీనయ్య. జెడ్పీ మాజీ సభ్యులు ఎండి మన్సూర్. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్. మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి లాయకు. దొంతి గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్ఐసి చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా. ఆయా గ్రామాల లోను పార్టీ జెండాలను ఆవిష్కరించి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు

## ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (అరుణ ప్రభ న్యూస్ ) : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ %ూజీ=% ఎనక్లేవ్ రోడ్డు లో గల శిరీష నర్సింగ్ హెూమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ క్యాన్సర్ స్క్రినింగ్ మరియు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన %ూూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ శిరీష నర్సింగ్ హెూమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ పరీక్ష మరియు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించడం చాలా అభినదించదగ్గ విషయం అని , కాలనీ వాసులకు, చుట్టుపక్కల పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం చాలా శుభపరిణామం అని %ూూజ% చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. క్యాన్సర్ మహమ్మారి మొదటి దశలో గుర్తించి సరైన వైద్యం అందిస్తే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది, పేద ,మధ్య తరగతి ప్రజలకు ఉచిత క్యాన్సర్ స్క్రినింగ్ పరీక్ష వలన ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, దీప్తి శ్రీ నగర్ ,%ూజీ=% ఎనక్లేవ్ పరిసర ప్రాంతాల్లో మధ్యతరగతి ,పేద ప్రజలు నివసిస్తున్నారు. అని ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఇక్కడి ప్రాంత ప్రజలకు దోహదపడుతుంది అని %ూూజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఇక్కడ ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు, రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,%జుజ+,జుచీ%, వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనియమని ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాల గొప్ప విషయం అని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని %ూూజ% చైర్మన్ గాంధీ కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు .మానవతా దృక్పతం తో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం గొప్ప విషయం అని %ూూజ% చైర్మన్ గాంధీ తెలియజేసారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని %ూూజ% చైర్మన్ గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కిరణ్ ,శిరీష మరియువైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి పాశుద్ధ్య కార్మికులకు 8000 రూపాయలు సహాయం అందజేసిన మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి



శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : మెదక్ జిల్లా శివంపేట మండలంలోని గుండ్లపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికులకు ఒక్కొక్కరికి 2000 చొప్పున ఎనిమిదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి చెప్పారు పేదలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన గుర్తు చేశారు పేదలను ఆదుకోవడమే తన లక్ష్యంగా దేవుని ఆశీస్సులతో ముందుకు పోతున్నానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి దుర్గారెడ్డి తిరుపతిరెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు



## భూ సమస్యలను మండల, డివిజన్ స్థాయిలలో చాలా సులభతరంగా పరిష్కరించాలని ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడించారు





రంగారెడ్డి జిల్లా(అరుణ ప్రభ న్యూస్ ) :శనివారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి షాద్ నగర్ నియోజక వర్గం కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో, నందిగామ లోని ప్రిన్స్ ప్యాలెస్ నందు నిర్వహించిన భూభారతి (ఆర్.ఓ.ఆర్ - 2025) నూతన చట్టం అవగాహన సదస్సులలో పాల్గొన్నారు. ముందుగా కాశ్మీర్ లోని పహల్గామ్ మృతులకు నివాళులు అర్పించిన సదస్సుజిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహనీయుడైన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి నాడు భూభారతి (ఆర్.ఓ.ఆర్ - 2025) నూతన చట్టం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ధరణిలోని సమస్యలను తీర్చడానికి అదే విధంగా రైతులకు భరోసా





కల్పించాలనేది ఈ కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మొదటి ఆర్.ఓ.ఆర్ చట్టం 1971 లో వచ్చిందని, 2020 లో వచ్చిన రెండవ ఆర్.ఓ.ఆర్ చట్టం ధరణి చట్టం అని, ధరణిలో కఠినమైన నిర్ణయాలు ఉన్నందున సమస్యలు తలెత్తడం జరిగినదని అన్నారు. మండల, డివిజన్ స్థాయిలలో భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త చట్టం ద్వారా భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భూ కమతాలకు భూదార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. నిర్దిష్ట గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఇది వరకు అమలులో ఉన్న ధరణితో పోలిస్తే, రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని అన్నారు. భూధార్ నెంబర్ కేటాయింపు వల్ల భూ ఆక్రమణలకు, అనవసర వివాదాలకు అవకాశం ఉండదని, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు, భరోసా లభిస్తుందని అన్నారు. భూముల రికార్డులలోని పొరపాట్లను పరిష్కరించేందుకు ధరణిలో అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కరించుకునే వెసులుబాటు కల్పిస్తూ నూతన చట్టంలో అవకాశం కల్పించారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను



అవగాహన చేసుకోవాలని తెలిపారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల ఆధునీకరణ చేస్తారని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నూతన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. 12-10-2020 నుండి 10-11-2020 వరకు పెండింగులో ఉన్న సాదాబైనామా దరఖాస్తులకు భూభారతి చట్టం ద్వారా క్రమబద్దీకరించుకునే అవకాశం ఏర్పడిందని, హై కోర్టు విధించిన స్టే ఉత్తర్వులు తొలగిన మీదట వీటిని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు.స్థానిక



శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఈ రోజు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో వేసి, ప్రతి రైతుకు ధరణిలో ఎదుర్కొన్న సమస్యలను, ఇబ్బందులను తీర్చడానికి నూతన ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతు ఆత్మ గౌరవం దెబ్బతినకుండా, రైతుకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేలా 15 నెలలు కూలకషంగా చర్చించి రూపొందించడం జరిగిందని అన్నారు. అందుకే రైతులందరు భూభారతి చట్టంలోని అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఈ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులలో షాద్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ లావణ్య దేవేందర్, వైస్ ఛైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు దేవేందర్, కరుణ సుదర్శన్, చంద్రకళ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీడీఓ అరుంధతి, ఆర్డీఓ సరిత, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్, తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ ఏ. డి. రాజారత్నం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

## కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్లను పంపిణీ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి (అరుణ ప్రభ న్యూస్ ) : చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ లో గల ఆల్ కైర్ కార్యాలయంలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో భాగంగా టైలరింగ్ , మెహింది డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి సర్టిఫికెట్ల ను పంపిణీ చేసిన %ూూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా %ూూజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేద , మధ్యతరగతి ప్రజలకు,మహిళలకు ఆర్థిక స్వాలంబన కై ఆల్ కైర్ సంస్థ ఎనలేని కృషి చేస్తుంది అని, వారిని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని %ూూజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. మహిళలకు టైలరింగ్ , మెహింది డిజైనింగ్, కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారికి జీవనోపాధి కల్పించడం వారి స్వశక్తి తో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్య తరగతి మహిళల జీవితాలలో వెలుగులు నింపిన వారు అవుతారు అని %ూూజ% చైర్మన్ గాంధీ కొనియాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఎవరి పై ఆధారపడకుండా స్వ శక్తి తో ఎదగాలని ,ఆర్థిక స్వాలంబన సాదించాలని, కృషితో జీవితంలో గొప్పగా రాణించాలని ఆకాక్షించారు. పేద మహిళలకు చేయూత నివ్వాలనే ఉద్దేశ్యంతో పేద మహిళలకి కుట్టు మిషన్లను , మెహింది డిజైన్, కంప్యూటర్ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయి అని, ఆల్ కైర్ సంస్థ సామజిక కార్యక్రమాలు చేయడం చాల అభినందనీయమని సమాజము కోసం సమాజ సేవలు చేయడం చాల గొప్ప విషయం అని ఆల్ కైర్ సంస్థ ను %ూూజ% చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరు సమాజం కొరకు చేయూతనందించాలని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొన్నారు.సామాజిక దృక్పథంతో సమాజ సేవచేయడానికి ముందుకురావడం అభినందించ దగ్గ విషయం అని,ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచారని ,సమాజం పట్ల సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరికి ఉండాలని %ూూజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మహ్మద్ ముబషీర్ అహ్మద్ సాహెబ్, మహమ్మద్ వకిల్ అహ్మద్ సాబ్, మహ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, యూసఫ్ పాషా, నజీర్ ఖాన్, అక్తర్ ఖాన్, జుబేర్ బేగ్, నరేందర్ బల్లా మరియు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

యం సి పి ఐ (యు)రాష్ట్ర నాయకులు పి భాగ్యమ్మ



శేరిలింగంపల్లి (అరుణ ప్రభ న్యూస్ ) : మియాపూర్ స్టాలిన్ నగర్ లో ఈరోజు తేది 27-04-2025 యం సి పి ఐ (యు) కార్యాలయం లో పార్టీ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ కామ్రేడ్ దార లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అమరవీరుల- అమర జీవుల చిత్రపటాన్ని పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు కర్ర దానయ్య పి భాగ్యమ్మ మాట్లాడుతూ ఆనాడు కామ్రేడ్ ఓంకార్ గారి నాయకత్వంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారు. వారి ఉద్యమ స్ఫూర్తితో యం సిపిఐ(యు) పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి అమరజీవి తాండ్ర కుమార్ హైదరాబాద్ పట్టణ ప్రాంతానికి వచ్చిన పేద ప్రజలను ఇండ్లు లేని బడుగు బలహీన వర్గాలను సమీకరించి ఎర్ర జెండాను ముందు పెట్టి అనేక ప్రజా ఉద్యమాలు చేసి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు అనేక ప్రజా పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు అది ఓర్వలేక దోపిడి వర్గ పాలకులు ప్రజా ఉద్యమాలపై కక్షగట్టి తాండ్ర కుమార్ పై అనేక కేసులు పెట్టి చిత్ర హింసలకు పాల్పడ్డారు. అలాగే వరంగల్ లో అనేక ప్రాంతాలలో యం సి పి ఐ (యు) పార్టీ ఆణిముత్యాలు లాంటి నాయకులను హత్య చేశారు. భౌతికంగా వారు దూరమైన,అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో వారి త్యాగాలు వృథా కాకుండా దోపిడి వర్గ నిర్మూలన కోసం ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ నాయకులు నాగభూషణ్, ఎం రాణి, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చలో వరంగల్ బి ఆర్ ఎస్ పార్టీ బహిరంగ సభకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**శివంపేట్ లో పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్**



శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : చలో వరంగల్ బహిరంగ సభకు టిఆర్ఎస్ పార్టీ పార్టీ సమావేశానికి ఆయా గ్రామాల నుంచి భారీ సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్య రెడ్డి చెప్పారు. మండల కేంద్రమైన శివంపేటలో వరంగల్ చలో బహిరంగ సభకు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అమలు చేయడంలో విఫలమైందని ఆమె ఆరోపించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి. జిల్లా జెడ్పి మాజీ సభ్యులు ఎండి మన్సూర్ ఎండి లాయకు. జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ చంద్ర గౌడ్. ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామచంద్ర గౌడ్ రంగంపల్లి పార్వతి సత్యం నరేందర్ ఎల్ఐసి చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా పత్రాల శ్రీనివాస్ గౌడ్. ఆర్ వెంకటేశం. బోల ఆంజనేయులు. కల్లూరు హనుమంతరావు ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు తదితరులు తరలి వెళ్లారు

## డిండి నుండి వరంగల్ సభకు బయలుదేరిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



డిండి,(అరుణ ప్రభ న్యూస్ ) : ఆదివారం నిర్వహించబడిన టిఆర్ఎస్ రజతోత్సవ సభకు దిండి మండల కేంద్రం నుండి ఆదివారం ఉదయం పార్టీ శ్రేణులు బయలుదేరారు. రాజీవ్ చౌరస్తాలో పార్టీ పతాకాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు ఎగురవేశారు.

టిఆర్ఎస్ జిల్లా నాయకులు వడిత్య రమేష్ నాయక్ జండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాఘవాచారి, పున్న లింగమయ్య, బల్ముల తిరుపతయ్య రషీద్,

బాసిత్, గుర్రం సురేష్ ,గొడుగు శ్రీశైలం , కా సుల ఐలేష్ ,గొడుగు రాజు, బిక్కుమాండ్ల వినోద్ ,జూలూరు వెంకటేష్,

జయ వర్ధన్, పీర్ మహమ్మద్, జైపాల్ నాయక్ ,తుమ్మల మాధవరెడ్డి, కటికర్ల కర్ణాకర్, జంతుక రేనయ్య టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితునికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన మాజీ జెడ్పీటిసి మహేష్ గుప్తా

శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేటకు చెందిన సోమసాని లక్ష్మీ కుమారుడైన మహేష్ కాలు విరగడంతో కుటుంబాన్ని పరామర్శించే సానుభూతి వ్యక్తం చేసి మాజీ జడ్పిటిసి మహేష్ గుప్త ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## మేడే కార్యక్రమాలను విజయవంతం చేయండి -ఏ ఐ టీ యూసి మే డే పోస్టర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్**




కుత్బుల్లాపూర్, **(అరుణ ప్రభ న్యూస్ )** : 139వ మేడే దినోత్సవం సందర్భంగా షాపూర్‌నగర్ హమాలీ అడ్డ వద్ద మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్మికులు మేడే కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొని దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కే స్వామి నేతృత్వం వహించగా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జరుపుకునే ఏకైక దినోత్సవం మేడే. నేడు కార్మికులు ఎనిమిది గంటల పని హక్కు, సమానత్వం, కనీస వేతనాలను పొందగలిగారు అంటే, అది చికాగోలో కార్మికులు చేసిన మేధావి పోరాట ఫలితమే," అని పేర్కొన్నారు. ప్రస్తుతం పాలకులు కార్మికులపై ఒత్తిడి పెంచి, పని గంటలు పెంచి, ఉద్యోగ భద్రతను తగ్గిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ-ఆరెస్సెస్ పాలనలో మేడే స్ఫూర్తిని వక్రీకరించి కార్మికుల హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సమాజంలో అసమానతలు పెరగకుండా కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహా రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు గుర్రప్ప, శేఖర్ రెడ్డి, జార్జ్, మహేష్, కే శ్రీనివాస్, రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా



శివంపేట **(అరుణ ప్రభ న్యూస్ )** : శివంపేట గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా చెప్పారు. పార్టీలకు అతీతంగా తన సొంత డబ్బుతో కొంత దూరం వరకు సిసి రోడ్డు వేయించడం జరిగిందని తన సొంత డబ్బులు 1,75,000 సిసి రోడ్ వేసి ప్రమాదాలకు నివారణ కోసం చర్యలు తీసుకోవడం జరిగిందని మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా చెప్పారు మండల కేంద్రమైన శివంపేట ప్రధాన రహదారి నుండి గ్రామానికి వెళ్లే రోడ్డు ఎత్తు వంపుగా ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి అన్న విషయాన్ని గుర్తించి మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా తన సొంత డబ్బులతో ఈ రోడ్డును పెంచేది ఎందుకు సిసి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు ప్రమాదాలు జరగకుండా కోసమే ఈ రోడ్డు వేయించడం జరిగిందని ఆయన చెప్పారు ఆయన వెంట మాజీ సర్పంచ్ పి శ్రీనివాస్ గౌడ్ నాయకులు లక్ష్మీ నరసయ్య ఆర్ వెంకటేశం ఎం రాజు నాయకులు తదితరులు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన" డాక్టర్ రాజేష్ నాయక్"

**కాంగ్రెస్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ రాజేష్ నాయక్**

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**



**(అరుణ ప్రభ న్యూస్ )** : తొర్రూరు మాజీ సర్పంచ్ డాక్టర్ రాజేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వారితోపాటు మాజీ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,అలాగే మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వెంకటేష్ చౌహన్, పీర్జాదిగూడ 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్లు సుభాష్ నాయక్,అనంతరెడ్డి,బుచ్చయ్య యాదవ్,బండారి రవీందర్,మహేష్,అంజిరెడ్డి.కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి సీనియర్ నాయకులు పాశం రాజు జైహింద్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ నాయక్,దేవ్ సింగ్ నాయక్,మనిరాం నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రాజేష్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

## తుర్కయాంజల్ మున్సిపాలిటీలో.. అక్రమ నిర్మాణాల జోరు..

**పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు**

**తూతూ మంత్రంగా నోటీసులు, మరి కూల్చివేతలేప్పుడు?**

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి...**



రంగారెడ్డి జిల్లా:**(అరుణ ప్రభ న్యూస్ )** : అక్రమ కట్టడాలకు తుర్కయాంజల్ ప్రాంతం అడ్డాగా మారింది. ఎటువంటి అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలకు తోడుగా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. సంబంధిత తుర్కయంజాల్ మున్సిపాలిటీ టౌన్లోనింగ్ అధికారులకు మామూళ్లు అందిస్తే చాలు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. ఒకవేళ మామూళ్లు ఇవ్వకుంటే మాత్రం కన్నెర్ర చేస్తారు.. ఎక్కడ లేని నిబంధనలను అమలు చేసేందుకు చేయని ప్రయత్నాలు ఉండవు. వారికి రావాల్సిన మామూళ్లు అందిస్తే శాంతిస్తారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ వార్డు లో గౌడ్ సంఘం బిల్డింగ్ ఎదురుగా చేపట్టిన భారీ వాణిజ్య షెడ్డు నిర్మాణం విమర్శలకు తావిస్తున్నది. ఇదే కాకుండా రాగన్నగూడ సాగర్ హైవే అనుకుని యదేచ్ఛగా అక్రమశిల నిర్మాణం జరుగుతుంది ఆ షెడ్డు ప్రారంభ దశ నుంచి అధికారులకు తెలియజేసిన షెడ్డు పూర్తయ్య వరకు కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు,అయితే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు, అక్రమ నిర్మాణాల నిరోధక కమిషనర్, టౌన్లానింగ్ తదితరులు ఏమీ చేస్తున్నారు? అంటే ఎక్కడా సమాధానం లేదు. ఈ విషయాలపై ఉక్కుపాదం మోపాల్సిన తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు అని స్థానికులు వాపోతున్నారు. ఇక అక్రమ నిర్మాణాల జోరు పెరిగిందని.. అంతేకాకుండా ఒక్కో నిర్మా ణదారుని నుంచి భారీగానే దండుకుంటూ ఆక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్నట్లు విమర్శలున్నాయి. ఈ ఆక్రమ షెడ్డు నిర్మాణాన్ని కూల్చివేసి, తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు అక్రమ వాణిజ్య షెడ్ పై చిత్త శుద్ధి చాటుకోవాల్సి ఉన్నది. అయితే ఏం చేస్తారో చూద్దాం? అంటున్న స్థానిక ప్రజలు



## శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి పానుగంటి పర్వతాలు




శేరిలింగంపల్లి **(అరుణ ప్రభ న్యూస్ )** : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని. టెలికాం నగర్. ఇజ్జత్ నగర్. ఆదిత్య నగర్. శాఖల మహాసభలు. ఈరోజు. శేర్లింగంపల్లి మండల కార్యాలయం. ఇజ్జత్ నగర్ లో. ఉదయం 11 గంటలకు మొదలు. అయ్యి. నాలుగు గంటలకు ముగించుకున్నారు. ఈ మహాసభలకు. రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్.పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథులుగా పాల్గొని. మాట్లాడుతూ. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి. 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పేదలు ఇప్పటికి ఇల్లు లేని ప్రజలు ఎంతోమంది ఉన్నారు. మెరుగైన విద్య . వైద్యము. ప్రజలకు అందకా ఎంతోమంది నిరాశలు ఉన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు. శేర్లింగంపల్లిలో అలుపు ఎరుగని పోరాటాలు చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారూ శేర్లింగంపల్లి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ శేర్లింగంపల్లి ప్రజలకు మౌలిక వసతులు లేక. ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు వాటి సాధనకు ఉద్యమిస్తామని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఒక ఉద్యమాల పార్టీగా నిలబెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే చంద్ యాదవ్. ప్రజానాట్యమండలి జిల్లా సమితి సభ్యులు కే సుధాకర్. కె లక్ష్మమ్మ మహిళా సమైక్య మండల కార్యదర్శి. కే నరసింహారెడ్డి బిఓసి జిల్లా కార్యదర్శి. కే కాసిం ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్ ఎం వెంకటేష్ బి నారాయణ.రఘు కృష్ణ చంద్రమ్మ.ధర్మ తేజ.నితీష్. ఎస్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాద దాడులను ముక్తకంఠంతో ఖండించండి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్**



కుత్బుల్లాపూర్,**(అరుణ ప్రభ న్యూస్ )** : పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదులు కాశ్మీర్‌లో పెహల్గాం ప్రాంతంలో జరిపిన దాడిని సిపిఐ తీవ్రంగా ఖండించింది. దాడిలో అమరులైన జవాన్లకు నివాళి అర్పిస్తూ, సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ, "ఉగ్రవాద దాడులు మానవత్వాన్ని మటుంచే చర్యలు. భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు మత రాజకీయాలను పక్కనబెట్టి ఉగ్రవాదాన్ని గట్టిగా ఖండించాలి," అన్నారు. కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని ఉగ్రవాద మూలాలను నాశనం చేయాలని డిమాండ్ చేశారు. "దేశ భద్రతా లోపాలను గుర్తించి, సైనికుల సంఖ్యను పెంచాలని, మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను రాజకీయం చేయకుండా అందరూ భారతీయులమే అన్న భావన పెంపొందించాలి," అని ఉమామహేష్ అన్నారు. ఇటీవల గోడిమీడియా, కొన్ని యూట్యూబ్ ఛానల్స్ అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని, ప్రజల్లో భయం కలిగించే బదులు నిజమైన సమాచారం అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని హెచ్చరించారు. "ఈ దాడి ఒక్క మతంపై మాత్రమే కాదు, భారతదేశం మొత్తం పైన జరిగిన దాడిగా భావించి, దేశ ప్రజలు ఐక్యంగా ఉండాలి," అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, యువజన సమైక్య కార్యదర్శి వెంకటేష్, సిపిఐ నాయకులు రాములు, కే వెంకటేష్, ఇమామ్, నరసింహ, శ్రీకాంత్, సామెల్, రవి, యాదయ్య, ఆశప్ప, సత్యనారాయణ, జంబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదవారికి భరోసా



**(అరుణ ప్రభ న్యూస్ )** : బొల్లిగూడెం లో నివాసం వుండే పోలిశెట్టి లూర్దు మేరీ అనారోగ్య కారణాల వలన ఆసుపత్రి లో చికిత్స చేపించుకోలేని పరిస్థితి లో విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడతం లోకేష్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 52000/- రూపాయల చెక్ ని వజ్రెష్ యాదవ్ గారి చేతుల మీదుగా మేరీ కుటుంబానికి అందించడం జరిగింది,పడతం లోకేష్ చొరూవతో ఆర్థిక సహాయం అందడం వల్ల కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పోగులు నర్సింహా రెడ్డి, దానగాళ్ల యాదగిరి, విశ్వం గుప్తా, జయకృష్ణ, కుషుడు, ఎలిగేటి దేవేందర్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం: చేపూరి శంకర్ ను ఘనంగా సత్కరించిన గౌరవ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న



వనస్థలిపురం, : ఎల్బీనగర్ నియోజకవర్గం **(అరుణ ప్రభ న్యూస్ )** : వనస్థలిపురం డివిజన్ లో జరిగిన రక్తదాన శిబిరంలో గౌరవ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న రక్తదాతలందరికీ పాద నమస్కారాలు అర్పించారు. "బర్త్‌డేలు ఆడంబరంగా చేయకుండా, సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తున్న చేపూరి శంకర్ నిజంగా అభినందనీయులు," అని ఆయన అన్నారు. ఒక నెలలో మూడు రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీబీ అధికారి కాశిరెడ్డి మాట్లాడుతూ, "రక్తదానం ప్రాణదానం. ఇది ఇతర దానాల కంటే ఎంతో గొప్పది. మనం ఇచ్చిన ఒక్క రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదు," అని తెలిపారు. "చేపూరి శంకర్ గారు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. యువతకి స్వచ్ఛంద సేవ చేసే మార్గాన్ని చూపిస్తున్నారు," అని కాశిరెడ్డి కొనియాడారు. సభాధ్యక్షులు డాక్టర్ కొయిా కోటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఈ పార్కు ఇప్పుడు పవిత్రమైన స్థలంగా మారింది. రక్తదానం అందరికీ అత్యంత గొప్ప దానం," అని అన్నారు. "చేపూరి శంకర్ తరచుగా రక్తదాన శిబిరాలను నిర్వహించి ప్రజలకు సేవ చేస్తున్నారు," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైదేవీ నగర్ కాలనీ వాసులు, ముద్దం రామ్ చందర్ గౌడ్, చేపూరి సునీత, అంజపల్లి నాగమల్లు, ట్రాఫిక్ సీఐ కట్ట బాలరాజు, డిస్టిక్ మేనేజర్ ఎస్ నాగేశ్వరరావు, కాలనీ అధ్యక్షులు శ్యామ్ గౌడ్, డాక్టర్ వి గన్న, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చేపూరి రాజు, జేఏసీ చైర్మన్ చెన్నాన్నోజు శ్రీనివాస్ చారి, విజయ్, అబ్దుల్ గని, ఈ వెంకటేశ్వర్లు, రాము, మల్లారెడ్డి, ప్రదీప్, కరుణ, సంతోష్, సొసైటీ సభ్యులు చేపూరి సునీత, జగడం సుజాత, యోగిత, బన్నీ, సందీప్, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ అనిల్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాకుల జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ఆలయ ఈఓ కలకోట వేణుగోపాల్



మరిపెడ **(అరుణ ప్రభ న్యూస్ )** : : కోరిన కోర్కెలు తీర్చిభక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతున్న శ్రీ మాకుల శ్రీ వేంకటేశ్వరస్వామి జాతర దేవుని దయతో విజయవంతమైందని మాకుల వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఈఓ కలకోట వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతరను అందరి సహాయ సహకారాలతో విజయవంతం చేయగలిగామని, జాతర ఏర్పాట్లు,నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.విధి నిర్వహణలో సహకరించిన పోలీస్,మున్సిపల్, రెవెన్యూ,ఆరోగ్య,విద్యుత్ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పూజారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జారత విజయవంతం చేశారని తెలిపారు. జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" పాదయాత్ర

**సంవిధాన్ కో బచావో.. బీజేపీ కో హటావో**







కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) : రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది గంట కేసముద్రం మండలం పరిధిలో ఆదివారం కాట్రపల్లి గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ మరియు ఎంపీ పోరిక బలరాం నాయక్,డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్లే యాకాబ్రాం ఆధ్వర్యంలో కాట్రపల్లి గ్రామంలో నిర్వహించిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" పాదయాత్రలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఈ సందర్భంగా సంజీవ రెడ్డి, నాగేశ్వర్ రావు,మాట్లాడుతూ దేశ ప్రజలకు సమానహక్కులు సమన్యాయం కల్పించాల్సిన కేంద్రపాలకులు,రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాల రాస్తున్నారన్నారు.ఇలాంటి తరుణంలోనే రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉందన్నారు.రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అన్నారు... కుల,మత,ప్రాంత,లింగ,ధనిక,పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు కల్పించిన ఈ గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.. బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం చాలా బాధాకరం అన్నారు.. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు.సంవిధాన్ కో బచావో.. బీజేపీ కో హటావో అంటూ నినాదాలిచ్చారు.. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్,మాజీ పీఏసిస్ చైర్మన్ బండారు వెంకన్న, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,పాల్వాయి వెంకట్ రెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి,పోలేపాక నాగరాజు,దామరకొండ ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్ యాదగిరి,కాట్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి సునీత,మాజీ సర్పంచ్ జల్లే సుమలత,గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్,మాజీ ఉప్పసర్పంచ్ వెంకన్న,కనుకుల రాంబాబు,తరాల సుధాకర్, బోడ విక్కి,శగంటి యాదగిరి,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు....

## కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి..




కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) : జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి. ఆదివారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపురం లో ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం సంఘం సమావేశం నిర్వహించడమైనది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడులను మార్చి కార్మికులకు ఉరితాల్లుగా మారే నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మిక సంఘాలను విచ్చినం చేయడానికి పూనుకుందని అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా 8 గంటల పని దినాన్ని12 గంటలకు పెంచి కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేసి కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే లో కార్మికులందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగ గుడెల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా జల్లంపల్లి సుధాకర్,కార్యదర్శిగా జల్లంపల్లి శ్రీను (చోటు), ఉపాధ్యక్షులుగా గుండె యాకన్న,కోశాధికారిగా పట్ల సురేష్,సహాయ కార్యదర్శులుగ గుండె రామచంద్రు,మిట్ట కడుపుల జీవన్, రెడ్డి జెల్లంపల్లి సాయిబాబా మరియు ముఖ్య సలహాదారులుగా జెల్లంపల్లి శ్రీనును మరియు కమిటీ సభ్యులుగా జెల్లంపల్లి బిక్షపతి, జెల్లంపల్లి మనోజ్, కొంగరి అర్జున్,జెల్లంపల్లి నాగరాజు,జెల్లంపల్లి లక్ష్మణ్, జల్లంపల్లి నాగరాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తో సమావేశం అయిన శాంతి చర్చల కమిటీ నేతలు.



**(అరుణ ప్రభ న్యూస్ )** : మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని ముఖ్యమంత్రి ని కోరిన నేతలు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ శాంతి చర్చల కమిటీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి గారు.. నక్సలిజాన్ని మా ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప శాంతిభద్రతల అంశంగా పరిగణించదు.. గతంలో నక్సలైట్ల తో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డి కి ఉంది. ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు , సూచనలు తీసుకుంటాం.. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటాం..

## కాట్రపల్లిలో బి అర్ ఎస్ జెండా ఘనంగా ఆవిష్కరణ



కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్ ) : రజతోత్సవ సభకు సభకు కదిరిన బిఆర్ఎస్ శ్రేణులు కేసముద్రం మండలం ఆదివారం ఉదయం 25 సంవత్సరాల రజతోత్సవ సభకు కాట్రపల్లి గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ముగించుకొని వరంగల్ రజోత్సవ కార్యక్రమానికి బయలుదేరిన కాట్రపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బయలుదేరారు.ఇట్టి కార్యక్రమం లో కే టీ ఆర్ సేన మండలం అధ్యక్షులు కొండపల్లి రాకేష్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎదురబోయిన సూరయ్య, ఉప అధ్యక్షులు బొంత వెంకన్న,మాజీ సర్పంచ్ జల్లే సైదామ్మ రవీందర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాలొగొన్నారు...

## ఇంటర్ లో రాష్ట్ర ర్యాంక్ సాధించిన తరుణ్



కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) : విద్యార్థిని సన్మానించిన గంట సంజీవరెడ్డి కేసముద్రం మండలం ఆదివారం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి కారుపోతుల తరుణ్ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం 991/1000 రాష్ట్రస్థాయిమార్కులు సాధించిన తరుణ్ ను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఘనంగా విద్యార్థిని సన్మానించడం జరిగింది.తను మాట్లాడుతూ రాబోవు కాలంలో నీకు మంచి భవిష్యత్తు ఉంది తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు కాబట్టి వారి శ్రమను వృధా చేయవద్దు అని సంజీవరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ చంద్రశేఖర్ వేద ప్రకాష్ శేఖర్ నరేందర్ గండి సాయి బాలకృష్ణారెడ్డి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో బీఆర్ఎస్ పార్టీ 25వ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహణజై బీఆర్ఎస్ - జై తెలంగాణ



(అరుణ ప్రభ న్యూస్) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ 25వ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా మాజీ ఎంపీటీసీ మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. డివిజన్ ప్రజల ఉత్సాహం మధ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొని జెండా ఆవిష్కరణను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

## ఆర్యవైశ్యుల కొవ్వొత్తుల ర్యాలీ




జనగామ/జఫర్ఘడ్(అరుణ ప్రభ న్యూస్) : పహల్గాం ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం ఆర్యవైశ్యులు జఫర్ గడ్ లో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.శనివారం రాత్రి ఆర్యవైశ్య సంఘం నుండి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీని గాంధీ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగించారు.ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మశాంతి కోసం గాంధీ విగ్రహం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం వైశ్య సంఘం మండలశాఖ అధ్యక్షులు అంచూరి యుగందర్ మాట్లాడుతూ.. 26మంది టూరిస్టులను ఉగ్రమూకలు కాల్చి చంపిన ఘటన ప్రతి భారతీయున్ని కలిచివేసిందని,ఉగ్రవాదులు ఎక్కడ దాగి ఉన్ననూ,వారిని పట్టుకొని బహిరంగంగా ఉరితీయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం ప్రతినిధులు దాంశెట్టీ సోమన్న,ఇమ్మడి అశోక్ ,గందె సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్,దొడ్డ రాజ్ కుమార్,బజ్జూరి సుధీర్,బెలిదె హరిశంకర్,పాలకుర్తి రాజన్న,చందా సంతోష్,పట్టూరి శ్రీధర్,బజ్జూరి రాజు,బజ్జూరి రమేష్,అంచూరి ప్రశాంత్,పట్టూరి శ్రీనివాస్,బజ్జూరి సంతోష్,అంచూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జఫర్ఘడ్ లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం




జనగామ/జఫర్గడ్ (అరుణ ప్రభ న్యూస్) : ఆకలితో ఉన్నవారికి కడుపు నింపినట్లయితే సమాజం బాగుటుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యుగందర్ పేర్కొన్నారు.జఫర్ గడ్ మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సోమేశ్వర్ అశోక్ శ్రవణ్ కుమార్ రమేష్ నాగరాజు సీతారాములు.చల్మయ్య హరి శంకర్ మురళి.సుధీర్.చిన్న భద్రయ్య.రమేష్. ప్రశాంత్ సతీష్ కృష్ణ పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం (తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అనుబంధం) సన్నాహక సమావేశం



మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీకమిటీ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమర్తపు మురళి గారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల నుండి పద్మశాలి కుల బాంధవులు సంఘ నాయకులు అభిమానులు హాజరయ్యారు.ఈ సమావేశంలో ముందుగా కాశ్మీర్ పహెల్గాం లో ఉగ్రవాద ముష్కర్ల దాడి లో 26 మంది ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు.అనంతరం వివిధ మండలాల నుండి గ్రామాల నుండి విచ్చేసిన కుల బాంధవులు తమ తమ సమస్యలు,కులానికి కులం కుశంగా పనిచేసే విధంగా ఉండాలని మన సంఘం పదిమందిలో చెప్పుకునే విధంగా ఉండాలని మన సంఘాన్ని ఆదరించే విధంగా అభిమానించాలని,మన సమస్యలను మనమే పరిష్కరించుకొని ప్రభుత్వ నుండి మనకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు మరియు మన కులానికి ఉండబడినటువంటి చేనేత హైన్లూమ్స్,పవర్ లూమ్స్,చిన్నపాటి పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించి మన కుటుంబాల్లో వెలుగులు నింపే విధంగా కృషి చేయాలని తమ తమ సలహాలు అందించారు.అదే విధంగా మన కమ్యూనిటీ పరంగా ఒక వివాహ వేదికను ఏర్పాటు చేయాలని మరియు చేనేత ల పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా,ప్రతి మండలానికి కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తారని,మన కులదైవమైన మార్కండేయ దేవాలయం నిర్మించుకొనుట కొరకు తమ వంతుగా స్థల సేకరణ చేస్తే మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా అధ్యక్షులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మన పద్మశాలి ప్రాంత సంఘానికి దాదాపుగా 400 కోట్ల రూపాయల,స్విఫ్ట్ ఫండ్ రుణాలు మాఫీ చేసిందని,గత ప్రభుత్వాలు ఏమి చేయకున్నా మన కులాల్ని పక్కన పెట్టినా కూడా ప్రస్తుత ప్రభుత్వం మా కులానికి ఎంతో ప్రాముఖ్యతనిస్తుందుకు క్యాబినెట్ మంత్రులకు, తెలంగాణ ఎంపీలకు, ఎమ్మెల్యేలకు ఆ సంఘం తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఇకముందు మా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులకు మున్ముందు ప్రభుత్వం నుండి మాకు వివిధ ఇన్స్టిట్యూషన్లలో చదువుకొని ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకాల అందించాలని, డబల్ బెడ్రూంలో,పెన్షన్లు, రాజీవ్ యువ వికాస్ పథకం కూడా మా కుల సంఘానికి ప్రాధాన్యతను అందిస్తుందని అన్నారు.సన్నాహక సమావేశం అనంతరం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా పూర్తి కమిటీని నిర్ణయించడం జరిగింది. అధ్యక్షులు చిలక మారి వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాల సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నరసయ్య, కోశాధికారి బొమ్మ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వనపర్తి వెంకటేశ్వర్లు (గుర్తు మండలం),కారంపొడి ఉపేందర్ (మరిపెడ),మామిడాల శ్రీనివాస్ (కేసముద్రం),వంగ అమరేందర్ (తొర్రూర్),దేవరశెట్టి మల్సూర్ (కొరవి) కార్యదర్శులు,నామని సదానందం (గూడూరు), వెల్దండ వేణు(కొత్తగూడ), బుధారపు రమేష్ ముఖ్య సలహాదారులు మాద శ్రీనివాస్(డోర్నకల్), వేముల యాకాంబ్రాం (గూడూరు), ముల్క కృష్ణమూర్తి (మహబూబాబాద్),గుండ మార్కండేయ తొర్రూర్ గా ప్రకటించారు.అనంతరం జిల్లా అధ్యక్షులను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మల్సూర్,వెల్దండి వేణు, పరికపండ్ల అశోక్, ఆదినారాయణ,కొమ్మకుల రాజేశ్వర్,నామాని సదానందం,భాస్కర్,రాపాక కృష్ణ,తాటిపాముల రవి, శ్రీనివాస్,బుధారపు రమేష్,బాసిన శ్రీనివాస్ , బాల్నే సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు కథలు తెప్పే రోజులు రావాలి !

**(27 ఏప్రిల్ "జాతీయ కథలు చెప్పే దినోత్సవం" సందర్భంగా)**




(అరుణ ప్రభ న్యూస్) : కథలు చెప్పడం అనాదిగా వస్తున్న సదాచారం. చిన్నతనంలో పిల్లలు అన్నం తినడానికి మారాం చేస్తే "అనగనగా ఒక రాజు" అంటూ నీతి కథలు చెప్పేవాళ్లు. అమ్మ, నాన్న, తాత, నాన్నమ్మ లేదా అమ్మమ్మలు కథలు చెబితే జోలపాట వలె వింటూ నిద్రలోకి జారుకునే వారు చంటి పిల్లలు. అమ్మమ్మ కథలు పిల్లల జీవితాలను మార్చుతాయని సామెత కూడా ఉన్నది. నేటి డిజిటల్ యుగంలో కథలు చెప్పే ఓపిక పెద్దలకు, కథలు వినే శ్రద్ధ పిల్లల్లో క్రమంగా తగ్గుతోంది. అన్ని వయస్సుల వారికి కథలు వినడం చాలా ఇష్టంగా ఉండేది. ముఖ్యంగా పిల్లలు నీతి కథలు, నాటి చందమామ కథలు, అలనాటి బాలమిత్ర కథలు వినడానికి ఆసక్తి చూపే వారు. నాటి ఉమ్మడి కుటుంబాల్లో తాతలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు ఆయా కుటుంబాల్లోని పిల్లలు, యువతకు రామాయణ మహాభారత కథలను ఆసక్తికరంగా వివరించే వారు. ఆ కథలను జీర్ణించుకున్న పిల్లలు తమ మనో విస్తృతిని పెంచుకుంటూ సన్మార్గంలో నీతి నియమాల చట్రంలో గౌరవంగా జీవించే ప్రయత్నాలు చేసేవారని మనకు తెలుసు. తరతరాలుగా కథలు ఒకరి నుంచి మరొకరికి చెప్పబడుతూనే ఉన్నాయి, విలువల బోధనలు జరుగుతూనే ఉన్నాయి. ఇలా రాబోయే తరానికి జీవన విలువలను పరిచయం చేయడానికి కథలు చెప్పడం ఎంత ముఖ్యమో తెలపడానికి ప్రతి ఏట ఏప్రిల్ 27న "జాతీయ కథలు చెప్పే దినోత్సవం" లేదా "నేషనల్ టెల్ ఏ స్టోరీ"ని పాటించడం ఆనవాయితీగా మారింది.



**కథలు వినడం, చెప్పడం వల్ల పలు ప్రయోజనాలు:**

కథలు అనేక రకాలుగా ఉంటాయి. మనం ఒక పుస్తకం చదివి లేదా మన అనుభవం నుంచి తెలుసుకొని మరో తరానికి చెప్పడం పెద్దల బాధ్యత అని మరువరాదు. చిన్నతనంలో విన్న పిల్లలు కథలు చెరగని ముద్రలు వేస్తూ జీవితాంతం వారికి మార్గనిర్దేశనం చేస్తాయి. మన బంధువుల్లో లేదా మిత్రుల కుటుంబాలకు చెందిన పిల్లలు, యువతతో నీతి కథలు పంచుకోవడం ఒక సదాచారమే కాదు అది వారి జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. కథలు చెప్పడం వల్ల చెప్పిన వారికి, విన్న వారికి మధ్య సత్సంబంధాలు నెలకొంటాయి. అమెరికాలో ప్రారంభమైన "జాతీయ కథలు చెప్పే దినం" సందర్భంగా ప్రజలు కథలు ఇతరులకు పంచుకోవడం వల్ల భావోద్వేగాల నియంత్రణ కమ్యూనికేషన్, క్రియేటివిటీ, అవగాహన, ఆత్మవిశ్వాసం, మనో విస్తృతి, ఒకరినొకరు కనెక్ట్ కావడం, సామాజిక వాతావరణం సృష్టించడం, ఆలోచనాశక్తి పెరగడం, విమర్శనాత్మక ఆలోచనలు ప్రోత్సహించబడడం, భాషపై పట్టు, ప్రేరణ, కొత్త పరిచయాలు, సృజనాత్మక, వినడమనే సుగుణం, సంస్కృతీ వారసత్వాల వితరణ, వాక్కు, కొత్త ఆలోచనలు పురుడు పోసుకోవడం, దయ/సహానుభూతి, ఆశావహ దృక్పథం, ప్రపంచాన్ని చూసే దృక్కోణం, ఇతర నైపుణ్యాలు లాంటివి పెరుగుతాయి.

**మౌఖిక కథల నుంచి ఏఐ కథల వరకు..:**

కథలు చెప్పడంలో మౌఖిక, డిజిటల్, దృశ్య, వ్రాతపూర్వక రూపాలు ఉన్నాయి. సినిమాలు, పుస్తకాలు, కవితలు, పాటలు, పెయింటింగ్‌లు కూడా కథలు చెప్పే రూపాల్లోకి వస్తాయి. మౌఖిక కథలు చెప్పడం అంటే పురాణ పద్యాలు, శ్లోకాలు, ప్రాసలు, పాటలు లాంటి రూపాలు ఉండవచ్చు. కథలు చెప్పడం పట్ల మక్కువ ఉంటే అనేక కెరీర్ అవకాశాలు (స్క్రీన్ రైటర్, సృజనాత్మక రచయిత, సినీ దర్శకులు, వీడియో గేమ్ రచయితలు, కంటెంట్ స్ట్రాటజిస్టులు, పాడ్‌కాస్ట్ నిర్మాతలు, స్టోరీబోర్డ్ కళాకారులు, యానిమేటర్స్ లాంటి) కూడా ఉంటాయి. ఒకప్పుడు మనుషులు మాత్రమే చెప్పే కథలను నేడు ఏఐ విప్లవంతో ఆసక్తికరంగా, ఆకర్షణీయంగా చెప్పడం చూస్తున్నాం. సాంకేతికత, సృజనాత్మకత కలయికతో ఏఐ తన పరిధిని విస్తరిస్తోంది. ఇది మరింత గొప్ప, వైవిధ్యమైన కథనాలకు దారి తీస్తున్నది. తల్లితండ్రులు, పెద్దలు తమ డిజిటల్ ప్రపంచపు నీలి తెరల్లోంచి కొంత సమయం తీసుకొని తమ పిల్లలకు కథలు చెప్పడానికి వెచ్చించాలి. పిల్లల్లో వినే కళను కూడా పెంచండి. నేటి పెద్దలు కొంత వరకు తమ పిల్లలకు కథలు చెప్పడం నేర్చుకోవాలి. కథలను వింటూ ఎదిగిన పిల్లల వ్యక్తిత్వం ఇతర పిల్లల కన్న విలక్షణంగా ఉంటుందని గమనించాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## ముస్లిం షాది ఖానా మండల కమిటీ ఎన్నిక






కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్) : అధ్యక్షులుగా మహమ్మద్ రజాక్ ఖాన్ ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ రఫీ కోశాధికారిగా ఎండి తాజుద్దీన్ ఆదివారం కేసముద్రం మండల ముస్లిం సోదరులు అందరు మమేకమై ఉర్దూ ఘర్ మరియు మండల షాది ఖాన కమిటీని ఆదివారం స్థానిక సమత స్కూల్ ఉప్పరపల్లి రోడ్ నందు సమావేశమై మండల కమిటీ ఎన్నుకున్నారు... ఇట్టి మండల కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రజాక్ ఖాన్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎస్కె అమీర్ (విలేజ్),షేక్ జలాల్ శరీఫ్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జలీల్ (అమీనపురం),సయ్యద్ నాగుల్ మీరా(పెనుగొండ),ఆటో జానీ (అర్పణపల్లి),ఎండి అమీర్(ఉప్పారపల్లి),.. ప్రధాన కార్యదర్శులుగా మొహమ్మద్ రఫీ (మాజీ ఉప సర్పంచ్),ఎండి మెయిన్, (అమీనపురం) సహాయ కార్యదర్శులుగా ఎండి బాషా (కల్వల),ఎండీ షాజహాన్, (కోరుకొండపల్లి),చాంద్ పాషా (అర్పణపల్లి),ఎండీ నురోద్దీన్,కోశాధికారి గా ఎండి తాజుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా, ఎండి నజీర్,ఎండి జకీర్,షేక్ నజీర్( మాజీ కో ఆప్షన్ సభ్యులు) యాకూబ్, డిష్,ఎండి రఫీ,మొహమ్మద్ షబ్బీర్ (బ్యాటరీ),సయ్యద్ నాగుల్ మీరా, షేక్ సలీం,మొహమ్మద్ అంకుష్ (రంగాపురం),మొహమ్మద్ బాషా,డాక్టర్ తాజుద్దీన్,ఎండి అంకుష్(ఉప్పరపల్లి)... ఈ ఎన్నిక కేసముద్రం మండల గౌరవ సలహాదారులు ఎండి ఆయుబ్ ఖాన్ షేక్ రషీద్ షేక్ అమీర్ షేక్ మహబూబ్ షేక్ హాశం ఎండి షబ్బీర్ ఎండి రఫీ ఖాన్ ఎండి నవాజ్ ఎండి నయీమ్ షేక్ ముజ్జు వీరి సమక్షంలో ఎన్నిక జరిగింది.

## రాందేవ్ రావ్ హాస్పిటల్లో ఉచితం మెగా హెల్త్ క్యాంపు ని ప్రారంభించిన జనసేన నాయకుడు : ప్రేమ కుమార్







(అరుణ ప్రభ న్యూస్) : జిహెచ్ఎంసి సానిటరీ మరియు ఆశా వర్కర్స్ కొరకై రాందేవ్ రావ్ హాస్టల్లో ఉచిత హెల్త్ క్యాంప్ నకు హాస్పటల్ సీఈవో యోబు గారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గారు పాల్గొని మెగా హెల్త్ క్యాంపు ని ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రేమ కుమార్ గారు మాట్లాడుతూ రాందేవ్ రావు హాస్పటల్ యాజమాన్యం జిహెచ్ఎంసి వర్కర్స్ మరియు ఆశ వర్కర్స్ ప్రతి మనిషికి సుమారు 40,000 రూపాయల విలువైన వైద్య పరీక్షలు చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ దేవరావు హాస్పిటల్ మేనేజర్ కల్పన ,కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,వేముల మహేష్ కలిగినీడి ప్రసాద్ , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు .

# డబ్బులెవరికీ ఊరికే రావు !

(అరుణ ప్రభ న్యూస్) :
బావి తవ్వకుండా ఊట
పడదు
ప్రసవ వేదన లేకుండా
పుట్టుక లేదు
మంత్రాలకు
చింతకాయలు రాలవు
ఆకలి అంతానికి
మంత్రాలు లేవు !

చదువు సంపదలకు
దొడ్డి దారుల్లేవు
బిందువు బిందువు
సాగరమైనట్లు..
గింజను తడి మట్టిలో
వేయకుండా..
సాగుబడి దిగుబడులు
రావు !

శ్రమ స్వేదమే
సాఫల్యతకు పెట్టుబడి
అడుగు పడకుండా
గమ్యం దగ్గరవ్వదు
చదువకుండా సరస్వతి
దరి చేరదు
చెమట కక్కకుండా
ప్రతిఫలం రాదు
డబ్బులెవరికీ
అప్పనంగా ఊరికే రావు
!

మధుపాళీ
9949700037



## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



చిన్న గూడూరు (అరుణ ప్రభ న్యూస్ ) : మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు దాశరధి సెంటర్లో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు డిఎస్ రామ్ సింగ్ మండల ప్రధాన కార్యదర్శి కరే దారాసింగ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గండి ఉప్పలయ్య, మారుసాని శ్రీను, పిల్లి శ్రీరాములు, రమేష్,రవి సురేష్,నాగరాజు, కృష్ణ,నవీన్ సురేష్ వెంకన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణాల విలువ తెలియని పాకిస్తానోడా మీ బ్రతుకులు పతనమే-కవయిత్రి తోట్ల వెంకటలక్ష్మి



చిన్నగూడూరు (అరుణ ప్రభ న్యూస్ ) : తల్లాడిల్లి నా తల్లి భారతి కాశ్మీరీ లోయల్లో కారిన రక్తపు ధారలు నేల రాలిన భారత బిడ్డలు మమ్ములను వదలమని కడసారి. కన్నీరు పెట్టి కాళ్లపై పడ్డ కరుణ జాలి లేని పాకిస్తాన్ కుక్కలు ప్రాణాల విలువ తెలియని పాకిస్తానోడా మీ బ్రతుకులు పతనమే ఇక పాతర పెడతాము. మిమ్మల్ని ఏ దేశమైనా ఏ ప్రాంతమైన మానవునికి ప్రాణము ఒక్కటే మతాలన్నను,మసిపోవును కులాలన్నీ కూలిపోవును జ్ఞానం ఒక్కటే నిలిచిపోవును ప్రతిరోజు ప్రతీకారం తీర్చుకుంటాం భారత సైనికులు యుద్ధానికి సిద్ధమైన ఒక శకం పహాల్గాము ఉగ్రదాడిని పాకిస్తానీ పాతీపెట్టండి పనికిమాలిన పాకిస్తానోడా. ఎక్కుడర నీ జాడ. మా నీటితో బతికే వాడ. మా నదులతో నడక నేర్చినోడా మృగానివై అడివిలో దాగిన వాడ కాశ్మీరులో నిన్ను కతము సేస్తాము కొడకా.కొండ లోయల్లోన గోరి కడతామునీకు ఖబర్దార్ పాకిస్తానోడా. దేశానికి కాపరి భారత సరిహద్దుల్లో జవాన్ ఊపిరి కాపాడుకుందాం మన భారతదేశాన్ని జై జవాన్ జై కిసాన్ భరత భూమి బిడ్డలం మనుషులమంతా ఒకటే. కవయిత్రి తోట్ల వెంకటలక్ష్మి.

## పశువుల దొంగలు అరెస్ట్, రిమాండ్ కి తరలింపు...



కురవి (అరుణ ప్రభ న్యూస్ ) : కురవి ఇతర మండలాల్లో గత కొద్ది రోజుల నుండి కొంత మంది వ్యక్తులు కురవి,మహబూబాబాద్ మండల గ్రామాల్లో పశువులను దొంగిలించి అమ్ముకొని వాటితో వచ్చే డబ్బులను వారి జల్సాలకు వాడుకుంటున్న వ్యక్తులను పోలీస్ లు అరెస్ట్ చేశారు.పక్కా సమాచారం తో కురవి పోలీసులకు నేరడ క్రాస్ రోడ్డు వద్ద మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య,కేసముద్రం ఎస్సై జి. కరుణాకర్,కురవి ఏ ఎస్సై వెంకన్న, పోలీస్ కానిస్టేబుల్స్ రమేష్,కాశీరం,రమేష్, బాబు తో వాహన తనిఖీ చేస్తుండగా అక్కడ నెల్లికుదురు నుండి కురవి వైపుకు వస్తున్న అశోక్ లే ల్యాండ్ B.No TS-26-T-9193 అనే నెంబర్ గల వాహనం పోలీస్ లను చూసి వెనుకకు తిప్పుకొని వెళుతుండగా పోలీసులు గమనించి ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ఒక ఆవు,ఒక గేదె వున్నాయి.పశువులను ఎక్కడ కొన్నారు ఎందుకు ఆపకుండా పారిపోతున్నారు అని వారిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెపుతుండటం తో వారిని విచారించగ అందులో కురవి మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు ఒకరు నెల్లికుదురు మండలానికి చెందిన వ్యక్తి మొత్తం అయిదుగు కలిసి గత సంవత్సరం నుండి చుట్టూ ప్రక్కల గ్రామాలలో పశువులను దొంగతనం చేసి అమ్ముకుంటూ వచ్చిన డబ్బులను వారి జల్సాలకు వాడుకుంటున్నట్లు తెలిపారు. వారిపై క్రిమినల్ కేసు ఫైల్ చేసి ఒక ఆవు,ఒక గేదె ను రికవరీ చేసి,పశువులు తరలిస్తున్న అశోక్ లేయలాండ్ వాహనాన్ని జప్తు చేసి జైల్ కు తరలించడం జరిగింది. ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే కఠిన శిక్ష ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

## ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష

**ఉగ్రవాదం నశించాలని రెడీమేడ్ అండ్ క్లాత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ**

**ఉగ్రవాదులకు మరికొన్ని రోజుల్లో కఠిన శిక్షలు కాయం**



మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్ ) : పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లోని పర్యాటక ప్రదేశం పహల్గాంలో భారతీయ పౌరులపై చేసిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మహబూబాబాద్ రెడీమేడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనగిరి గిరిధర్ గుప్తా మరియు ది క్లాత్ మర్చాంట్ అసోసియేషన్ బి రాజేశ్వర్ రావు అన్నారు మతం పేరు అడిగి సామాన్య పర్యాటకులపై దాడి చేసినందుకు నిరసనగా అసోసియేషన్ సభ్యులు స్థానిక అండర్ బ్రిడ్జ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ సంఖ్యలో పాల్గొని శాంతి ర్యాలీ నిర్వహిస్తూ ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేస్తూ మృతి చెందిన వారికి నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భారతీయ పౌరులపై అమానుషంగా ఉగ్రవాదుల దాడి పాల్పడి సుమారు 28 మందిని కాల్చి చంపడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్రవాదుల దాడిని కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జమ్ము కాశ్మీర్ భారత్ లోనే స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి అంతర్భాగమని చెప్పారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదుల ను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేమిశెట్టి కిరణ్, కోశాధికారి ఎస్ కోటి మరియు ది క్రాస్ మర్చంట్ అసోసియేషన్ బాద్యులు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల ఆరోగ్యానికి యాజమాన్యాలు గొడుగులు పట్టాలి !

(28 ఏప్రిల్ "ప్రపంచ పని ప్రదేశ భద్రత మరియు ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా)



(అరుణ ప్రభ న్యూస్ ) : ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణం పొందే కనీస ప్రాథమిక హక్కు ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 28 ఏప్రిల్ రోజున "ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత మరియు ఆరోగ్యం దినోత్సవం (వరల్డ్ డే ఫర్ సేఫ్టీ అండ్ హెల్త్ ఎట్ వర్క్)" అనబడే కార్యక్రమాన్ని 2003 నుంచి ఐరాసకు చెందిన ప్రపంచ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నిర్వహిస్తోంది. వృత్తిపరమైన ప్రమాదాలు, వ్యాధుల నివారణను ప్రోత్సహించడానికి, పని ప్రదేశాల్లో భద్రతతో పాటు ఆరోగ్యకర వాతావరణాన్ని పెంచడానికి అవసరమైన అవగాహనను ఈ వేదికగా నిర్వహించడం జరుగుతుంది. కార్మికులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని పరిస్థితులను కల్పించడం యాజమాన్యాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. ఉద్యోగంలో అనుకోని ప్రమాదాలు, వ్యాధులు అనే ప్రధాన సమస్యలతో 2.3 మిలియన్ల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు.

**పనిలో భద్రత, ఆరోగ్యాల కల్పనలో ఏఐ, డిజిటల్ టెక్నాలజీ పాత్ర:**



"ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం" వేదికగా ప్రభుత్వాలు, సంస్థలు, ట్రేడ్ యూనియన్లు వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. 2025 ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం ఇతివృత్తంగా "పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య విప్లవం : ఏఐ మరియు డిజిటలైజేషన్ పాత్ర" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతుంది. దాదాపు 50% కార్మికులు పని ప్రదేశాల్లో అభద్రత, అనారోగ్యాలను ఎదుర్కొంటున్నారని తెలుస్తున్నది. ఆసియాలో కార్మికులు అత్యధికంగా వీటి బారినపడి ప్రాణాలు కోల్పోవడం లేదా అనారోగ్యాల కోరల్లో చిక్కడం ఆందోళనను కలిగిస్తున్నది. పని ప్రదేశ అనారోగ్యాల్లో హృద్రోగాలు అధికంగా నమోదు కావడం దురదృష్టకరం. ఐరాస - ఐఎల్ఓ వివరణ ప్రకారం పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యకర వాతావరణం పొందడం వారి కనీస హక్కు అని తెలుసుకోవాలి. అన్ని పనుల్లోకెల్ల గనుల్లో పని చేసే కార్మికులు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు.

అత్యాధునిక టెక్నాలజీ వాడకంతో తగ్గిన ప్రమాదాలు:

వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం పొందడానికి నేటి అత్యాధునిక ఏఐ, డిజిటల్ టెక్నాలజీలు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ప్రమాదకరమైన పని ప్రదేశాలు, విష పదార్థాల నియంత్రణ, అతి ఉష్ణోగ్రతలు, ప్రమాదకర వాతావరణం లాంటి పరిస్థితుల్లో రోబోటిక్స్ వాడడం వల్ల పనులు త్వరగా, సులభంగా పూర్తి అవుతున్నాయి. రోబోలు, డ్రోన్లు లాంటి సాంకేతిక ఆవిష్కరణలతో ప్రమాదకరమైన పనులను తేలికగా చేయడం, ప్రమాద హెచ్చరికలకు డిజిటల్ సెన్సార్లు వాడడం సర్వసాధారణం అయిపోయింది. టెక్నాలజీని తొందరపడి వాడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కూడా తెలుసుకోవాలి. నేడు రోబోటిక్స్, ఏఐ - ఎంఎల్, ఎగ్జోస్కెలిటన్స్, మానవ రహిత వైమానిక వాహనాలు, ఐఓటి, రిమోట్ కంట్రోల్ వర్క్, వర్చువల్ అండ్ ఆగ్యుమెంటెడ్ రియాలిటీ లాంటి టెక్నాలజీలను ప్రమాదకర పని ప్రదేశాల్లో వినియోగించడం క్రమంగా పెరుగుతోంది. వృత్తిపరమైన ఆరోగ్యం, సురక్షిత వాతావరణమే ప్రాధాన్యంగా సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, వాతావరణ మార్పులను అడ్డుకోవడం వల్ల ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 కూడా సుసాధ్యం అవుతాయని గమనించాలి. పని ప్రదేశాల్లో భద్రత కొరవడినపుడు కార్మికుల అనారోగ్యాలు పెరిగి వారితో ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతూ, దీర్ఘకాలిక వ్యాధుల బారినపడతారని గమనించాలి. ఈ విషయాలన్నీ గమనిస్తూ పని ప్రదేశాల్లో సరైన భద్రత చర్యలు తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పడం వల్ల ఉత్పత్తి పెరిగి దేశాభివృద్ధి వేగమ పుంజుకుంటుందని తెలుసుకుందాం, శ్రామికుల ఆరోగ్యమే యాజమాన్యాల మహాభాగ్యమని నమ్ముదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి

**ఆదివాసులకు రక్షణ కల్పించాలి.**

**దళిత, గిరిజన, ప్రజా మహిళా సంఘాల డిమాండ్.**



మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్ ) : గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్. దళిత గిరిజన ప్రజా సంఘాల తో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్ నాయక్ సారధ్యంలో మహబూబాబాద్ కోర్టు ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలని ఆదివాసులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్, విహెచ్పిఎస్, ఎల్ హెచ్ పి ఎస్, ఆదివాసి హక్కుల పోరాట సమితి, మాల మహానాడు, ఎం ఈ ఎఫ్,జి ఎస్ సి వి సంఘాల నాయకులు పాల్గొని దండకారణ్యంలో ఉన్న ఆదివాసులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఖనిజ సంపద కోసం కార్పొరేట్ సంస్థల కోసం దండకారణ్యంలో ఉన్న ఆదివాసులను ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులను ఆగం చేస్తున్నారు. కేంద్ర బలగాలను దింపి అమాయక ఆదివాసులపై గ్రామాలపై అమానుష దాడులు చేస్తూ అటవీ సంపాదను కొల్లగొడుతున్నారు. కార్పొరేటర్ల కోసమే మావోయిస్టులు పేరుతో పసిపాప నుండి పండు ముసలి వాళ్ళ వరకు ఉన్న ఆదివాసులపై మరణ హోమం నిర్వహిస్తున్నారు. ఆదివాసులకు రాజ్యంగ బద్ధంగా ఉన్న చట్టాలు ఫీసా, 1/70, 5, 6 షెడ్యూలు,అడవి హక్కుల చట్టం ఎన్నో చట్టాలున్న వాటినీ కాలరాశి అమాయక ఆదివాసులను బలి చేయడం ఎంతవరకు సమంజసం. మానవ హక్కులను కాలరాయడం ఇది గత నాలుగు రోజులుగా కర్రెగుట్ట ప్రాంతాన్ని కేంద్ర బలగాలు మోహరించి ఆదివాసులకు రక్షణ లేకుండా చేస్తున్నారు.వెంటనే కేంద్ర బలగాలను వెనక తీసుకోవాలి. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి అమాయక ఆదివాసి గిరిజనులపై జరుగుతున్న దౌర్జన్యకాండ ను ఆపాలి.ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసిలను రక్షించి అడవి సంపాదన కాపాడాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ కార్యదర్శి హరినాయక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమవారపు ఐలయ్య, టిపిఎఫ్ భూక్య సత్యనారాయణ, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగొల్ల వెంకన్న, న్యాయవాది బానోతు మోహన్ నాయక్ మేకల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు నివారణతో వడదెబ్బ నుండి ఉపశమనం పొందవచ్చు

చల్లని నీరు మరియు నిమ్మకాయ శరబత్ లేదా మజ్జిగ లాంటివి ఎక్కువగా తీసుకోవాలి

ప్రముఖ డాక్టర్ బాలు నాయక్ వెల్లడి



మహబూబాబాద్ అర్బన్ (అరుణ ప్రభ న్యూస్ ) : గత కొన్ని రోజుల నుండి భానుడి భగభగ తో ప్రజలందరూ ఉక్కపోతతో తల్లడిల్లుతుండగా మానుకోట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలు నాయక్ కొన్ని జాగ్రత్తలు అందిస్తున్నారు వడదెబ్బ నుండి తట్టుకోవాలంటే ముందస్తు నివారణ చర్యలే మార్గమని ఆయన అన్నారు గత వారం రోజుల నుండి భానుడి భగభగ తో ప్రతిరోజు సగటు ఉష్ణోగ్రత కంటే ఎక్కువగా నమోదు కావడంతో మానవుల్లో డీహైడ్రేషన్ దెబ్బతింటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని అత్యవసరం అయితేనే బయటికి వెళ్లాలని ఆయన సూచిస్తున్నారు వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని వృద్ధులు గర్భిణీలు, చిన్నారులు సరైన జాగ్రత్తలు పాటిస్తే బాగుంటుందని కొబ్బరినీళ్లు ముంజ కాయలు చల్లని కుండలోని నీరు సరైన పోషక విలువలతో కూడుకున్న ఆహారం సమతుల్యంలో తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఈ వేసవి కాలంలో అందరూ తేలికగా జీర్ణం అయ్యే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకొని ఉప్పు కారం మసాలా మరియు ఆల్కహాల్ సిగరెట్ మరియు మాంసాహారానికి దూరంగా ఉండాలని అత్యవసర సమయంలో బయటికి వెళితే తలపాగా తప్పనిసరి లేదా గొడుగుని కూల్ గ్లాసెస్ ధరించాలని సులువైన బట్టలు ధరించాలని దీనివల్ల చర్మానికి ఎటువంటి కానీ ఉండదని అంటున్నారు ఏది ఏమైనా అన్ని వయసుల వారు పెరుగుతున్న ఉష్ణోగ్రత వల్ల సరైన జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యం బాగా ఉంటుందని ఆరోగ్యమే మహాభాగ్యం అనే సామెతను గుర్తు చేశారు

## భూతగాదాల నేపథ్యంలో పెట్రోల్ పోసి తగలపెట్టిన ద్విచక్ర వాహనం



(అరుణ ప్రభ న్యూస్ ) : మరిపెడ భూతగాదాల నేపథ్యంలో ఓ ద్విచక్ర వాహనం, కారును తగలబెట్టిన సంఘటన మరిపెడ మండలంలోని వీరారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే చల్ల మల్చారు, ఉపేంద్ర దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. మైసూరు పెద్ద కుమారుడు రవి తెలిపిన వివరాల ప్రకారం గత పది సంవత్సరాల నుంచి మామిడి తోట ఉన్నది. అయితే గత రెండు నెలల క్రితం ఈ వివాదం పోలీస్ స్టేషన్ కి వెళ్ళింది. పోలీసులు మామిడి తోటను ముగ్గురు కుమారులు సమానంగా పంచు కొండని చెప్పారన్నారు. ఆదివారం చల్ల రవి, దంపతులు మామిడికాయలు కోస్తున్నారు. మధ్యాహ్నం చల్లా సత్యనారాయణ మామిడి తోటకు వచ్చి, వాళ్ళ తమ్ముడు ద్విచక్ర వాహనం పై పెట్రోలు పోసి తగలబెట్టాడన్నారు . ఆ వెంటనే వీరారంలోనే వారి గృహానికి వెళ్లి కారును ద్వంసం చేశారు . పోలీస్ స్టేషన్ కి వెళ్లి తను కేసు పెట్టానన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



## వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు

ముందస్తు నివారణ చర్యలతోనే దొంగతనాల నిర్మూలన సాధ్యం

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచనలు



మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్ ) : వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో మాహబూబాబాద్ జిల్లా ఎస్పీ ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు. విద్యార్థులు వేసవిలో చల్లదనం కోసం గ్రామాలలోని చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, ఎటువంటి రక్షణ సదుపాయాలు లేని చోట్ల ఈతకు వెళ్లనీయరాదని స్పష్టం చేశారు. స్నేహితుల ప్రోద్భలంతో అజాగ్రత్త చర్యలకు పాల్పడి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే, వేసవి సెలవుల్లో ప్రజలు తమ సొంత ఊర్లకు, వివిధ ప్రదేశాలకు విహారయాత్రలకు వెళ్తున్న సందర్భంలో ఇంటి భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు: ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును లాకర్‌లో భద్రపరచాలి లేదా తమ వెంట తీసుకెళ్లాలి.ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.ఇంటి లోపల మరియు బయట లైట్లు వెలిగించి ఉంచాలి.ఇంటి బయట తాళం వేసే ప్రసక్తి లేకుండా లోపల నుండి గొల్లెం వేసుకోవాలి.ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని మొబైల్ ద్వారా పర్యవేక్షించవచ్చు. అపార్ట్మెంట్లలో సీసీ కెమెరాలు మరియు వాచ్మన్ లను ఏర్పాటు చేయాలి. గడచిన రోజుల్లో పేపర్, పాల డెలివరీలను నిలిపివేయడం మంచిది. ఇంటి పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్ 100 కి లేదా దగ్గరి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. ఇంటి పరిధి పోలీస్ స్టేషన్ మరియు ఏరియా కానిస్టేబుల్ సెల్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలి. మరియు, మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వడం చట్టపరంగా నిషిద్ధమని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే, మత్తు పదార్థాల వినియోగం మరియు బెట్టింగ్ లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులు యుద్ధ ప్రాతిపదికన రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నారని, ప్రజలు కూడా తమ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ప్రజలందరూ వేసవి సెలవులు సురక్షితంగా గడిపేందుకు ఈ సూచనలు పాటించగలరని మాహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసారు

## మహబూబాబాద్ లో ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు 885 మంది విద్యార్థులకు 669 మంది హాజరయ్యారన్నారు. ఏడు నుంచి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు 643 మంది విద్యార్థులకు 485 విద్యార్థులు హాజరయ్యారన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు



ఎల్లారెడ్డిపేట (అరుణ ప్రభ న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన భర్తీ చేసేందుకు ఆదివారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. పలు విభాగాల్లో 50 టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్టుల భర్తీకి ఇదివరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా ఆదివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మీనారాయణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధి కల్పనా అధికారి రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ కు రివార్డు

### డీజీపీ చేతులు మీదుగా రివార్డు అందుకున్న పెండ్యాల దేవేందర్



మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్): వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన సీఐ పెండ్యాల దేవేందర్ కు మాదకద్రవ్యాలు నిర్మూలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు .... ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నాకు అవార్డు రావడం అవార్డుని తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీద నుంచి అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ యువతకు సందేశం ఇచ్చారు. సి ఐ పెండ్యాల దేవేందర్ మాదకద్రవ్యాల నిర్మూలన రివార్డు అందుకున్నందుకు పలువురు ఉన్నత అధికారులు శుభాకాంక్షలు తెలిపారు...

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ





ఎల్లారెడ్డిపేట (అరుణ ప్రభ న్యూస్): గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానానికి వెళ్ళినజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితె ఆంజనేయ స్వామినిదర్శించుకున్నారు. స్వామి వారికి భక్తితో చేతులు జోడించిమొక్కుకున్న కలెక్టర్ ,ఎస్పీ లపూజా కార్యక్రమం పూర్తయిన అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆలయ విశిష్టత, ప్రత్యేకత గురించి స్థానికులు వివరించారు. ఆలయ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామంలో ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

## మృత్యువు ఒడిలోకి.. మరో ముగ్గురు







నర్సాపూర్ (అరుణ ప్రభ న్యూస్): రహదారులపై నిత్యం వేల సంఖ్యలో వాహన చోదకులు నిరంతరం ప్రయాణం సాగిస్తుంటారు. అప్రమత్తంగా కొందరు, అజాగ్రత్తగా మరి కొందరు వాహనాలను ఇష్టానుసారంగా నడుపుతూ ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. దీంతో ప్రమాదాలను అరికట్టేందుకు సంబంధిత రోడ్డు రవాణా శాఖ, మరియు పోలీస్ శాఖ పలు విధాలుగా హెచ్చరిక బోర్డులు, రహదారులపై రేడియం లైట్లు, రోడ్డు మధ్యలో హెచ్చరిక ప్లాస్టిక్ పోల్స్ నిర్మిస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రయత్నాలు చేసిన ఏమాత్రం తగ్గడం లేదు. కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ సమీపంలో గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృత్యు ఒడిలోకి చేరుకున్న విషాద ఘటనను మరవకముందే మరో ముగ్గురు మృత్యువు ఒడిలోకి చేరుకున్నారు.



రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ముగ్గురు మృతి



ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చిన్న చింతకుంట జల హనుమాన్ వద్ద శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన గోపి తన భార్య పిల్లలతో నర్సాపూర్ వెళ్తుండగా, నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక వాహనంపై ఉన్న గోపి, తన వదిన కూతురు సహస్ర పైనుండి లారి దూసుకెళ్లగా తన కుమారుడు అనుదీప్ తలకు రోడ్డు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వాహనంపై ఉన్న ఇద్దరికీ గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అవయవ దానం - అత్యున్నతమైన దానం....

### మానవత్వంతో అమరత్వం- మరణానంతర జీవం

### మరణించి జీవించండి-తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్




మహబూబాబాద్ అర్బన్(అరుణ ప్రభ న్యూస్): ప్రముఖ జాతీయ కమ్యూనిస్టు నాయకులు మండల వెంకన్న శ్రీమతి అరుణ శ్రీ మృత దేహాన్ని, మరణానంతరం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం అందజేత అవనిపై అత్యున్నతమైన దానం అవయవదానమని, మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానం తో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగ పడవచ్చునని,ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలనీ తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ ఆ వార్డు గ్రహీత డాక్టర్ పరికి పండ్ల అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రముఖ కమ్యూనిస్టు జాతీయ నాయకుడు మండల వెంకన్న శ్రీమతి అరుణ శ్రీ అనారోగ్య కారణాలతో మరణించగా ఉపాధ్యా ఉపాధ్యాయ




సంఘం రాష్ట్ర నాయకులు మైస శ్రీనివాసు చొరవతో, తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం జిల్లా కన్వీనర్ పరకాల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి పార్థివ దేహాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తము అనాటమీ డిపార్ట్మెంట్ అధిపతి డాక్టర్ భరత్ గారికి అందజేసిన కార్యక్రమంలో తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. భారతదేశంలో 12 లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక,నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కీర్తిశేషులు అరుణ శ్రీ పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందజేస్తున్న క్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, సంఘసంస్కర్తలు, స్వచ్ఛంద సేవకులు అరుణ శ్రీ త్యాగానికి సామూహిక సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మానేరు వెంకన్న, పిల్లి సుధాకర్, టీఎస్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సాదుల శ్రీనివాస్ లతో పాటు, న్యూ డెమోక్రసీ జాతీయ రాష్ట్ర నాయకులు,వివిధ సంఘాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొని ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు

# వేములవాడలో సైట్ మ్యూజియం ఏర్పాటు ఆవశ్యకత!

### భీమేశ్వరాలయ శిల్పాలను సందర్శించిన ప్రముఖ పురాతత్వశాస్త్రవేత్త డా. ఈమని శివనాగిరెడ్డి బృందం





(అరుణ ప్రభ న్యూస్): తెలంగాణాలో ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరాలయంలోని 9,10 వ శతాబ్దాలకు చెందిన అపురూప జైన, బౌద్ధ, హిందూ శిల్పాలను పదిలపరచాలని, వాటినన్నింటిని శుభ్రపరచి, సైట్ మ్యూజియం ఏర్పాటు చేసి, సందర్శకులకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వేములవాడ భీమేశ్వరాలయం దక్షిణ భాగాన తోట లోని ఓ మూలన జైన, బౌద్ధ, హిందూ శిల్పాలు, సప్త మాతృకలు, దేవీ శిల్పాలు, శివలింగాలను గత నాలుగైదు దశాబ్దాల నుండి పడవేశారు. అవి ఆలనా పాలనా లేక రోజు రోజుకు శిథిల దశకు చేరుకొంటున్నాయి. ప్రముఖ చరిత్రకారుడు డా. శివనాగిరెడ్డి బృందం ఇటీవల వేములవాడలోని దేవాలయాలను క్షేత్ర సందర్శన ద్వారా పరిశీలించింది. ఇక్కడి ప్రాచీన శిల్పాలను, వాటి పరిరక్షణ వ్యవస్థను ఉమ్మడి జిల్లా పురావస్తుశాఖ, దేవస్థానం వారు సంయుక్తంగా చేబట్టి ఒక సైట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. త్వరలో ఆలయాన్ని మాస్టర్ ప్లాన్ ద్వారా విస్తరణ, పునర్వ్యవస్థికరణ చేస్తున్నారని, ఇందులో సైట్ మ్యూజియం ఏర్పాటు ను చేర్చాల్సిన అవసరాన్ని ఇక్కడి చరిత్రకారులు కోరుతున్నారు. రాజన్న గుడిలో రెండు శిలాశాసనాలు ఉన్నాయి. అంతేకాక అపురూపమైన 60-70 సంవత్సరాల కిందటి పోటోగ్రాఫ్ లను ఈ సైట్ మ్యూలిజియంలో ప్రదర్శనకు ఉంచాలి.



సుమారు 13 వందల సంవత్సరాల ప్రాచీన చారిత్రిక సమాచారాన్ని అందించె ఈ దిగంబర, పార్శ్వనాథ, జైన చౌముఖులను, శిలాశాసనాలను, గణపతి విగ్రహాలను, శివలింగాలను, నాగముచలింద, ఇతర బౌద్ధ, హిందూ శిల్పాలను కాపాడాలని ఇక్కడి చారిత్రక అభిమానులు కోరుతున్నారు. వేములవాడ ఆరేడు శతాబ్దాలలో (తొలి నాళ్లళో) సుప్రసిద్ధ జైన క్షేత్రం, తదనంతర కాలంలో ప్రసిద్ధ శివాలయంగా మార్పులతో ఎదిగింది. పునర్వ్యవస్థీకరణలో పెరికి వేసిన అరుదైన జైన, బౌద్ధ, హిందూ దేవతా విగ్రహాలను విగ్రహాలను, శిలా శాసనాలను, అరుదైన జైన చౌముఖులు రోజురోజుకూ శిథిలం అవుతున్నాయి. ఈ శిల్పాలు దాదాపుగా యాబై వరకు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి ఇక్కడ దేవాలయాలు కట్టిన నాటి వయస్సును, ఆనాటి వేములవాడ చాళుక్యులు, పశ్చిమ చాళుక్యుల పరిపాలనా రీతులను, శిల్ప, చారిత్రక, సాంస్కృతిక సమాచారాన్ని అందిస్తాయి. అమూల్యమైన ఈ పురాతత్వ విగ్రహాలను కాపాడుకోవాలి. వేములవాడను రాజధానిగా చేసుకొని వేములవాడ చాళుక్యరాజులు క్రీ.శ. 750-973 వరకు సుమారు 273 సంవత్సరాల పాటు పాలించారు. తదనంతరం పశ్చిమ చాళుక్య సామంతులు ఈ ప్రాంతాన్ని పాలించారు. కాకతీయులు, విజయనగర రాజులు, బహుమనీలు, కుతుబ్ షాహీలు, మొగలులు, ఆసఫ్ జాహీల కాలంలో ఇక్కడి దేవాలయాల పురా వైభవం కొనసాగింది. 1974లో అప్పటి ఉమ్మడి ఎపి పురావస్తు శాఖ ఉప సంచాలకులుగా పనిచేసిన స్వర్గీయ పివి. పరబ్రహ్మ శాస్త్రి గారు వేములవాడలో సుమారు 20 వరకు ఉన్న శాసనాలను అచ్చులు తీయించి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాసనాల పుస్తకంలో ప్రచురించారు. ఈ పుస్తకాన్ని రాష్ట్ర పురావస్తు శాఖ వారు ప్రచురించారు. ఇందులో వేములవాడ చాళుక్యుల శాసనాలతో పాటు, పశ్చిమ చాళుక్యులు, పొలవాస రాజులు, ఇతరులు వేసిన శిలా శాసనాలు, రాగి రేకులను పరిశీలించి, శాసనాలతొ పాటు చక్కటి వ్యాఖ్యలను ఆయన రాశారు. ఈ క్షేత్రంపై పరిశోధనలు చేసిన డా. నేలటూరి వెంకటరమణయ్య, పివి.పరబ్రహ్మశాస్త్రి, బిఎన్. శాస్త్రి, డా.జైశెట్టి రమణయ్య, సంకేపల్లి నాగేంద్రశర్మ తదితరులు ఇక్కడి దేవాలయాల ప్రాచీన చారిత్రక సంపదలపై విలువైన వ్యాసాలు రాశారు. ఇక్కడి పురావస్తు సంపదలను కాపాడాలని వీరు పేర్కొన్నారు. వేములవాడ దేవాలయం తెలంగాణాలోనే కాకుండా దక్షిణ భారత దేశంలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటి. యాదగిరిగుట్ట దేవాలయ ఆదాయంతో పోటీ పడుతోంది. గుట్టలాగా వందకోట్ల ఆదాయమున్న జాబితాలో చేరి, త్వరలో స్వతంత్ర పాలనా వ్యవస్థను దక్కించుకొనె అవకాశాలున్నాయి. ఐ.ఎ.ఎస్ క్యాడర్ అధికారి ఇక్కడ పాలనాధికారిగా వచ్చే అవకాశం ఉంది. వేములవాడ ప్రధాన దేవాలయమైన రాజరాజేశ్వరాలయానికి అనుబంధంగా భీమేశ్వరాలయం, నగరేశ్వరాలయం, కేదారేశ్వరాలయం, నాంపల్లి నవనాథ గుహలు, నాంపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలు ఉన్నాయి. ఈ దేవాలయాలలోని శిల్పాలు, ఇక్కడ దొరికిన శాసనాలు విలువైనవి. కేదరేశ్వరాలయం, భీమేశ్వరాలయం, నగరేశ్వరాలయాలను పురాతత్వ శాఖ సూచనల మేరకు ఆధునీకరించాలి. కేదారేశ్వరాలయం, భీమేశ్వరాలయాన్ని పునర్నిమించాలని చరిత్రకారులు కోరుతున్నారు. భీమేశ్వరాలయం ముందు గణపతి విగ్రహం, ఒక పురాతన శిలా శాసనం కూడా ఉంది. లోపల ఒక , బయట ప్రాకారం ముందు గోడకు ఒక శిలాశాసనం ఉంది. అంతేకాక రెండు వీధి జైన విగ్రహాలు ఉన్నాయి. ఇవన్నీ పురావస్తు పరిరక్షణలో భాగంగా పదిలం చేయాల్సి ఉంది. కేదారేశ్వరాలయం శిథిల దశకు చేరుకొని, కృంగి పోయి పదేళ్ళు దాటింది. భీమేశ్వరాలయం ప్రస్తుతం రాష్ట్ర పురావస్తు శాఖ వారి పరిధిలో ఉంది. దేవాలయ నిధులతో పురావస్తు శాఖ వారు రిపేర్లు చేయాలని చరిత్రకారులు అంటున్నారు. భీమేశ్వరాలయ పునాదుల గోడల్లో అమర్చిన శిల్పాలను డా.ఈమని శివనాగిరెడ్డి బృందం పరిశీలించింది. దశావతారాలలో వర్ధమాన మహావీరుడైన జైన తీర్థంకరుని చేర్చారని, ఇది అరుదైన దశావతార ప్యానెల్ శిల్పమని, నాడే సుప్రసిద్ధ చరిత్రకారులు గోపాలరెడ్డి గారు గుర్తించారని శివనాగిరెడ్డి గారు అన్నారు. బౌద్ధ పరినిర్వాణం శిల్పం ఇందులో చోటు చేసుకొన్నాయి. ఇలాంటి అద్భుతాల భీమేశ్వరాలయాన్ని పరిరక్షించుకోవాలని, వానాకాలంలో వాననీటి ఉరుపులు రాకుండా సిలింగ్ ను మరమ్మత్తులు చేయాలని అన్నారు. పురావస్తు అధికారి శ్రీమతి గాయత్రీ నాయకత్వంలో వాస్తు, పురావస్తు, స్థపతులైన నిపుణుల బృందం 2012లో భీమేశ్వరాలయాన్ని, ధర్మపురిలోని



రామలింగేశ్వరాలయాన్ని పరిశీలించి వెళ్లారు. అప్పుడు శ్రీకాళహస్తిలొ, బాపట్లలో రాజగోపురాలు పడి పోయిన సందర్భంగా వచ్చి వెళ్లారు. నగరేశ్వరాలయం, భీమేశ్వరాలయం, కేదారేశ్వరాలయాన్ని పురావస్తు శాఖ వారు రిపేర్లకై అప్పుడు ప్రతిపాదించారు. ఇందులకు దేవాదాయ శాఖ వారు నిధులు అందజేయక పోవడంతో రిపేర్లు ఆగిపోయాయి. వేములవాడ రాజన్న దేవాలయంలోని దొరికిన జైన విగ్రహాలలో అయిదింటిని హైదరాబాద్ లోని బిర్లా మ్యూజియానికి వారి అభ్యార్థన మేరకు తరలించారు. వేములవాడ దేవస్థానానికి సుమారు 15వందల చరిత్ర ఉందని చరిత్ర పరిశొధకులు తేల్చారు. వేములవాడ భీమేశ్వరాలయాన్ని సందర్శించిన ఈ బృందంలో ప్రముఖ దేవాలయాల స్థపతి బి. సుధాకర్ సింగ్, స్థానిక చరిత్రకారులు నాగేంద్రశర్మలు ఉన్నారు. వేములవాడ దేవాలయం విస్తరణలో భాగంగా ఇక్కడి పురావస్తు అంశాలను భద్రపరచాలని, కాపాడాలని, చరిత్ర, పురావస్తునిపుణుల బృందం చే అధ్యయనం చేయించాలని, గ్రంథస్థం కూఎడా చేయించాలని వీరు కోరారు. , దేశ ప్రధానిగా పనిచేసిన పివి లాంటి వారు వేములవాడ ఆలయ ధర్మక్రర్తలుగా వ్యవహరించారు. వేములవాడ దేవస్థానం, పురావస్తు శాఖ సహకారంతో సైట్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని ఈ బృందం కోరింది. అలంపురం జోగులాంబ దేవాలయంలో, భద్రాచలం సీతారామ చంద్రస్వామి, షిరిడీ సాయిబాబా దేవస్థానాలలో కూడా సైట్ మ్యూజియాలు ఉన్నాయి. తొలుత వేములవాడ శివారు నాంపల్లి గుట్ట వద్ద ఉన్న గుట్ట పాదంలో ఉన్న గుండుపై ఉన్న చెక్కిన జైన శిల్పాన్ని ఈ బృందం వారు పరిశీలించారు. వేములవాడ భీమేశ్వరాలయంలోని రంగమండపంలొని నాలుగు స్తంభాల రంగ మండపాన్ని, అద్భుత శిల్ప నైపుణ్యాల్ని పరిశీలించి, ప్రశంసించారు. వేములవాడపై చరిత్రకారులు రాసిన రచనలను, నివేదికలను, సంస్కృత డిగ్రీ కళాశాల గ్రంథాలయం, దేవాలయంలో స్టోరింగ్ లో ఉన్న తాళపత్ర సంపదను సైట్ మ్యూజియంలో చేర్చాలి.

నోటు: ఈ వ్యాసం వెంట ఇందులకు సంబంధించిన ఫోటోలను పంపిస్తున్నాను. గమనించగలరు.

-సంకేపల్లి నాగేంద్రశర్మ, సీనియర్ పాత్రికేయులు, రచయిత, చరిత్రకారులు.

# సమాచార కమీషనర్లను నియమించాలి



(అరుణ ప్రభ న్యూస్): అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిలుతున్న భారతదేశంలో సమాచార హక్కు చట్టం - 2005 అమలులోకి రావడం వెనుక మేధావుల సైద్ధాంతిక దార్శనికతలు, స్వచ్ఛంధ సంస్థల జనజాగృతులు మరియు ప్రజల వీరోచిత పోరాటోద్యమాల నిర్విరామ కృషి ఎంతగానో ఉంది. ప్రజలకు సుపరిపాలన అందించడం లక్ష్యంగా 2005 అక్టోబర్ 12 నాడు దేశంలో సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది. 'అవినీతిని నిరోధించడంలో పౌరులకు ఉన్న ఏకైక బ్రహ్మాస్త్రం'గా ఈ సమాచార హక్కు చట్టం ఎంతగానో దోహదపడుతూనే ఉంది. కాని ఈ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్లు కావస్తున్ననూ కూడా నేటికిని కూడా ఈ చట్టం సజావుగా అమలుకు నోచుకోకపోవడం లేదు. ఫలితంగా సమాచార హక్కు లక్ష్యాలు నీరుగారిపోతున్నాయి. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం రాష్ట్ర సమాచార కమీషన్లో ఒక ప్రధాన సమాచార కమీషనర్ తో పాటు గరిష్టంగా పది మంది సమాచార కమిషనర్లు ఉంటారు. కాని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన సమాచార కమీషనర్ గాను బాధ్యతలు నిర్వహించిన బుద్ధా మురళి మరియు మిగతా కొందరు సమాచార కమీషనర్లు పదవీ విరమణ చేసి రెండేళ్లకు పైగానే గడిచిపోయింది. 2023 ఫిబ్రవరి 24 నాడు చివరి సమాచార కమీషనర్ కూడా పదవి విరమణ చేశారు. అయిననూ కూడా నేటికిని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ల నియామకాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎండమావిగ మిగిలిపోవడం కడు విచారకరం. తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కార్యాలయంలో ఈ రకంగా ప్రధాన సమాచార కమీషనర్ సహా సమాచార కమిషనర్ పదవులు ఏకంగా సంవత్సరాలకు తరబడి ఖాళీగా ఉన్నందున పౌరులు సమాచారం కోసం అప్పీలు చేసుకుంటున్నా కూడా వాటిని స్వీకరించి పక్కన పెట్టుకుంటున్నారు. తత్ఫలితంగా సమాచార కమీషన్ కార్యాలయంలో దరఖాస్తుదారుల సమాచార హక్కు అప్పీళ్లు పేరుకుపోతూనే ఉన్నాయి. 2024 డిసెంబర్ 28 నాటికి 10,688 అప్పీళ్లు సమాచార కమీషన్ కార్యాలయంలో పెండింగ్లో ఉన్నాయి. రోజురోజుకు ఈ అప్పీళ్లు పెరిగిపోతూనే ఉన్నాయి. ఇలా అధిక మొత్తంలో అప్పీళ్లు పెండింగ్లో ఉంటున్నాయి. తత్ఫలితంగా నాటి నుండి నేటి వరకు కూడా ఏ ఒక్క కేసు పరిష్కారానికి నోచుకోకపోవడం గమనార్హం. అయిననూ నేటికిని ఆయా సమాచార కమీషనర్ల స్థానంలో కొత్త కమిషనర్లను నియమించకపోవడంతో దరఖాస్తుదారులు ఎదుర్కొంటున్న అవస్థలు వర్ణనాతీతం. అందువలన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమాచార కమీషనర్లను నియమించాలి అని ప్రజలు మరియు సమాచార కార్యకర్తలు అడపాదడపా డిమాండ్స్ చేస్తూనే ఉన్నారు. సమాచార కమీషనర్లు ఉన్నప్పుడు అరకొర సమాచారం అయిననూ పౌరులకు అందుబాటులోకి వచ్చేది. ఇప్పుడు ఏకంగా కమీషనర్లు లేకపోవడం మూలంగా ఏ చిన్న సమాచారాన్ని కూడా ప్రజలు పొందలేక పోతున్నారు. సమాచార కమీషన్ కార్యాలయంలో ఆయా సమాచార కమీషనర్ పోస్టులు రెండేళ్లకు పైగానే భర్తీకి నోచుకోక పోవడం అంతిమంగా 'సమాచార హక్కు చట్టం లక్ష్యాలు అసలుకే ఎసరులా ఆవిరి అవుతున్నాయి' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. 'త్వరలో సమాచార కమీషన్ల నియామకం కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనికోసం నాలుగు వారాల గడువు కావాలి' అని ప్రభుత్వం గతంలో హైకోర్టుకు నివేదించిననూ ఆ దిశగా ఏమాత్రం పురోగతి కనిపించడం లేదు. అందువలన ఇకనైననూ ప్రభు త్వం సాధ్యమైనంత త్వరగా సమాచార కమీషనర్లను నియమించేందుకు సమర్థవంతంగా కసరత్తుని చేపట్టాల్సిన అవసరం నేడు తప్ప కుండా ఉంది. తద్వారా ప్రజలు సమాచార వారధిలో మరింతగా ముందడుగు వేయడానికి ఎంతగానో దోహదపడుతుంది అని చెప్పవచ్చు.

**-జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్**

**సెల్: 94933 19690**

# సినిమా చిత్రం

## 'రామాయణం' మార్కెట్ పెంచే వ్యూహం




యానిమల్ చిత్రం పాన్ ఇండియన్ స్టార్ డమ్ ని అందించిన తర్వాత రణబీర్ కపూర్ ప్రణాళికలు అమాంతం మారాయి. అతడు తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణంలో నటిస్తున్నాడు. దంగల్, చిచ్చోర్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్ని అందించిన నితేష్ తివారీ ఈ ఫ్రాంచైజీకి దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ సిరీస్ ని అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందించనున్నామని దర్శకనిర్మాతలు ప్రకటించారు. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుండగా, మొదటి భాగం 2026 దీపావళికి, రెండవ భాగం 2027 దీపావళికి విడుదలవుతాయి. పాత్రలు, పాత్రధారుల ఎంపిక ఎంతో ఆసక్తిని రేకెత్తించింది. శ్రీరాముడిగా రణబీర్ , సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, కీలకమైన పాత్రల్లో సన్నీడియోల్, బాబి డియోల్ తదితరులు నటిస్తున్నారు. అభిమానులు ఫస్ట్ లుక్ కోసం వేచి చూస్తున్న ఈ ప్రత్యేక తరుణంలో ఒక శుభవార్త అందింది. మే 1 నుంచి 4 వరకూ జరగనున్న వరల్డ్ ఆడియో విజువల్ %ు% ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ లో రామాయణం ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారని తెలిసింది. ది వేవ్స్ సమ్మిట్ -2025 దేశంలో ఇదే తొలిసారి. దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రముఖులంతా ఈ ఈసరైన ఆలోచన. దీనిని నితీష్ తివారీ నిరభ్యంతరంగా అమల్లో పెడువెంట్ కి అటెండవుతున్నారు. అలాంటి చోట రామాయణం గ్లింప్స్ రిలీజ్ చేయాలనేది తున్నారు. రామాయణం -1 మొదటి పోస్టర్ లేదా వీడియోను విడుదల చేయాలనేది ప్లాన్. ప్రస్తుతం దీనిపై చిత్రబృందం సీరియస్ గా వర్క్ చేస్తోందని సమాచారం. వేవ్స్ వేదికగా రామాయణం టీమ్ గ్రాండ్ ప్రమోషన్స్ ని ప్రారంభించే యోచనతో ఉంది. రాకింగ్ స్టార్ యష్ ఈ చిత్రంలో రాక్షస రాజు రావణుడిగా నటిస్తుండగా, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. అరుణ్ గోవిల్, లారా దత్, ఇందిరా కృష్ణ, మరియు రకుల్ ప్రీత్ సింగ్ తదితరులు కీలక పాత్రల్లో కనిపిస్తారు.

## శుభం ట్రైలర్ టాక్: సీరియల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాతగా మారి చేస్తోన్న మొదటి సినిమా శుభం. ఇప్పటికే టీజర్ తో మంచి వినోదాన్ని అందించి ఆడియన్స్ ను ఆకట్టుకున్న ఈ కామెడీ హర్రర్ అందరితో నవ్వుల్ని పూయించింది. ఇప్పుడు తాజాగా శుభం థియేట్రికల్ ట్రైలర్ రిలీజైంది. ఈ ట్రైలర్ ముందు చాలా సరదాగా మొదలైంది. భర్తలు, తమ భార్యలను ఎలా కంట్రోల్ లో పెట్టాలనే డిస్కషన్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత సడెన్ గా కొత్తగా పెళ్లైన జంటకు ఫస్ట్ నైట్ సీన్ మొదలవుతుంది. ఆ సీన్ లో పెళ్లి కొడుకు తనను తాను ఆల్ఫా మగాడని చెప్పుకోవడానికి ట్రై చేస్తూ ఉండగా, పెళ్లి కూతురు అతని మాటలు సైలెంట్ గా వింటూ ఉంటుంది. ఆ తర్వాత ఆమె సీరియల్ పెట్టుకుని అందులో లీనమై, తనలోని భిన్నమైన కోణాన్ని బయట పెడుతుంది. దీంతో ఒక్కసారిగా అక్కడి పరిస్థితులన్నీ వింతగా మారిపోతాయి. చూస్తుంటే ఆడవాళ్లు సీరియల్ చూడటం వ్యసనంగా మారితే ఎలా ఉంటుందో దానికి హా్రర్‌ను, కామెడీని మిక్స్ చేసి శుభం ను తెరకెక్కించినట్టు అనిపిస్తుంది. ఊరు మొత్తం ఇదే సమస్యను ఎదుర్కొంటే జరిగే పరిణామాలేంటి? ఆ పరిస్థితులను ఆల్ఫా మగాళ్లు ఎలా ఎదుర్కొని బయటపడ్డారనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే అంటూ మేకర్స్ ఊరిస్తున్నారు. మొత్తానికి 2.50 నిమిషాల శుభం ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ అందరినీ ఆకట్టుకుంది. ఆఖరిగా ట్రైలర్ ఎండింగ్ లో సమంత చేసిన క్యామియో కూడా అందరినీ ఎట్రాక్ట్ చేసింది. మే 9న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాతో ఆడియన్స్ ను థ్రిల్ చేయాలని సమంత చూస్తోంది. ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ సినిమాకు వసంత్ మారింగంటి కథను అందించాడు. టీజర్ తోనే మంచి అంచనాలను ఏర్పరచిన శుభం సినిమా ఇప్పుడు ట్రైలర్ తో వాటిని ఇంకాస్త పెంచింది. ట్రైలర్ తో హైప్ పెంచాలనే సమంత ప్లాన్ వర్కవుట్ అయినట్టే. ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ సినిమాతో సమంత నిర్మా తగా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## 'డ్రాగన్' సెట్‌లో హెలికాప్టర్ నుంచి వార్ ట్యాంకర్లు...!





ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న 'డ్రాగన్' పై అంచనాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఎన్టీఆర్ ఇటీవలే ఈ సినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. కర్ణాటకలోని కుంటా సమీపంలో ప్రస్తుతం సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాలోని మెజార్టీ సన్నివేశాలను అక్కడ షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. అందుకోసం సెట్‌ను భారీ ఎత్తున వేశారు. కన్నడ సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దాదాపు రూ.10 కోట్లు ఖర్చు చేసి కుంటా సమీపంలో భారీ సెట్టింగ్ వేశారు. ఆ సెట్స్‌లో ఎన్టీఆర్ షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. ఆ సెట్‌ను చూసి ఎన్టీఆర్ సర్‌ప్రైజ్ అయ్యాడని కన్నడ సినీ వర్గాల వారు అంటున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఇప్పటి వరకు వచ్చిన కేజీఎఫ్, సలార్ సినిమాల్లో సరికొత్త ప్రపంచాన్ని చూపించిన విషయం తెల్సిందే. కేజీఎఫ్ లో బంగారు గనులను చూపించిన ప్రశాంత్ నీల్, సలార్‌లో ఈ ప్రపంచంలో ఇలాంటి ప్రాంతం కూడా ఉంటుందా అనిపించే విధంగా అద్భుతమైన ఖాన్సార్ ను క్రియేట్ చేశాడు. ప్రతి సన్నివేశంను చాలా రిచ్‌గా చూపించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ప్రస్తుతం చేస్తున్న ఎన్టీఆర్ డ్రాగన్ సినిమాలోనూ అదే రేంజ్‌లో సెట్స్‌ను చూపించబోతున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ జరుగుతున్న సెట్ గురించి ఇండస్ట్రీలో ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. డ్రాగన్ సెట్ గురించి కన్నడ మీడియాతో పాటు తెలుగు సినిమా ఇండస్ట్రీలో కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. కూంటా సమీపంలోని విశాలమైన మైదానంలో భారీ సెట్స్‌ను నిర్మించారు. అందులోనే రైల్వే స్టేషన్ సెట్, హెలికాప్టర్, హెలీ ప్యాడ్, అప్పటి ఇళ్లు, భారీ తుపాకులు, వార్ ట్యాంకర్స్ ఇలా చెప్పుకుంటూ పోతే సరికొత్త ప్రపంచాన్ని అక్కడ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆవిష్కరించాడని, సినిమాలో ఆ సెట్‌ను చూస్తే ప్రేక్షకులు కచ్చితంగా సర్‌ప్రైజ్ అవుతారని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. సలార్ సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. కేజీఎఫ్, సలార్ సినిమాలు రెండు పార్ట్‌లుగా చేసిన ప్రశాంత్ నీల్ డ్రాగన్ సినిమాను రెండు పార్ట్‌లుగా తీసుకు వస్తాడా లేదంటే ఒక్క పార్ట్‌తోనే ముగిస్తాడా అనేది చూడాలి. %సూశ్రీంశీ =ఘుం - చీజ%24: ఇప్పుడే ఈ రేంజ్ లో ఉందంటే.. డ్రాగన్ సినిమా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన తర్వాత సలార్ 2 సినిమా బ్యాలన్స్ వర్క్ పూర్తి చేసి విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. డ్రాగన్ సినిమాను మొదట 2026 సంక్రాంతికి విడుదల చేయాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల సినిమా ఆలస్యం కావడంతో 2026 సమ్మర్‌కి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కి కచ్చితంగా అదిరి పోయే చిత్రాన్ని డ్రాగన్‌తో ప్రశాంత్ నీల్ ఇవ్వడం ఖాయం. ఎన్టీఆర్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీగా ఈ సినిమా రూపొందబోతుంది. వెయ్యి కోట్ల వసూళ్లు టార్గెట్‌తో ఈ సినిమా రాబోతుంది. మరి అంచనాలను ఈ సినిమా అందుకుంటుందా అనేది చూడాలి.

## అడవిలో రహస్యాల వెతికే బెల్లంకొండ శ్రీనివాస్.. 'కిష్కింధాపురి' ఫస్ట్ లుక్!



అడవిలో రహస్యాల వెతికే బెల్లంకొండ శ్రీనివాస్.. కిష్కింధాపురి ఫస్ట్ లుక్!

టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ కొత్త ప్రయోగాలకు సిద్ధమయ్యాడు. గతంలో కమర్షియల్ సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ ను ఏర్పరచుకున్న శ్రీనివాస్, ఇప్పుడు ఓ హై బడ్జెట్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సాహు గారపాటి, కౌశిక్ పెగళ్లపాటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు పోస్టర్ అప్‌డేట్‌తో ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచిన ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌తో ఇప్పుడు మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ సినిమాకు 'కిష్కింధాపురి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ లుక్‌ని చూస్తేనే సినిమాలో ఓ మిస్టరీ, అడవిలోని ప్రాచీన రహస్యాల నేపథ్యంలో కథ నడుస్తుందని తెలుస్తోంది. అడవి నడుమ నైట్ టైంలో ల్యాంప్ పట్టుకొని ఏదో వెతుకుతున్న బెల్లంకొండ శ్రీనివాస్, అతని వెనక అనుపమ పరమేశ్వరన్ కూడా లైటర్ చేత పట్టుకుని ముందుకు సాగడం.. ఫస్ట్ లుక్ లో కనిపించింది. ఈ గెటప్, వాతావరణం సినిమా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌పై బలమైన హింట్ ఇచ్చింది. బెల్లంకొండ శ్రీనివాస్ స్టైలిష్ అవతారంతో కనిపిస్తూ, తన క్యారెక్టర్‌లోని ఇంటెన్స్‌ను కళ్లతోనే చూపించే ప్రయత్నం చేశాడు. అడవి బ్యాక్‌డ్రాప్, ఆ పురాతన ప్యాలెస్ వాతావరణం ఈ కథలో ఎన్నో మిస్టరీలు దాగి ఉన్నాయనే ఫీలింగ్‌ను కలిగిస్తోంది. ఒకవైపు అడవి చీకటి, మరోవైపు వీరిద్దరూ ధైర్యంగా ముందుకు సాగడం.. ఏదో అద్వితీయమైన రహస్యాన్ని అన్వేషిస్తున్నట్లుగా ఫీలవుతోంది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ కోసం మేకర్స్ చాలా హై టెక్నికల్ స్టాండర్డ్స్‌ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బెల్లంకొండ శ్రీనివాస్ కెరీర్‌లో మరో స్పెషల్ సినిమా అవుతుందని టాక్. ఇప్పటికే వచ్చిన పోస్టర్‌కి మంచి స్పందన రావడంతో, ఇప్పుడు మొదటి గ్లింప్స్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్ 29న ఫస్ట్ గ్లింప్స్ విడుదల కానుంది. ఈ గ్లింప్స్ ద్వారా కథలో ఇంకెన్ని ట్విస్ట్‌లు ఉన్నాయో బయటపడనుండటంతో ఫ్యాన్స్‌లో ఆతృత పెరిగింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో మిస్టరీ థ్రిల్లర్స్‌కు మంచి మార్కెట్ ఉంది. అలా చూస్తే, 'కిష్కింధాపురి' కూడా ఆ కేటగిరీలో కొత్త హైప్‌ను క్రియేట్ చేసే అవకాశం కనిపిస్తోంది. అడవిలోని ఓ రహస్య ప్రదేశాన్ని వెతుకుతూ జరగబోయే ఈ యాక్షన్ థ్రిల్లర్ ఎలా ఉండబోతుందో తెలియాలంటే.. మే నెలలో రాబోయే అప్‌డేట్స్ కోసం వేచి చూడాల్సిందే.

## చాలా వారాల తర్వాత 'హిట్ 3'తో అక్కడ జోష్..!

నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన 'హిట్ 3' సినిమా విడుదలకు ముస్తాబు అయ్యింది. మే 1న విడుదల కాబోతున్న ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ మొదలు అయింది. యూఎస్‌లో ఈ సినిమా విడుదలకు వారం రోజులు ఉండగానే %వి200ఖ% ప్రీ సేల్ నమోదు చేసింది. విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్న నేపథ్యంలో కచ్చితంగా రిలీజ్‌కి ముందే మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో నమ్మకం వ్యక్తం అవుతోంది. నాని సినిమాలకు యూఎస్‌లో మంచి ఆధరణ గతంలోనూ లభించింది. సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ కావడంతో పాటు, నాని చాలా నమ్మకంగా సినిమాను ప్రమోట్ చేస్తున్న విషయం తెల్సిందే. ఈ కారణాల వల్ల సినిమాకు మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో విడుదలైన ఏ సినిమాలకు యూఎస్‌లో మిలియన్ డాలర్ల వసూళ్లు నమోదు కాలేదు. సంక్రాంతి సినిమాల తర్వాత వచ్చిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో ఆడిన సందర్భాలు లేవు. ఇక్కడ పర్వాలేదు అనిపించినా ఓవర్సీస్‌లో తెలుగు సినిమాలు పెద్దగా ఆడలేదు. ఒకప్పుడు నెలకు కనీసం ఒకటి అయినా యూఎస్‌లో మిలియన్ డాలర్లు సాధించిన సినిమా వచ్చేది. కానీ గత కొన్ని వారాల్లో యూఎస్‌లో మిలియన్ డాలర్లను వసూళ్లు సాధించిన సినిమా రాలేదు. ఇలాంటి సమయంలో హిట్ 3 సినిమా విడుదలకు ముందే యూఎస్ బాక్సాఫీస్ వద్ద ప్రీ సేల్ ద్వారా మిలియన్ డాలర్లను వసూళ్లు చేసే పరిస్థితి కనిపిస్తోంది. హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన సినిమాలు ఇప్పటికే మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. విశ్వక్ సేన్, అడవి శేషు నటించిన ఆ సినిమాలకు మంచి స్పందన రావడంతో ఇప్పుడు నాని తో శైలేష్ కొలను హిట్ ఫ్రాంచైజీ మూవీ రూపొందించిన నేపథ్యంలో అంచనాలు భారీగా పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా హిట్ సినిమాను దర్శకుడు రూపొందించాడు. ఆకట్టుకునే కథ, కథనంతో మొదటి రెండు పార్ట్‌లతో పోల్చితే హిట్ 3 లో మరో రేంజ్ క్రైమ్ ను చూపించబోతున్నట్లు ట్రైలర్‌ను చూస్తే అనిపిస్తోంది. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమోషన్స్ మరింత స్పీడ్‌గా చస్తున్నారు. భారీ ఎత్తున అంచనాలున్న హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి రాజమౌళి హాజరు కానున్న నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. 'ఏ' సర్టిఫికెట్ వచ్చినప్పటికీ కచ్చితంగా ఈ సినిమా తప్పకుండా మంచి వసూళ్లు సాధిస్తుందనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నారు. హిట్ 3 సినిమాను నాని తన సొంత బ్యానర్‌లో నిర్మించాడు. నాని ఈమధ్య కాలంలో చేసిన సినిమాలతో పోల్చితే హిట్ 3 కి అత్యధిక బడ్జెట్‌ను ఖర్చు చేశారని తెలుస్తోంది. యూఎస్ ప్రీమియర్స్‌కి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అత్యధిక స్క్రీన్స్‌లో సినిమాను విడుదల చేయబోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాను భారీ ఎత్తున విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. కాస్త పోటీ ఉన్నప్పటికీ పాన్ ఇండియా రేంజ్‌లోనూ సినిమా భారీ వసూళ్లు సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.



## ఎస్ఎస్‌యంబి29 : 'హిట్ స్టేజ్' పై జక్కన్న హింట్ ఇస్తాడా?



మహేష్ బాబు, రాజమౌళి కాంబోలో సినిమా రూపొందోతుంది. ఎస్ఎస్‌యంబి29 వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయింది. కానీ ఇప్పటి వరకు సినిమా గురించి చిన్న ప్రకటన కూడా రాలేదు. రాజమౌళి ఈ సినిమా గురించి షూటింగ్ ప్రారంభం అయింది అని కానీ మరే విషయాన్ని కూడా ఇప్పటి వరకు ప్రకటించలేదు. మహేష్ బాబు పాస్ పోర్ట్‌ను సీజ్ చేసినట్లు చిన్న వీడియోను షేర్ చేశాడు. అంతకు మించి ఒక్క అక్షరం కూడా సినిమా గురించి చెప్పలేదు. సాధారణంగా రాజమౌళి తన సినిమా షూటింగ్ ప్రారంభం సమయంలోనే కథ గురించి, ఇతర విషయాల గురించి చెప్పడం మనం చూస్తూ ఉంటాం.రాజమౌళి ఎప్పుడెప్పుడు మీడియా ముందుకు వస్తాడు, ఎప్పుడు ఎప్పుడు జనాల్లోకి వస్తాడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈమధ్య కాలంలో జనాల మధ్యకు రాని రాజమౌళి ఎట్టకేలకు హిట్ 3 సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం రాబోతున్నాడు. మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న హిట్ 3 సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా టాలీవుడ్ జక్కన్న రాజమౌళి రాబోతున్నాడు. ఆ విషయాన్ని అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. హిట్ 3 సినిమా ప్రీ రిలీజ్ వేడుక అయినప్పటికీ కచ్చితంగా రాజమౌళి చిన్న విషయం అయిన ఎస్ఎస్‌యంబి29 గురించి చెప్పే అవకాశం ఉందని మహేష్ బాబు అభిమానులు నమ్మకంగా ఉన్నారు.హిట్ 3 సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరు కాబోతున్న వారిలో కొందరు అయినా మహేష్ బాబు అభిమానులు ఉంటారు. వారు ఎస్ఎస్‌యంబి29 సినిమా గురించి అప్‌డేట్ అడుగుతూ మొత్తుకోవడం మనం చూడబోతున్నాం. ఆ సమయంలో అయినా రాజమౌళి పొడి పొడిగా అయినా స్పందిస్తాడని చాలా మంది నమ్మకంగా ఉన్నారు. మహేష్ బాబు, రాజమౌళి కాంబో మూవీకి సంబంధించిన అధికారిక ప్రకటనకు మీడియా సమావేశం ఏర్పాటు చేస్తారనే వార్తలు వచ్చాయి. కానీ మీడియా సమావేశం ఏర్పాటు చేయలేదు. ఆ మీడియా సమావేశం ఎప్పుడు ఉంటుంది అనే విషయాన్ని అయినా రాజమౌళి హిట్ 3 సినిమా ప్రీ రిలీజ్ వేడుక వేదికపై చెప్పే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. నానితో ఉన్న అనుబంధంతో రాజమౌళి ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరు అవుతున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం హిట్ 3 సినిమాను రాజమౌళి చూశారని, ఆయనే స్వయంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరు అయ్యేందుకు ఆసక్తి చూపించారని పుకార్లు వినిపిస్తున్నాయి. అసలు విషయం ఏంటి అనేది తెలియాల్సి ఉంది. హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాలు రాజమౌళికి చాలా ఇష్టం అని, అందుకే ఆయన హిట్ 3 పై ఆసక్తి కనబర్చుతున్నారని కూడా ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. మొత్తానికి రాజమౌళి హిట్ 3 ప్రీ రిలీజ్ వేడుకలో నాని గురించి ఏం మాట్లాడుతాడు, ఎస్ఎస్‌యంబి29 సినిమా గురించి ఏం మాట్లాడుతాడు అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# పాకిస్తాన్ కు పందులకు తేడా లేదని వారు మాట్లాడడం భారత్ పై ముస్లింలకు ఉన్న గౌరవం సంతోషదాయకం.



తిరుపతి జిల్లా...(**అరుణ ప్రభ న్యూస్** ) : జమ్మూ కాశ్మీర్ లో ఈనెల 22 వ తారీకున పహల్గా0 లో టెర్రరిస్ట్ లుచేసిన దాడి భారత్ ఇంటలిజెన్సీ. మరియు.భద్రత వైఫల్యమా అని చాలామంది అనుమానం కలుగుతున్నది ఎందుకంటే. టూరిస్టు లు ఎక్కువగా వచ్చే ప్రాంతంలో రోడ్డు సౌకర్యం లేని అటవీ ప్రాంతంలో ఎక్కువ మంది టూరిస్ట్ లు పోతున్నారు అక్కడ సెక్యూరిటీ లేక పోవడం వల్లే ఈ దారుణం జరిగిందని తెలుస్తున్నాది. ఏది ఏమైనా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సమస్త లష్కరి తో ఈబా అనుబంధ సంస్థ జరిపిన మారణ హెూమం లో 27 అమాయక పౌరులు చనిపోవడం. 17 మంది గాయాలు పాలు కావడం జరిగింది. చనిపోయిన వారికి ప్రభుత్వం పది లక్షలు మాత్రమే ప్రకటించడం చాలా బాధాకరం . చనిపోయిన కుటుంబాన్ని కి ఒక కోటి రూపాయలు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అప్పుడే వారి కుటుంబానికి ప్రధాని మోదీ గారు న్యాయం చేసిన వారు అవుతారని పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి అన్నారు. అఖిలపక్షసమావేశంలో ప్రతిపక్షా లు మాట్లాడిన విధంగా ప్రభుత్వానికి అన్ని విధాల సహకరిస్తామని చెప్పడం చాలా సంతోషకరం. భారత్లోని 140 కోట్ల ప్రజలు జమ్మూ కాశ్మీర్లో జరిగిన సంఘటనకు బాధపడడం జరిగిందని. మతం పేరుతో విడదీసి కాల్చడం చాలా బాధాకరమని. భారత్లోని ముస్లింలు. క్రిస్టియన్స్. అందరూ ఏకతాటిపై ఈ జరిగిన ఘటనకు బహిరంగనే రోడ్లపైకి వచ్చి నిరసన తెలపడం పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాలని వారు అనడం. మధ్యప్రదేశ్ లోని ముస్లింలు అక్కడ ఫ్లెక్సీ లు ఏర్పాటుచేసి పాకిస్తాన్ కు పందులకు తేడా లేదని వారు మాట్లాడడం భారత్ పై ముస్లింలకు ఉన్న గౌరవం సంతోషదాయకం. భారత్ లో అక్రమంగా ఉన్న పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ ప్రజలను వారి వారి దేశాలకు తిప్పి పంపాలని ప్రజలు కోరుకుంటున్నారూ. ప్రపంచంలో ఉన్న ముస్లిం దేశాలలో 80 శాతం పైగా దేశాలలో షియాలు సునీలు అని అంతర యుద్ధాలు జరుగుతున్నాయి అని లక్షలాదిమంది అమాయక ప్రజలు చనిపోవడం జరుగుతున్నదని. భారత్ లో భిన్న భాషలు భిన్న సంస్కృతులు భిన్న మతాలు ఉన్నాయని ఎక్కడ కానీ ముస్లింలు కానీ హిందువులు కానీ. క్రిస్టియన్స్ కానీ ఒకరినొకరు చెప్పుకోవడం లేదు. ఆధిపత్య పోరు కానీ లేదని అందరూ భారతీయులేని ఎవరికి అన్యాయం జరిగినా అందరికీ ఒకే న్యాయం ఒకే చట్టం ఉన్నదని. భారత్ లో ఉన్న స్వేచ్ఛ స్వాతంత్రం ప్రపంచంలో ఏ దేశంలో నూ లేదని. అందుకే పాకిస్తాన్ మొదటి నుండి మన దేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టే దానికి. అక్కడ తీవ్రవాదులకు ఆశ్రమం కల్పించే వారికి అన్ని విధాల ట్రైనింగ్ ఇచ్చి జిహాద్ పేరుతో మన దేశాన్ని అల్లకల్లోలం చేసే దానికి మన సైనికుల పై దొంగ చాటు గా అనేక దాడులు చేయడం జరిగిందని ఇప్పుడు పాకిస్తాన్ కు గట్టి బుద్ధి చెప్పాలి అని ఏ దేశం కూడా మన దేశం పై ఇటువంటి పనులు చేయకుండా చేయాలని యావత్ భారతీయులు కోరుకుంటున్నరూ ఇప్పుడు భారత్ అన్ని రంగాలలో.అగ్ర రాజ్యాల తో. మేకింగ్ ఇండియా గ పోటీ పడుతున్నదనీ అన్నారు. ఇప్పుడు కొన్ని మీడియా చానల్స్. కొంతమంది యూట్యూబ్ ఛానల్స్ వారు వాస్తవాలను ప్రచారం చేయకుండా ఎక్కువగా అవస్తవాలను డబ్బుల కోసం ప్రచారం చేయడం మానుకోవాలని. దేశ భద్రత దృశ్య. ప్రజలకు వాస్తవాలు తెలిసే విధంగా పనిచేయాలని అన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ న్యూస్

## నారీశక్తి పురస్కారం అందుకున్న కూచిపూడి నృత్యకారిణి అపర్ణ







(విశాఖపట్నం -తిరుపతి జిల్లా...(**అరుణ ప్రభ న్యూస్** ) : అరుణ ప్రభ న్యూస్ విశాఖపట్నం, జీవీఎంసీ,7వ వార్డు పిలకవానిపాలెంకుచెందిన నాగోతి నర్సింగరావు మనవరాలు,కూచిపూడి నృత్యకారిణి ఎస్.ఎస్.వి' అపర్ణ న్యూఢిల్లీలో ఆదివారం నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ మేరకు ఆమె దూస్రా దశక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి మయూరి సుధాచంద్రన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అపర్ణ ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 500కు పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి, పలు అవార్డులు సొంతం చేసుకున్నారు. ఇటీవల బెంగుళూరులో సౌత్ ఇండియా ఉమెన్ ఎచీవర్ అవార్డుపొందారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలోని 104 ఏరియాలో ఆమె చదివే నేవీ స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు నృత్యకారిణి అపర్ణను అభినందించారు..ఇదిలా ఉండగా కూచిపూడి నృత్యకారిణి ఎస్ఎస్.వి'అపర్ణ గతంలో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు..లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డు, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సౌత్ ఇండియాఆర్ట్ అండ్ కల్చర్ బుక్ ఆఫ్ రికార్డ్సో సైతం తన పేరు నమోదు చేసుకుంది.అలాగే నాట్య కుసుమల ప్రతిభా పురస్కారం, స్వామి వివేకానంద కళా పురస్కా రం, గరుడ కీర్తి పురస్కారం, నృత్య ప్రతిభా పురస్కారం, ఉగాది నృత్య ప్రభా పురస్కారం వంటి అనేక అవార్డులు అందుకుంది. వీటితో పాటు శివనంది, నాట్య కిన్నెర, నాట్య సాదక్, కీర్తి కిరణం, నాట్య కౌముది, భారత కళా తిలక్,నాట్య త్రిపుర, ఇందిరా ప్రియదర్శిని, నాట్య మయూరి, నాట్య కళా మయూ రి, టాలెంట్ ఐకాన్, నాట్య శిరోమణి, శ్రీనాదంగి, నృత్య విపంచి అవార్డులు అందుకుంది. రామ్ చరణ్ ట్రోఫీ, స్పెషల్ జ్యూరీ అవార్డు, మిలాన్-2023, 2024లలో ప్రతిభ చాటుకుంది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ శత జయింతి ఉత్సవాలలో పద్మశ్రీ చిరంజీవి చేతులు మీదుగా ప్రత్యేక సత్కారం అందుకుంది.

# జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు., ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహణ





తిరుపతి జిల్లా...(**అరుణ ప్రభ న్యూస్** ) : కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా 90 వాహనములు తనిఖీ చేయగా అందులో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 22 వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది జరిగింది.శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ చేసిన జిల్లా పోలీసులు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితుల పై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి, సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ చేశారు. స్థానికులతో సమాజంలో జరిగే నేరాలపై, సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు వాటి పర్యవసానాలు, నూతన చట్టాలు, రహదారి భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, హెల్మెట్ ధరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

1. గూడూర్ సబ్ డివిజన్ గూడూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇందిరమ్మ న్యూ కాలనీ వాహనములు తనిఖీ చేయగా అందులో సరైన పత్రాలు లేని 02 ద్విచక్ర వాహనములను సీజ్ చేయడం జరిగింది. 2. శ్రీకాళహస్తి సబ్ డివిజన్ శ్రీకాళహస్తి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎం.జి వీధి వద్ద వాహనములు తనిఖీ చేయగా అన్ని పత్రములు సరిగా ఉన్నాయి. 3. పుత్తూరు సబ్ డివిజన్ వడమాలపేట పోలీస్ స్టేషన్ పత్తి పుట్టూర్ విలేజ్ నందు 20 వాహనములు తనిఖీ చేయగా అన్ని వాహనములకు సరైన పత్రములు కలిగి ఉన్నాయి. 4. తిరుపతి సబ్ డివిజన్ ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కావెంజర్స్ కాలనీ ఈస్ట్ నందు 70 వాహనములు తనిఖీ చేయగా సరైన పత్రములు లేని పది ద్విచక్ర వాహనములు ఒక ఆటోను సిస్టం జరిగింది. 5. రేణిగుంట సబ్ డివిజన్ ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల అమంగూరు బీసీ కాలనీ ముందు వాహనం తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని తొమ్మిది ద్విచక్ర వాహనములు సీజ్ చేయడం జరిగింది. అనంతరం స్థానికులతో సమావేశమై స్థానిక సమస్యల గురించి తెలుసుకున్నారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 80999 99977 కు లేదా డైల్ 112 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# దేశం కోసం ఐక్యంగా పోరాడుదాం



గూడూరు -( అరుణ ప్రభ న్యూస్ ): పాకిస్థాన్ వాళ్లు మన భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేరు వినగానే భయభ్రాంతులకు గురవుతున్నారు .ఇది పాకిస్థాన్ కు గుణపాఠం భారతదేశంలో వున్న మన ముస్లింలు జై భారత్ మాతా శబ్దాన్ని వినిపిస్తారో మా భారతదేశంలో హిందూ,ముస్లిం లు కలిసి కట్టు గా వుండి పహల్గామ్ లో జరిగిన విద్రోహక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నము . భారతదేశంలో హిందూ ముస్లింలు కలసికట్టుగా జీవిస్తున్నాం కొంతమంది విదేశాల నుండి వచ్చి మత కలహాలను సృష్టించి పైశాచిక ఆనందం పొందారు దానిల భాగమే పహల్గామ్ సంఘటన మరల ఇలాంటి సంఘటనలు భవిష్యత్తు లో జరగకుండా వారికి తగిన గుణపాఠం చెప్పాలని భారత్ వికాస్ పరిషత్ సౌతిండియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల నాయుడు పేర్కొన్నారు.

# దొంగతనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - గూడూరు రెండో పట్టణ సిఐ శ్రీనివాస్ .




- గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ): వేసవి కాలం దృష్ట్యా దొంగతనాలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గూడూరు రెండో పట్టణ సిఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ముందు బయట బైక్ ఉంచేటప్పుడు తప్పనిసరిగా లాక్ చేయాలని సూచించారు.గూడూరు రైల్వే స్టేషన్ 5వ ప్లాట్‌ఫాం వద్ద కాకుండా, 1వ ప్లాట్‌ఫాం వద్ద కేటాయించిన బైక్ పార్కింగ్ ప్రదేశాన్ని మాత్రమే వినియోగించాలన్నారు..పార్కింగ్ లేని ప్రదేశాల్లో వాహనాలు ఉంచకూడదు అని సూచించారు.సూదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఇంటిలో నగదు, బంగారం వదిలి పెట్టకుండా సురక్షితంగా భద్రపరచండి.ఇల్లు ఖాళీగా వదిలేటప్పుడు పక్కవారికి సమాచారం ఇవ్వండి బలమైన తాళాలు ఉపయోగించాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినప్పుడు వెంటనే గూడూరు రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# స్థావరంపై సి సి ఎస్ పోలీస్ ల మెరుపు దాడి



నిజామాబాద్ ప్రతినిధి.. ( అరుణ ప్రభ న్యూస్ ).. : పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని కాదని తొలిసారి సీపీ సాయిచైతన్య సీసీఎస్ కు పేకాట స్థావరాలపై దాడుల బాధ్యతలు అప్పగించారు. నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో సీసీఎస్ సిఐ రవికుమార్, సిబ్బందితో కలిసి ఆర్మూర్ శివారులోని బైపాస్ రోడ్డులో గల మల్లారెడ్డి గెస్ట్ హౌజ్ పై ఆదివారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు స్థానిక చోటామోటా లీడర్లు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.21830 నగదు, 7 మొబైల్ ఫోన్లు సీజ్ చేశారు. ఆన్ లైన్ చెల్లింపులు రూ.2,35,000 యూపీఏల ద్వారా చెల్లించినట్లు గుర్తించి ఫోన్ల ను సీజ్ చేశారు.

# గొడవలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు - టూ టౌన్ సిఐ రెడ్డప్ప



ధర్మవరం, తిరుపతి జిల్లా...(**అరుణ ప్రభ న్యూస్** ) : ధర్మవరం టూ టౌన్ సీఐ రెడ్డప్ప పోలీస్ స్టేషన్ లో ఆదివారం రౌడీషీటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. ఎవరైనా గొడవలకు వెళ్లినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గొడవలు, అల్లర్లను ప్రోత్సహించినా కూడా మీపై చర్యలు తప్పవని రౌడీషీటర్ల ను హెచ్చరించారు. గొడవలకు దూరంగా ఉండాలని, కుటుంబంతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్ళరాదని, చట్టపరంగా జీవించాలని వారు తెలిపారు. రౌడీషీటర్ల పై తాము ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 వ పట్టణ పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### ఆ పాత మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపిన ఆనాటి విద్యార్థులు..



నిజామాబాద్ ప్రతినిధి..( అరుణ ప్రభ న్యూస్ ).. : స్నేహబంధాన్ని మరింత బలంగా, మరిచిపోని గుర్తులను చిరస్థాయిగా నిలుపుకోవడానికి నిజామాబాద్ లోని సుభాష్ నగర్ లో గల వాసు హై స్కూల్ 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అదే బ్యాచ్ కి చెందిన వి. నరేందర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. వంశీ ఇంటర్నేషనల్ హెూటల్ లో ఆదివారం జరిగిన ఈ వేడుక అందరికీ చిరస్మరణీయంగా నిలిచింది. కార్యక్రమానికి కరస్పాండెంట్ వాసు, సైన్స్ ఉపాధ్యాయుడు రాజేంద్ర ప్రసాద్, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు అశోక్ కుమార్, గణితం మాష్టారు రుక్మారెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు మహేందర్, పీ.ఈ.టి. లక్ష్మణ్ రావ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో విద్యార్థులు తమ పాఠశాల రోజులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులను ఘనంగా పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి, సన్మానించారు. విద్యార్థులకు నాటి గురువులు మళ్లీ కలవడం ఆనందాన్ని నింపింది. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ మా పాఠశాలలో బుద్ధులు నేర్చుకున్న మా విద్యార్థులు ఒక్కొక్కరు విధమైన ఉన్నత స్థానాలనునిలబడడం ఆనందాన్ని మిగిల్చిందన్నారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న మా విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కో విధమైన ఉన్నత స్థానాలను అధిరోహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు విందు భోజనం చేస్తూ తమ బాల్యస్మృతులను పంచుకుంటూ కలసి నవ్వుకున్నారు. మ్యూజికల్ చైర్, పలు సినిమా, జానపద పాటలపై నృత్య కార్యక్రమాలు నిర్వహించి హాయిగా గడిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులచే కట్టెతో తిన్న గుర్తుచేసుకున్నారు. దెబ్బలను సరదాగా కార్యక్రమంలో గ్రూప్ ఫోటోలు తీసుకుని వాటిని గుర్తుగా భద్రపర్చుకున్నారు. విద్యార్థుల మధ్య అనుబంధాన్ని పునరుద్ధరించే ఒక అద్భుతమైన సందర్భంగా ఈ సమ్మేళనం నిలిచింది. ఈ సమ్మేళనం ప్రతి ఒక్కరికీ స్నేహాన్ని, గురువుల విలువను గుర్తు చేసే గొప్ప సందర్భంగా మారింది. "స్నేహం కాలానికి అతీతం" అనే మాటకు నిజమైన అర్థాన్ని ఇస్తూ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



తిరుపతి జిల్లా...(**అరుణ ప్రభ న్యూస్** ) : చందానగర్ హుడాపేస్ %శ్రీశ్రీ% రెసిడెస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నందు మెడికవర్ చందానగర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ., బీ. యం. డి. మొదలగు పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ ఆదిత్య (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ నవీన్(కౌ డెంటల్), విజన్ ఐ కేర్ డాక్టర్ శిరీష తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ " మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు" అని అన్నారు. " ఆరోగ్యమే మహాభాగ్యం" కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు. " సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల "ని తెలిపారు. " అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల " ని సూచించారు. " మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల "ని తెలిపారు.ఈ కార్యక్రమం లో చందానగర్ హుడాకాలనీ పేస్ %శ్రీశ్రీ% వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాజయ్య,రమణారెడ్డి, సిద్ధిరాములు,రామరాజు, విద్యాసాగర్, రామిరెడ్డి, మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులుకొక్కుల జబర్ధన్, కౌడిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, పాలం శ్రీనివాస్, శివరామిరెడ్డి,పకీరయ్య, ఊరిటి వెంకటరావు, అలాగే హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 98 మందికి వైద్యసేవలు అందించారు.

# ఒంటరి మహిళా పై వైసీపీ నేత తండ్రి అఘాయిత్యం

### బాధితురాలని పరామర్శించిన జన సైనికుడు మురళి రెడ్డి



తిరుపతి జిల్లా ( అరుణ ప్రభ ) తిరుపతి చంద్రగిరి నియోజకవర్గం ఒంటరిగా ఉంటున్న ఓ ఎస్టీ మహిళపై వైసీపీ సీనియర్ నేత తండ్రి అఘాయిత్యం పాల్పడ్డారని చంద్రగిరి జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మురళీ రెడ్డి ఆరోపించారు. ఆదివారం బాధిత మహిళను పరామర్శించి జరిగిన దురాగతం గురించి అడిగి తెలుసుకున్నారు. తొండవాడ పంచాయతీ, ఎస్టీ కాలనీలో ఒంటరిగా ఉంటున్న మహిళ ఇంట్లోకి గతవారం వైసీపీ సీనియర్ నేత తండ్రి ప్రవేశించి అత్యాచారం చేయబోయాడని, ప్రతిఘటించి చొప్పుతో కొట్టినట్లు బాధిత మహిళ తెలిపిందని మురళీ పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడానికి కూడా ఒంటరి మహిళ భయపడుతుందని తెలిపారు. బాధ్యుడు పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జనసేన చంద్రగిరి సీనియర్ నాయకులు తపసి మురళీ రెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించామని సోషల్ మీడియా ద్వారా ఒక ప్రకటనలో తెలిపారు .

# మే 2 నుండి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్



(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్)గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఉన్న ఏసీ ఏ సబ్ సెంటర్ నందు సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ మే రెండవ తారీకు ప్రారంభం అవుతుంది నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారి సహకారంతో ఏ సి ఏ సబ్ సెంటర్ నందు ఈ వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభమవుతుంది అని ఏసీఏ సబ్ సెంటర్ ఇన్చార్ కే ముని గిరీష్ తెలిపారు ఈ శిక్షణ శిబిరంలో ఏడు సంవత్సరముల వయసు నుండి 16 సంవత్సరముల వయసు వరకు ఉన్నటువంటి పిల్లలు ఈ శిక్షణా శిబిరానికి రావచ్చును ఈ నెల రోజులపాటు జరిగేటువంటి ఈ శిక్షణా శిబిరంలో క్రీడాకారులందరికి డైట్ తో పాటు స్పోర్ట్స్ షర్టు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మస్తాన్ మరియు నెల్లూరు జిల్లా క్రికెటర్ అసోసియేషన్ కౌన్సిలర్ అనిల్ కుమార్ సీనియర కోచ్ సురేందర్ రెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోచ్ లవ కుమార్, గూడూరు క్రికెట్ క్లబ్ సెక్రటరీ నాగేశ్వరరావు, మహేష్,నూర్ మొహమ్మద్, రజిని,సుబ్రహ్మణ్యం,విజయ్ కుమార్, %ఝుత్ష్రుఅ%, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్న కొత్తపేట పోలీసులు






అంబాజీపేట, (అరుణ ప్రభ న్యూస్) : అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం పలివెల వంతెన సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అశోక్ లేలాండ్ వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల, రేషన్ బియ్యాన్ని గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై సురేంద్ర తెలిపారు.

# చిన్నారులను బలి తీసుకుంటున్న కూలర్లు..

### గత సంవత్సరం లో ఇలాంటి ఘటన మరవకముందే చిన్నాన్ని చిన్నారి ప్రాణాన్ని తీసిన కూలర్..



నిజామాబాద్ ప్రతినిధి..(అరుణ ప్రభ న్యూస్) : కరెంట్ షాక్ తో 6 సంవత్సరాల గడ్డం వేదాన్షీ అనే చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన ఆదివారం మాక్లూర్ మండలంలోని చిక్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గడ్డం రచన, గడ్డం నవీన్ రోజువారి దినచర్యలో భాగంగా బీడీ వర్క్ నిర్వహించడానికి బయలుదేరారు. ప్రతిరోజు ఇద్దరు పిల్లలు ఇంటి వద్దనే వారి నానమ్మతో ఉండేవారు. ఇదే క్రమంలో ఇంట్లో ఆడుకునే పెద్ద కూతురు వేదాన్షి కూలర్ ముట్టడంతో కరెంట్ షాక్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ప్రతిరోజు చిన్నారి వస్తూపోతూ వారిని ముద్దుగా పలకరించేదని చిన్నారి ఇలా మృతి చెందడంతో స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తున్నారు. అయితే ఇది ఇలా ఉండగా గత సంవత్సరం ఇదే నెలలో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ చిన్నారి వేసవి సెలవులు తన అమ్మమ్మ గారి ఇంటికి ఆర్మూర్ కని వెళ్తే అక్కడ ఆడుకునే క్రమంలో అసలు ఆ చిన్నారులకు కరెంటు అంటే ఏంటో తెలియని పరిస్థితి వారిది. ఆ పరిస్థితుల్లో అక్కడ ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా కూలర్ ని తాకడంతో విద్యుత్ తగిలి నిజామాబాద్ కు చెందిన ఓ చిన్నారి మృత్యువాత పడింది. అయితే ఆ చిన్నారి మరణించిన సంవత్సరం లోపల మరో చిన్నారిని కూలర్ బలి తీసుకోవడం తల్లిదండ్రులకు విషాదాన్ని మిగులుస్తుంది.



# నందిగుట్ట ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం..



నిజామాబాద్ ప్రతినిధి..( అరుణ ప్రభ న్యూస్).. : నిజామాబాద్ నగర శివారులో గల నందిగుట్ట సమీపంలోని గుట్టలపై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఆదివారం సాయంత్రం 6-7 గంటల మధ్య ప్రాంతంలో నిప్పు పెట్టి ఉంటారని ఆ నిప్పు నందిగుట్ట చుట్టు మంటలు అంటుకున్నాయి. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలతో డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇటీవలే డంపింగ్ యార్డ్ ప్రాంతంలో రెండుసార్లుగా రాత్రి వేళలో అగ్నిప్రమాదం గురైన ఘటన మరువకముందే పవిత్ర పుణ్యక్షేత్రమైన నందిగుట్టపై ఎవరు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అగ్ని ప్రమాదానికి పాల్పడి ఉండవచ్చని పలువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పాకిస్తాన్ ఆర్మీలో భారత్ భయం..
# అధికారులు, జవాన్‌ల రాజీనామా పర్వం..





: పహల్గామ్ ఉగ్రవాద దాడికి కారణమైన పాకిస్తాన్ ఇప్పుడు వణుకుతోంది. భారత్ ఎలా స్పందిస్తుందో అని రోజులు లెక్కబెట్టుకుంటోంది. ముఖ్యంగా, పాకిస్తాన్‌ని కలిపి ఉంచేది ఆ దేశపు ఆర్మీ. అయితే, అలాంటి పాకిస్తాన్ ఆర్మీలోనే భారత్ దేశం అంటే భయం స్పష్టంగా కనిపిస్తోంది. భారత్ ఏ విధంగా తమపై విరుచుకుపడుతుందో తెలియక పాక్ ఆర్మీ నిలువెల్లా వణికిపోతోంది. ఇప్పటికే, పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ జనానికి కనిపించకుండా ఉన్నాడు. ఆయన ఫ్యామిలీని లండన్‌కి తరలించాడు. మరోవైపు కీలక ఆర్మీ అధికారులు కూడా తమ కుటుంబాలను విదేశాలకు పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇండియాను చూసి భయపడుతున్న పాకిస్తాన్ ఆర్మీలో ఇప్పుడు రాజీనామాల పర్వం మొదలైనట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు పాక్ ఆర్మీకి చెందిన 250 మందికి పైగా అధికారులు, 1200 మంది సైనికులు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. లెఫ్టినెంట్ జనరల్ ఒమర్ అహ్మద్ బుఖారి, ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్‌కి రాసిన అంతర్గత లేఖలో ఈ విషయం వెల్లడైంది. దీనికి సంబంధించిన పత్రాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, పాక్ ఆర్మీ కానీ, ప్రభుత్వం కానీ ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించలేదు. ఇదే నిజమైతే, యుద్ధం చేయకముందే పాకిస్తాన్ తన ఓటమిని ఒప్పుకున్నట్లు అవుతుంది. ఇప్పటికే పాక్ ఆర్మీ తీవ్ర ఒడిదొడుకలను ఎదుర్కొంటోంది. సైన్యంలో నైపుణ్యలేమి స్పష్టంగా కనిపిస్తుంది. బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్ఏ) చేతిలో పాక్ ఆర్మీ, ఫ్రాంటియర్ కార్ప్స్ ఎదురుదెబ్బలు తింటోంది. ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్సులో పాక్ తాలిబాన్లు సైన్యంపై తరుచుగా దాడులు చేస్తూ, పదుల సంఖ్యలో జవాన్ల ప్రాణాలు తీస్తున్నారు. ఈ రెండు ప్రాంతాలకు పాక్ సైన్యం వెళ్లేందుకు కూడా భయపడుతోంది. తమ అధికారులకు ఈ ప్రాంతంలో వెళ్లి పనిచేసేందుకు జనాన్లు నో చెబుతున్నారు. ఒక వేళ అక్కడకి ట్రాన్స్‌ఫర్ అయితే బతికి ఉంటామో లేదో తెలియక ముందే రాజీనామా చేస్తున్నారు. ఇందులో మరో కోణం ఏంటంటే, ఇలా వెళ్లని సైనిక సిబ్బందిని పాక్ ఆర్మీ 'కోర్ట్ మార్షల్' చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరికి యావజ్జీవ శిక్షలు విధిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా శిక్షలు విధించినా మంచిదే, కనీసం ప్రాణాలతో అయినా ఉంటామని పాక్ ఆర్మీలోని భావిస్తోంది. ఇప్పుడు, భారత్ కోపానికి ఎక్కడ బలైపోతామో అని ఉద్యోగాలకు రాజీనామాలు చేస్తున్నారు.




# వికలాంగులకు సేవ చేయడమే లక్ష్యంగా 33 సంవత్సరాలుగా వారికి తల్లిపాత్ర పోషిస్తున్న గొప్ప స్వచ్ఛంద సంస్థ స్నేహ సొసైటీ..

**కన్న వారిని రోడ్డుపై వదిలివేసే నేటి రోజుల్లో అనాధలను వికలాంగులను అక్కున చేర్చుకుంటున్న వారి సేవలు చిరస్మరణీయం..**

**స్నేహ సొసైటీ సాధారణ వార్షిక సభలో వక్తల ప్రశంసలు**






నిజామాబాద్ ప్రతినిధి..( అరుణ ప్రభ న్యూస్).. : ఆదివారం నగరంలోని స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్33 వ వార్షిక సాధారణ సభ సమావేశము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ స్నేహ సొసైటీ నిజామాబాద్ మరియు చుట్టుపక్కల జిల్లాల్లో 33 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వికలాంగులకు తల్లి పాత్రను పోషిస్తుందని ఆయన తెలిపారు. అంద విద్యార్థులు వివిధ రంగాలలో ప్రావీణ్యాన్ని చూపిస్తున్నారని ముఖ్యంగా కంప్యూటర్ శిక్షణ ఆటల పోటీలు మరియు సైన్స్ ఫెయిర్ లాంటి అంశాల్లో మంచి ప్రతిభ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల సాధికారతకు గత 30 సంవత్సరాలుగా కృషి చేస్తుందని ఆ సందర్భంగా జులై మాసంలో పెర్ల్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తామని దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి మరో గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ సవితా రాణి ఉపాధ్యక్షురాలు స్నేహ సొసైటీ మాట్లాడుతూ ఒక సంస్థను స్థాపించి సేవలు అందించాలంటే సామాజిక దృక్పథం చాలా అవసరమని మరి ఈ దృక్పథంతో పనిచేస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులను ఆమె సందర్భంగా అభినందించారు. స్నేహ సొసైటీ కి తనవంతు కృషిగా లక్ష రూపాయలు విరాళాన్ని అందిస్తామని ఆ డబ్బుతో దివ్యాంగులకు వీల్ చైర్స్ మరియు వినికిడి యంత్రాలను అందించాలని ఆమె స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యను కోరారు.

అంతకుముందు కార్యక్రమం ప్రారంభంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య స్నేహ సొసైటీ వార్షిక నివేదికను సాధారణ సభకు సమర్పించారు ఈ నివేదికలో 2024 25 సంవత్సరంలో స్నేహ సొసైటీ చేపట్టిన కార్యక్రమాలంను ఆ కార్యక్రమానిర్వాహనకు కావలసిన సిబ్బంది, సంస్థకు వచ్చిన నిధులు, పెట్టిన ఖర్చులు సాధించిన విజయాలను సభకు వివరించారు.



అనంతరం స్నేహ సొసైటీ అందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి అందులో పాఠశాలలో అందిస్తున్న సేవలను గురించి వివరించారు రాజేశ్వరి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ మానసిక వికలాంగుల పాఠశాలలో అందిస్తున్న సేవలను కార్యక్రమాలను వివరించారు భానుప్రియ సఖి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ సఖి కేంద్రం నిర్వహిస్తున్న సేవలు గురించి సభకు తెలియజేశారు బాలరాజు ప్రోగ్రామ్ మేనేజర్ స్నేహ టార్గెట్టెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ అందిస్తున్న సేవల గురించి సభకు తెలియజేశారు. అనంతరం స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం శ్యాంసుందర్ లడ్డ, సుధాకర్ లు తమ సందేశాలను అందించారు. జూలై మాసంలో నిర్వహించబోయే పెర్ల్ సెలబ్రేషన్స్ కొరకు సావనీర్ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులైన డాక్టర్ మహిపాల్ అధ్యక్షుడు డాక్టర్ సవిత రాణి ఉపాధ్యక్షురాలు ఎస్ సిద్దయ్య కార్యదర్శి దయానంద్ సహాయ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు వీరేశం, శ్యాంసుందర్ లడ్డ, సుధాకర్ లను ఘనంగా సన్మానించారు వీరి తో పాటు స్నేహ సొసైటీ జ్యోతి, రాజేశ్వరి,సేవలందిస్తున్న ఎన్ విమల మానసిక వికలాంగుల పాఠశాల ఉపాధ్యాయురాలు పరమేశ్వరి అందుల పాఠశాల ఉపాధ్యాయురాలు లను సన్మానించారు. అలాగే సావనీర్ కమిటీ సభ్యులు బాబా గౌడ్ జీవన్రావు బ్రహ్మానంద రెడ్డి మరియు శ్రీధర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ నిర్వహించే వివిధ కార్యక్రమాల సిబ్బంది పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కరంలో జాప్యం తగదు

**-పాలకుల నిర్లక్ష్యంపై పోరాటానికి సిద్ధం కావాలి**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**




కుత్బుల్లాపూర్,(అరుణ ప్రభ న్యూస్): రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం కామారెడ్డిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ కృష్ణమాచారి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యంపై పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ కుజర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాను రాను జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు,అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, తాటికొండ కృష్ణ, కార్యదర్శి గంద్ర నవీన్ తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలను పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ జిల్లా నాయకులు కృష్ణమూర్తి, మోహన్, బి. ప్రవీణ్ గౌడ్, కరుణాకర్, జమాల్ పూర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.నూతన కార్యవర్గం ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా అధ్యక్షుడుగా బి. ప్రవీణ్ గౌడ్, కార్యదర్శిగా కె.కరుణాకర్, ఉపాధ్యక్షులుగా జమాల్ పూర్ లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, బి.రాకేష్, సంయుక్త కార్యదర్శులుగా సుంకరి సంజీవ్, మామిండ్ల లింగం, కోశాధికారిగా పి.రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా చొప్పదండి స్వాతి, బల్వంత రావు, ధనావత్ రాము తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.










C O R P O R ATE OFFICE :- SNEHALA MEDIA PUBLICATIONS LLP.A R U N A P R A B H A DAILY N E W S PAPER.< Plot No. 135, 1st floor, Bhavani enclave Injapur to Saheb Nagar road, Hyderabad RR District, 501510. T G. Cell No. 9700127889, 7673917559.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT-ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889